NOT TO BE ISSUED

అభినవ

భర్తృహరి

CHECKED - 19

విజయ విజయ, విచిత్ర వీర బొబ్బిలి, ప్రతిజ్ఞా చాణక్యాది నాటక కర్తలగు

భాగవతుల నృసింహ శర్మగారిచే

విరచితము.

సమాలోచనా సమితి సభ్యులగు

ఆదిభట్ల వేంకటేశ్వర శర్మగారిచే

ప్రకాశితము.

వేగుజుక్క ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

బరంపురము (గంజాము)

FIRST EDITION

All Rights Reserved

Checked 1987

1924

వెల ~~0—10—0~~] [పోస్టేజీలు కాక

మనవి

బ్రహ్మశ్రీ ముదిగొండ నాగలింగశాస్త్రులవారు, సుభాషిత తారావళి, సుభాషిత రత్నాకరము, సుభాషిత రత్న భాండాగార మను గ్రంథరాజములఁ గల శ్లోక రత్నముల నేర్చి సుభాషిత మణి కంఠహారముఁ గూర్చి భారతి నలంకరించిరి. బ్ర॥ శ్రీ॥ ఆదిభట్ల తరిణయ్య సిద్ధాంతిగారి సుభాషితముల నాంధ్రీకరింప నన్నెంతయు హెచ్చరించిరి. నా నేర్చినకొలంది నాంధ్రీకరించితిని. మ॥ రా॥ శ్రీ దేవరాజు వేంకట కృష్ణారావుగారిచేఁ బ్రతివారముఁ బ్రకటింపఁబడు చుండెడి "వేగుఁజుక్క" యను పత్రికలోఁ గొన్ని పద్యములు వరుసగఁ బ్రచురింపఁబడుచుండెడివి. అందలి పద్యము లితరాంధ్ర పత్రికలయందు సహితముఁ బ్రచురింపఁ బడుచుండుటచే, నితరులు కొందఱీ సుభాషిత పద్యముల, గ్రంథరూపమునఁ బ్రకటింప నెంతయుఁ గోరుచుండుటచే, "అభినవ భర్తృహరి" యను నామమున నీగ్రంథ మిప్పటి కీవిధముగ ముద్రింపఁబడు భాగ్యము లభించినది. మఱియు సమాలోచనాసమితి వారీ గ్రంథము నెంతయు బహూకరించిరి. మ॥ రా॥ శ్రీ॥ దేవరాజు వేంకట కృష్ణారావుగారీ గ్రంథము నంతయుఁ దుదివఱకుఁ బఠించి, యుచిత రీతిని నన్ను సత్కరించుటకుఁగా, వేగముగ ముద్రించి నా కొసంగిరి. వారిఁగూర్చి నే నధికముగ వ్రాయుటకంటెఁ "బ్రశంస" యను శీర్షికతో నిందుఁగల పద్యములఁ బఠింపఁ బాఠకమహాశయులఁ గోరెదను. బ్ర॥ శ్రీ॥ నాగలింగశాస్త్రులవారికిని, సమాలోచనాసమితికి నధ్యక్షులగు, బ్ర॥ శ్రీ॥ తరిణయ్య సిద్ధాంతిగారికిని, మ॥ రా॥ శ్రీ వేంకట కృష్ణారావుగారికి నెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఇట్లు విధేయుఁడు,
భాగవతుల నృసింహశర్మ,
గ్రంథకర్త.

బరంపురము
15—12—24.

ప్రశంస

ఉ॥ సోముని, భారతీవదన ♦ సోమునిఁజూచి హసించి, సృష్టియన్
గీమున దివ్యమై వెలుఁగు ♦ కీర్తి సతిన్ వలపించినట్టి శ్రీ
రాముని కంకితంబుగ వి ♦ రాజిలు నీ కృతి రత్నమందునే,
నే నుతి యెన్నఁగుందునె క ♦ వీంద్రు విభావునిఁ గృష్ణరావునిన్॥

మ॥ కవితా కామినికిన్ బ్రియుండు, కవిసం ♦ ఘంబున్ బ్రమోదింపఁజే
యు వివేకంబుఁగలట్టి ధీయుతుఁడు, ధీ ♦ రోదార చిత్తుండు, సూ
రి విధేయుం డలఘుండు, పండితనుత ♦ శ్రీ దేవ రాజాన్వయా
ర్ణవ సంభూత రమాసహోదరుఁడు కృ ♦ ష్ణారావు సామాన్యుఁడే!

మ॥ కవితా కామినికిన్ బ్రియుండనిన నిం ♦ క్కంబెట్లు గాకుండునో!
కవిసన్నం గడు గౌరవించు,గవితన్ ♦ గామించుఁ బ్రేమించు; దు
ష్కవినేన్ జ్ఞానములేని బాలకవి నేన్ ♦ గర్హింపఁ డెన్నండు; సం
స్తవనీయుం డుపకారలాలసుఁడు కృ ♦ ష్ణారావు సామాన్యుఁడే!

శా॥ "జ్ఞానం బేమియు లేదు గానమున, నై ♦ నన్ వీను లుప్పొంగ వీ
ణానాదంబున కాత్మలో మిగుల నా ♦ నందించెదం గాని బ్ర
హ్మానందం బొదవున్ గవిత్వమున నా ♦ కత్యంత మే హేతువో
నేనొక్కింత యెఱుంగ" నంచుఁ బలుకున్; ♦ గీర్తింపరే యీతనిన్.

మ॥ నవలల్, నాటకముల్, మనోహరకథల్, ♦ నవ్యప్రబంధావళుల్,
వివిధంబుల్ ప్రకటించి, సత్కవులకున్ ♦ విఖ్యాతిఁ జేకూర్చి, మా
నవనాథుల్ కవినాథులున్ బొగడ, వి ♦ జ్ఞానంబుతో నీతఁ డి
భ్భువి రాజిల్లెఁ బ్రభాతతారకొకసాం ♦ పుంగూర్చు కీర్తిద్యుతిన్॥

ఉ॥ అల్లన నల్లుఁడై తనదు ♦ నత్తకు మామకు, ముద్దుబిడ్డఁడై,
తల్లికిఁ దండ్రికిన్ యశము ♦ తళ్కుగు రొత్తఁగ నంకితంబుగా
సల్లలిత ప్రబంధములఁ ♦ జక్కఁగ వ్రాసి, జగద్ధితార్థియై
వెల్లడిఁ జేసెఁ బండిత క ♦ వి ప్రకర ప్రమద ప్రదంబుగన్॥

మ॥ పరసారస్వత మగ్న సాగరమునన్ • వర్తించు విద్వత్కవీ
శ్వరులన్ మెచ్చిరహించుటేమి యొకగొ • ప్పా? భాషలో నొక్కయ
క్షరముం జూడని వానియందుఁ గవితా • జ్ఞానంబుఁ గల్పించి, బా
లుర నుత్సాహము మోహముం గొలుపఁ డే • లోకుల్ ప్రశంసింపఁగన్.

సీ॥ కవుల నాపదవేళఁ • గాపాడఁ దలఁచెనా,
హృదయంబుఁ బెకలించి • నదుమ వైచుఁ
బరిహాసమున కైన • వాగ్దాన మిచ్చెనా,
తనప్రాణముల నైన • ధారవోయుఁ
నిచ్చమై నొక తఱి • మెచ్చి మన్నించెనా,
యల్పచిత్తుని నైన • నలఘుఁ జేయుఁ
దెలియక యొకమాఁట • చెలిమిఁ గావించెనా,
మూఢుని నైనను • ప్రౌఢుఁ జేయుఁ
గీ॥ నాత్మఁ గోపించి చూచెనా, • యంతలోనఁ
గొండ యంతటివానిని • బెండుఁ జేయుఁ
విద్దియలప్రోవు, కవులకు • వేల్పుటావు,
కీర్తికాంతకు ఠావు, శ్రీ • కృష్ణరావు.

ఉ॥ బాలురసైత మెట్లయిన • బద్యము లల్లిన సంతసించు న
చ్చేలుఁడు కృష్ణరావు కవి • శేఖరులన్ గడు గౌరవింపఁగన్
జాలఁడె! సత్కవీంద్రకృత • సత్కృతులన్ బ్రకటించి, భాషకున్
మే లొనరించువాని, గవి • మిత్రుని మెచ్చిన దోసమున్నదే!

ఇట్లు,
గ్రంథకర్త.

విషయ సూచిక

"వేగుఁజుక్క" గ్రంథమాల

బరంపురం, (గంజాంజిలా.)

ఇదివరకు ప్రచురింపబడిన గ్రంథములు

		చందాదారులకు	ఇతరులకు
1.	ఉషఃకాలము	ప్రతులు లేవు.	
2.	వాఁడే వీఁడు	1 0 0	1 4 0
3.	ప్రేమము	పునర్ముద్రణము.	
4.	సుహృల్లత	0 12 0	1 0 0
5.	పద్మినీపరిణయము	ప్రతులు లేవు.	
6.	విలాసార్జునము	డిటో	
7.	సగుణ (మొదటిభాగము)	1 4 0	1 8 0
	,, (రెండవభాగము)	0 10 0	0 12 0
9.	,, (మూడవభాగము)	0 10 0	0 12 0
10.	కొర్విప్పజాళ్ళు	0 12 0	1 0 0
11.	వేంకటరావు	1 0 0	1 8 0
12.	నేనే (వాఁడే వీఁడునకు 2వభా)	1 0 0	1 6 0
♦13	కోటీశుతనయ (నిరూపకనవల)	1 0 0	1 4 0
14.	కాలూరాయి (నేనే) తరువాయి	1 4 0	0 8 0
15.	ప్రతిజ్ఞాచాణక్యము	1 0 0	1 4 0
16.	పద్మమాలి	1 0 0	1 4 0
17.	నానాఫడ్నవీస్	1 0 0	1 4 0

(పోస్టేజి ప్రత్యేకము.)

♦ వేగుఁజుక్క పరిషన్మండలిచే 1922 సంగమున బహుమాన పరీక్షా పఠనీయముగా నేర్పడి పరీక్ష గంథనోనర్చి, నాటపదార్థ, అర్ధ నాటపదార్థ, పాళీనాట పదార్థ బహుమానము లొసంగిన గ్రంథ రాజ మిది.

Vegu-Jukka Office,
BERHAMPORE. 1924.

D. V. Krishna Rao,
Secretary.

తప్పొప్పులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
12	21	ధనికులకు జ్వరితులకును,	ధనికులకు, జ్వరితులకు,
18	11	వగదు పీవు,	వగుదు పీవు.
18	16	దారిద్ర్యిత వర్ణనము,	దారిద్ర్య వర్ణనము.
19	17	విసర్జించి,	విసర్జించి.
19	22	ధూర్వహుఁడైన,	ధూర్వహుఁడైన.
20	1	స్వరమున,	స్వరమున.
22	5	ఖలుఁడుమాత్సర్య,	ఖలుఁడుమాత్సర్య.
24	25	రక్తమాంసములనిర్బంధించి,	రక్తమాంసముల నిర్బంధించి
25	13	పురుషుడు స్వతంతుడై,	స్వతంత్రుడై.
28	19	కు వైద్యోపహాసము,	కు వైద్యాపహాసము.
34	6	గుఱియు వేళల	కరియు వేళల.
49	22	నవంబుప్రియంబుగనుండునంచులోఁ,	నవంబుప్రియంబు గనుండు నంచెదన్.
73	16	జాలఁగృశింపరాదు,	జాలఁ గృశింపరాదు.
85	1	ఆమ్మహావిష్ణువు,	అమ్మహావిష్ణువు.
87	9	భీభత్సరసము,	బీభత్సరసము.
88	19	నిర్మరులన్,	నిర్ఝరులన్.

మఱియు నందందు దోసము లుండవచ్చును. మన్నింపఁ బ్రార్థితులు.



గ్రంథకర్త.

సద్గురుస్తు

అవిఘ్నమస్తు

శ్రీరామ చంద్రాయనమః

అభినవ భర్తృహరి

సుభాషితములు

సత్యాకృష్ణ సంవాదము

మ॥ "నడురేయిన్ దలుపేల దట్టెదవు?" "కాంతా! మాధవుండన్;" "వసంతుండవా?" "చక్రధరుండ;" "గుమ్మరివా?" "భూధరుండ;" "నయ్యాదిశేషుండవో?" "పన్నగ మర్దనుండ;" "విహంగ స్తోమాధినాథుండవా?"
"మహత్మీ! నేహరినాదు;" "గ్రోతివగుదో?" మారాడగాలేక లోఁ
దడఁబాఱొందుచు మౌనముంగొనిన సత్యానాథుఁ గీర్తించెదన్.

(శ్రీకృష్ణుఁ డొకనాఁ డొక గోపికయింటఁ బ్రవేశించి వెన్న భుజించి యామెను మేల్కొలుపఁగా జరిగిన సంవాదము)

చం॥ "ఎవఁడవు?" "కృష్ణుఁడన్;" "భళిర యిప్పుడు రాఁబనియేమి?" "నాగృహం
బవునని యెంచివచ్చితిని;" "యట్లగు నేన్ నవనీత భాండమున్
దివియఁగ నేల?" "చూచితిని నిండుగనున్నదొ లేదొ యంచు;" "జా
ణవవుదు; నన్ను మేల్కొలుప నాయము?" "దొంగలు వత్తురంచె

ఊం

గదా?" యని నవ్వి యామెఁ దన • కౌఁగిటఁ జేర్చిన కృష్ణుఁ గొల్చెదన్.

పార్వతీ పరమేశ్వరుల సంవాదము

చం॥ "ఎవఁడవు?" "శూలి;" "వైద్యుకడ • కేగుము వేగమె;" "నీలకంఠుఁడన్
ఇవి దరొ;" "కేకరింపఁగల • వో?" "పశునాథుఁడఁ;" "గొమ్ములున్నవే?"
"అవునవుస్థాణు వందురి నను;" • "నకటా స్థాణువుమాటలాడునె?"
"శివుఁడు మగండఁ"; "చేరిత వన • సీమకు? ఁబో" యనుమాట లేక స్థా
ణువువలె నిల్చి పార్వతిఁ గ • నుంగొను స్థాణువు నమ్ముఁ బ్రోచుతన్.

బ్రహ్మ

చం॥ వదన సరోజముల్ నిగమ • వాఙ్మకరందముఁ బుక్కిలింపఁగా
నుదరము స్వర్ణ శైల శిఖ • రోపమితంబయి పండితాళి క
భ్యుదయముగా రహింప,మహి • మోన్నతినుండు విరించనుండు,మా
నుదుట లిఖింప కుండునె మ • నోజ్ఞ పటుత్వ కవిత్వతత్వమున్.

సరస్వతి

సీ॥ వనజ భవుని ముఖాంభోజ • వనమునందు
సంతతము సంచరించెడు • సర్వ శుక్ల
హంసి, నాదు మానసమాన • సాంతరమున
గలకలారావ వదనయై • యలరుఁ గాఁత.

గీ॥ అతుల శబ్దౌఘ పరిభూతి • తాఘవంశ,
దేవముని గణోపాసిత • దివ్యకీర్తి,
జలజ జాతాస్య గహ్వర • సంపరిభూత
యగు సరస్వతి దురితంబు • నణచుఁగాత.

గణేశ ధ్యానము

కం॥ మక్కువతోఁ దలిదండ్రులు
ఒక్కుమ్మడి ముద్దులాడ • నొగిఁ దన్ముఖముల్

ఒక్కటిఁ గలయఁగ వెనుకకుఁ
గ్రిక్కనఁ దనమోముఁదివియు • గజముఖుఁగొలుతున్.

ఆ ప్రస్తావన పై

గీ॥ గానమునకు సుభాషిత • జ్ఞానమునకు,
స్త్రీల శృంగార చేష్టావి • శేషములకు,
నెవని చిత్తంబు సంతోష • మొనయకుండు,
వాఁడు యోగీంద్రుఁడో? లేక • పశువొ యగును.

చం॥ అనుభవ మింత యొప్పునె? మ•హాశయుఁడింతకు సందియంబు లే
దని పొగడన్ సుభాషితము • లంచు రచించి జగాన ఖ్యాతికె
క్కిన కవిరాజు భర్తృహరి • కిన్ మును సన్నుతులిచ్చి మెచ్చి క్రొ
న్నన విరచింతు నా ఘనుని • నామమునన్ మఱియొందు గ్రంథమున్.

ఉ॥ ప్రేమము మీఱఁ దండ్రి తన • బిడ్డకు రామునినామమో, సుధా
ధాముని నామమో, యొసఁగి • ధన్యతఁగాంచు విధాన, నెన్ని యో
నామము లెంచి భర్తృహరి • నామ మొసంగితి మత్సుభాషిత
స్తోమము వన్నెకెక్క; నిది • దోసమె? పండితు లాదరింపరే?

చం॥ మును విరచించి చన్నకవి • పుంగవులన్ గికురించి వ్రాయఁజా
ల; నయిన నే సుభాషితము•లన్ విరచించెద సంస్కృతాంబుధిన్
దనరిన శ్లోకరత్నసము • దాయము ప్రోవున నంతె కాని య
య్యనఘుల కన్న మిన్న నను • స్వాతిశయంబునఁ గా దెఱుంగుడీ.

గీ॥ రమ్యకావ్యార విందమ • రందపాన
మత్త చిత్త విద్వజ్జన • మధుప సమితి
వర కవులకీర్తిఁ బొగడుచుఁ • బాడుచుండ
బధిరుఁడై యుండుఁ గాకవి • వసుధ యందు.

మ॥ నవలల్ నాటకముల్ మనోహర కథల్ • నవ్యప్రబంధావళుల్
వివిధంబుల్ విరచించి సత్కవి యశో•విస్ఫూర్తి శోభిల్ల, దు
ష్టవియున్ సత్కవినే నయంచుఁ గృతులన్ • గర్వించి వ్రాయుం గదా!
"శివుఁడున్ దాండవమాడ నాడవె పిశా•చీ భూత బేతాళముల్."

మహాజన ప్రశంస

ఉ॥ పరహితకారియైన జన ♦ వర్యుఁడు తాను నశించుచుండినన్
బరులకు మేలొనర్చును ధ్రు♦వంబుగ; గీడుఁ దలంపఁడెన్నఁడున్
దరువులకున్ శిరోమణి య ♦ నందగు చందనభూరుహంబు తన్
నరకఁ దుంచు గొడ్డలి ము ♦ ఖంబునఁ జల్లదె సౌరభంబులన్.

గీ॥ సంకటములకుఁ జిక్కినన్ ♦ సజ్జనుండు
పరుల కుపకారముం జేయఁ ♦ బాలుపడును;
రాహు ముఖమునఁ జిక్కియు ♦ గ్రహణ వేళ
జనుల పాపంబులన్ బాపుఁ ♦ జంద్రమసుఁడు.

ఉ॥ మాన్యుని గౌరవించి యిల ♦ మాన్యుఁడు సర్వజనంబులందుఁ దా
ధన్యతఁ గాంచు; నట్టి యెడ ♦ ధార్ష్ట్యముఁ జూపును దుర్జనుండు; సౌ
జన్యమునన్ శిరోమణిగఁ ♦ జంద్రుని నీశుఁడు దాల్చియుండ, దౌ
ర్జన్య గుణాభిలాషియగు ♦ రాహువు మ్రింగక మిన్నకుండునే!

కం॥ అపకారి సేయు నపకృతి
కుపకారము సేయువాఁడె ♦ యుర్విన్ ఘనుఁడౌ
నుపకారి సేయు నుపకృతి
కుపకారము సేయుటెట్టు ♦ లుత్తమ గుణమౌ?

గీ॥ ఆది మధ్యాంతముల యందు ♦ నతుల మైత్రి
యేక రీతిగ నుండు సు ♦ శ్లోకునందు;
తాపనచ్ఛేద ఘర్షణ ♦ తాడనములఁ
గాంచనం బన్యభావంబుఁ ♦ గాంచఁ గలదె?

గీ॥ అహహా ప్రత్యుపకార ని ♦ స్పృహతఁ గలిగి
జగతి నదనదీ మేఘ భూ ♦ జములఁ బోలి
భోగములఁ బాసి యితరోప ♦ యోగములకు
సజ్జనంబులు వెచ్చింతు ♦ సంపదలను.

చం॥ సుజనుని వక్త్ర పద్మమునఁ ♦ జొచ్చిన దోషము సద్గుణంబగుం
గుజన ముఖంబునన్ సుగుణ ♦ కోటి దలంపఁగ దోషపుంజమౌ

క్కజ మగునే? మహాంబుదము • క్షారముఁ జేయు సుధాంబుధారగా
భుజగము పాలు ద్రావి విష • మున్ వడిఁ గ్రక్కును సుస్పృహంబుగన్.

గీ॥ సంపదలు నాపదలు మహా • జనుని యందు
నప్పు డప్పుడు గన్పట్టు • నొప్పిదముగ;
హాని వృద్ధులు చంద్రుని • యందెగాక
సంభవించునె యకట న • క్షత్రములకు.

చం॥ ఖలుఁడు పరార్థ వంచకుఁడు • గావున రంధ్రముఁ జేయు, సద్గుణా
కలనమునన్ బుధుండు ఖల • కల్పిత రంధ్రముఁ గప్పిపుచ్చెడున్;
దొలుతను వాడిసూది మొన • దుష్కర రంధ్రమొనర్చినంత ని
ష్ఫలమగు నొక్కొ? తచ్చరమ • భాగము వెండియుఁ గప్పిపుచ్చదే?
భళిర! నుతింపఁ బోలు గుణ • వంతులు నిత్య పరోపకారకుల్.

ఉ॥ దుష్టుఁడు దుష్ట వక్త్ర గత • దోషమునన్ దనునొవ్వ నాడినన్
భ్రష్టుఁడు గాక పేర్మి దయి • వాఱు మృదూక్తులఁ బల్కు సజ్జనుం
డిష్టుని రీతిగా; నగరు • వృక్షముఁ గాల్చిన హాని యేమి? యు
త్కృష్ట సువాసనల్ సకల • దిక్కులఁ గ్రమ్మ వలోకు లెన్నఁగన్.

మ॥ జన హీనుండు గుణోత్తముండగును స • త్సాంగత్యముం బొందిః దు
ర్జన సాంగత్యమునన్ జనోత్తముడు దు • స్స్వాంతుండు కాఁజాలు; దె
ట్లనినన్:- మృత్తిక పూవుచేఁ బరిమళ • వ్యాప్తిన్ గుబాళించుఁ; గొ
న్నన యా మృత్తికఁ గూడుఁగాక నిజగం • ధవ్యాప్తిఁ గోల్పోవునే?

చం॥ “బరువు భరింపలేవు, నిను • వాగెల గట్టిగఁ గట్టి, స్వేచ్ఛగాఁ
దిరిగి సుఖింపనీయరు, మ • దిం దల పెట్టవుగాక నీవు నం
గరముల కేగుచుండు” వని • గాడిద తన్గని పల్కె నంతనే
తురగము మానముం గొనియెఁ • దుష్టులకున్ జననీయరుత్తముల్.

గీ॥ పండిత ప్రోక్త పరిహాస • వాక్యములు, శి
లాక్షరంబులు వెండియు • సార్థకములు;
అజ్ఞులగు మూర్ఖులాడు ప్ర • తిజ్ఞ లకట!
సలిల లిఖి తాక్షరంబు ల • శాశ్వతములు.

గీ॥ చినటితో మైత్రి యొనరించి ♦ చెడుట కంటె
సజ్జనునితోడఁ బోరాడి ♦ చావఁ దగును;
అకట! ఖరరోమహానాతిశ ♦ యంబుకంటె
సత్తురగ పాద ఘాతంబు ♦ చాలమేలు.

గీ॥ పండితుఁడు లేని సభల న ♦ ల్పుండు సైత
మతుల విద్వాంసుఁడై ఖ్యాతి ♦ నందఁ జాలుఁ;
దలఁపగ నిరస్తపాద ప ♦ స్థలము నందు
నాముదపుఁ జెట్టు వర వృక్ష ♦ మైరహించు.

గీ॥ లోన, సారముంగలిగియ ♦ హీన జనులు
నారి కేళోప మానులై ♦ నడచు వారు
ఖలులు పైపై మనోహర ♦ కాంతిఁ గలిగి
బదరికం బోలి మెల్లెడ ♦ వఱలు చుందురు.

గీ॥ పరుల కుపదేశముం జేయ ♦ వలసె నేని
పండితోత్తము లెల్లఱు ♦ వసుధ యందుఁ
బలికి నట్టులనుష్ఠించు ♦ వారు గలరె ?
నూటికో కోటికో యొక్క ♦ మేటియుండు.

దుర్జన నింద

కం॥ ఖలునకుఁ గంటకమునకున్
దలఁపన్ బ్రతీకారము ద్వివి ♦ ధంబుల నుండున్;
దలనూపకుండఁ జేయుటొ
తొలఁగించుటొ తాకకుండ ♦ దూరము గాఁగన్.

గీ॥ సర్వ సద్గ్రంథములఁ దాను ♦ జదువుఁగాక
దూషణ మొనర్ప కుండడు ♦ దుర్జనుండు;
సర్వ రసముల గ్రహియింపఁ ♦ జాలుఁ గాక
తనివిఁ గనదు వాయస మమే ♦ ధ్యమునఁ గాని.

గీ॥ తొలుత సంజలిం గూర్పుము ♦ దుర్జనునకుఁ,
బిదప సజ్జనునకు మ్రొక్క ♦ వెడల వచ్చు;

వదన పరిశుద్ధికిన్ మున్ను ♦ గుదము శుద్ధి
నాచరింపంగ వలయు న ♦ త్యవసరముగ.

గీ॥ దుష్ట జనవంచితాత్ముండు ♦ శిష్ట జనుని
యెడల సైతము విశ్వాస ♦ హీనుఁ డగును
పాలవేఁడిమి కడలిన ♦ బాలకుండు
"ఫూ" యనుచు నూఁదుచున్ దధ్య ♦ మును గ్రహించు.

గీ॥ ఎన్ని యుపకారముల నైన ♦ హీన జనుని
జనవరేణ్యునిఁ గావింప ♦ శక్య మగునె ?
తులసి మృత్తూళన ప్రక్రి ♦ యల గుదంబు
వదన బింబంబుగాఁ జేయ ♦ వచ్చునొక్కొ ?

గీ॥ పాప చిత్తు సదాచార ♦ వర్తనంబు
ఇతర జనుల కుపద్రవ ♦ హేతువగును;
ఉగ్ర శార్దూల ముపవాస ♦ ముండెనేని
పారణంబు గోమారణ ♦ కారణంబు.

గీ॥ ఆతపంబున సంతప్త ♦ మైన యిసుక
కాల్చి పొక్కించుఁ జూవెభా ♦ స్కరుని కంటెఁ;
నధమ జనుఁడయ్యు రాజద ♦ త్తాధికారి
నృపుని కంటెను వేధించు ♦ నితర జనుల.

గీ॥ ప్రాణములఁ బాసి యైన నీ ♦ చాత్మునీచుఁ
డన్యుల హితంబునకు విఘ్న ♦ మాచరించు;
నీఁగ యన్నంబునంబడి ♦ యీల్గుఁ గాక
వాంతిఁ బుట్టించు భుజియించు ♦ వాని కకట!

గీ॥ సదుపదేశంబునన్ దుష్ట ♦ హృదయుఁ డకట!
సత్స్వభావంబు వహియింపఁ ♦ జాలఁ డెందు;
బ్రిద్దలం గట్టినం గట్టి ♦ వచ్చుఁ గాక
శునకపుచ్ఛంబు సరళంబుఁ ♦ గనునె? చెప్పుడీ.

భ్రష్టుఁడగు భిక్షువునకును సాధువునకును సంవాదము

సీ॥ "భిక్షువా, నీయంగి ♦ బిగిసెఁ, గారణమేమి?"
"మత్స్యజాలమున న ♦ మ్మాడ్కినుండెఁ;"
"నేమేమి! చేపల ♦ నీవు భక్షింతువో?"
"మద్యంబు లేకున్న ♦ మత్స్యమేల?"
"చోద్యంబుగాఁ దోఁచె ♦ మద్యంబుఁ ద్రావుదో?"
"ప్రీతిమైఁ గ్రోలెద ♦ వేశ్యతోడ;"
"నాశ్చర్య మౌర! వా ♦ రాంగనం గూడెదో!"
"కూడెద శత్రుల ♦ తోడఁ బెనఁగి;"
గీ॥ "దాయలుఁ గలారె?" "కన్నంబుఁ ♦ ద్రవ్వునపుడు
గృహమునం గలవారు నా ♦ రిపులుగారె;"
"చోరవృత్తికిఁ జొచ్చితే?"... "♦ జూదమునకుఁ"
"జూద మాడుదే?" "చెడితి; నీ ♦ వాదమేల?"

గీ॥ పూర్ణముగ నుండినఁ దటాక ♦ మును దొఱంగి
కాక మర్కట! కుంభోద ♦ కంబుఁ గ్రోలుఁ;
దనకు ననుకూలముగనున్న ♦ దారఁ బాసి
కూళ యేవేళఁ బరకాంతఁ ♦ గూడుచుండు.

గీ॥ సత్కులీనుఁ డౌఁ గాక, దు ♦ ర్జనునితోడ
స్నేహమే హేతువున నైనఁ ♦ జేయరాదు
బొగ్గు వేఁడిమిం గలిగినఁ ♦ బొక్కులెక్కుఁ
జలువఁ గలిగినఁ జేతికి ♦ మలినమంటు.

గీ॥ పరుల దూషింపగా దశ ♦ వదనుఁడగును;
అన్య రంధ్రంబులకు సహ ♦ స్రాక్షుఁ డగును
పరుల సిరి హరింప సహస్ర ♦ బాహుఁ డగును
ఖలుని నీ చాతినీచునిఁ ♦ దలఁపఁ దగునె?

గీ॥ మక్కతోకకు ఖలునకు ♦ నొక్క పోల్కి
వసుధ నెల్లయుఁ జూడఁ గ ♦ న్పట్టుచుండు;

నిరుపురకుఁ గల పక్షిత్వ ♦ హేతు వునను
గుహ్యము ప్రకాశమయ్యె న ♦ సహ్యముగను.

గీ॥ ఖలుఁడు సకలవిద్యలనేర్చి ♦ యలరుఁగాక
సజ్జనునిఁ బోలి వర్తింపఁ ♦ జాలఁ డెందు;
మహిత గంగాజల స్నాన ♦ మాత్రమునను
దలఁపగా నధః కేశంబు ♦ దర్భయగు నె ?

గీ॥ ఖలుఁడు గర్వించి దుష్కృత్య ♦ ముల నొనర్పు;
నకట! తత్ఫలంబును సాధు ♦ వనుభవించు;
నసుర నాథుండు జానకి ♦ నపహరించి
నంత, బంధింపఁ బడియె ర ♦ త్నాకరుండు.

గీ॥ అహహా! యానంద వనికి దా ♦ వాగ్నిఁ బోలు,
శీలశాఖికి సమద శుం ♦ డాలమగును;
జ్ఞాన దీపంబునకుఁ బ్రభం ♦ జనముఁ బోలు,
నరయ శక్యంబె కుజన స ♦ మాగమంబు.

గీ॥ వినుత సద్యశ స్సౌరభం ♦ బునకు నుల్లి,
శాంతివాః పూరధారకుఁ ♦ జటులవహ్ని,
అమల కారుణ్య సుమమున ♦ కాకసంబు,
సుజన దుఃఖ ప్రదుండగు ♦ కుజనుఁ డకట !

గీ॥ నీచుఁ డా రక్కరంబుల ♦ నేర్చినంత
శ్రీ గళునిఁ గూర్చి బోధింపఁ ♦ జెలఁగుచుండు;
నన్న వస్త్రంబులకు మాత్ర ♦ మున్నయంత
నక్కటకట ! కుబేరుని ♦ ధిక్కరించు.

—♦సుజన కుజన సంవాదము♦—

ఉ॥ "ఎవ్వఁడ వీ?" "వెఱుంగవె ఖ♦లేశ్వరుఁడన్;" "ధృతిఁబూని చొచ్చితే
యివ్వనసీమ?" "నన్ను భుజి♦యించిసుఖంపవె కూరసత్వముల్;"
"ఇవ్విధి నిశ్చయింపఁ దగు♦నే?" "విను మత్తనుమాంస భుక్తిఁ జేఁ

గ్రావ్ణ మృగంబులెల్ల జనకోటిని మ్రింగుఁ గ్రమక్రమంబుగాన్.

గీ॥ "విసుఁడు[illegible]సిశునత్వ మనవద్య విద్య మాకు,
"జనుల దూషణమే సుభూషణము మాకు,
"నన్యదుఃఖబె యతుల సౌఖ్యంబు మాకు,"
యనెడు కుజనుల నాబ్రహ్మ యవనియందు
శివశివా బుద్ధిలేక సృజించెనేమొ?

— విద్వత్ప్రశంస —

గీ॥ పండిత పరిశ్రమంబును పండితుండె
యెఱుఁగుఁ గాక మూర్ఖుండెట్లు యెఱుఁగఁజాలు?
వంధ్య గ్రహియింపఁజాలునే ప్రసవ బాధ?
బిడ్డలం గన్న మగువకు విదితమగును.

గీ॥ తనదు పురవరంబున రాజు ఘనతఁ గాంచు,
నితర దేశంబులను వాని నెవ్వఁ డెఱుఁగుఁ ?
బండితుం డెల్ల దిక్కులఁ బ్రణుతిఁ గాంచు
సాటిగలదె విద్వత్వ రాజత్వములకు.

గీ॥ పండితుఁడు సద్గుణంబును బ్రస్తుతించు
లోపముండినఁ గంఠంబు లో నణంచుఁ;
జంద్రు నౌదల ధరియించి శంభుఁ డహహా!
హాలహాలమును కంఠంబు నందుఁ బూనె.

గీ॥ ఇభతురగ వాహనములెక్కి యేగుదెంచు
మూర్ఖుఁ డక్కట! లేమిచే బుధవరుండు,
పాదచారియౌ; గిరులపై బకచయంబు,
మెలఁగు; నిసుకపైఁ గలహంసములు చరించు.

— మూర్ఖ వర్ణనము —

గీ॥ సరససంగీత సాహిత్య సరణిలేని
హీనజనుఁడు పుచ్ఛవిషాణ హీనపశువు;

పసరమే యైనఁ గసవేల ♦ మెసఁగఁ దనినఁ
బలుకనేటికిఁ బశువుల ♦ భాగ్యమదియు.
గీ॥ ప్రీతిభయమున్ బ్రజ్ఞయున్ లేని ♦ వాని కకట!
భవ్య కావ్యశాస్త్ర పురాణ ♦ పఠనమేల?
లోకమును జూడఁ గన్నులు ♦ లేకయున్నఁ
గరయుగస్థ దర్పణమునఁ ♦ గార్యమేమి?
సీ॥ వనములం జరియించు ♦ పశ్వాది మృగముల
కతుల ముక్తాఫల ♦ ప్రాప్తియేల?
బూడిదం బొరలాడు ♦ గాడిదకున్ భూరి
ఘనసారమిళిత సు ♦ గంధమేల?
అడుగడుగునకు మార్గ ♦ మడిగి మెల్లగఁ బోవు
పుట్టుగ్రుడ్డికి దివ్వెఁ ♦ బట్టనేల?
సంజ్ఞాభినయములఁ ♦ జరియించి జీవించు
చెవిటివానికి గాన ♦ శిక్షయేల?
గీ॥ మోసగానికి ధర్మైక ♦ బోధయేల?
పరధనాపహారికిఁ దత్త్వ ♦ వాక్యమేల?
తనకుఁ దోచక, చెప్పిన, ♦ వినక మెలఁగు
జడునకున్ మూర్ఖునకు సత్ప్ర ♦ సంగమేల?
సీ॥ మంచిచెడ్డలఁ గూర్చి ♦ యించుకంతయు లోన
నెట్టిచింతయు లేక ♦ మెసఁగు వాఁడు,
కలిమిలేముల చొప్పఁ ♦ గల్లనైనఁ దలఁపక
మించి సర్వంబు భ ♦ క్షించువాఁడు,
తప్పంచు నొప్పంచు ♦ ముప్పంచు నెంచక
ప్రోడ చందాన మా ♦ టాడువాఁడు,
సూర్యచంద్రులఁ గంటఁ ♦ జూడఁ జాలనియట్లు
రేపుమాపులను ని ♦ ద్రించువాఁడు,
గీ॥ చెవులుగలిగియు వినలేని ♦ చెవిటివాఁడు

కోరి వీక్షింప నోపని గ్రుడ్డివాఁడు,
మాన మవమానమును లేని మంచివాఁడు,
ధృఢశరీరంబుఁ గలిగి వ ర్ధిల్లువాఁడు,
మూర్ఖుఁ డెనిమిదిగుణములఁ బొదలువాఁడు.

— విద్యా ప్రశంస —

ఉ॥ చోరులు దొంగిలింతురనుచున్ భయమొందఁగరాదు, రాజులున్
జేరి హరించువార లని చింతిలరా దిక నర్థభాగమున్
గోరుదు రన్నదమ్ములని కొంకగరాదు, భరింప నంతయున్
భార మనంగరా దొసఁగు వారికి వర్ధిలుచుండు, విద్యయన్
జీరమణిన్ భజింపుఁడని చెప్పెదఁ జాటెద నెల్లవేళలన్.

చం॥ జనులకు విద్యలేనియెడ జ్ఞానమువర్ధిల దట్టి విద్యకున్
వినయము లేకయుండిన లభింపదు గౌరవ మించుకంతయున్ఘ
నముగ నందముం గలిగి కమ్మనివాసన లేకయున్నఁ గొ
న్నన నొకమాచ కమ్మ యయినన్ దలఁదాల్పఁగనుత్సహించునే.

మ॥ వినినన్, జూచిన, నేర్చినన్ జనులకున్ విజ్ఞాన ముప్పొంగు; నూ
తన బుద్ధిన్ వికసింపఁజేయుఁ; దమమున్ ధ్వంసంబుఁగావించు, స
జ్జనహృద్వీధి లతాకృతిన్ సుకృతి పుష్పస్ఫూర్తి శోభిల్లు, దు
ర్జనులన్ జేర్పదు, విద్య యిట్టి దనఁగా శక్యంబె యూహింపుడీ.

ధనము

సీ॥ భక్త విద్వేషము, జడాను భవముఁ గలుగుఁ,
జూడ గురులంఘనంబున సురుచి యొసఁగు,
వక్త్రమునఁ గటుకత్వంబు పరిఢవిల్లు,
ధనికులకు జ్వరితులకును భే దంబుగలదె?

సీ॥ జపతపోవయో వృద్ధులు జ్ఞానవృద్ధు
లాశకున్ బద్ధులై "జగ దీశ" యనుచుఁ
"జిత్తము ప్రభూత్తమా" యంచు సిగ్గులేక
ద్వారపాలకులైయుండ్రు ధనికునింట.

గీ॥ రమ్యతరకీర్తి సాంద్ర! శ్రీ ◆ రామచంద్ర!
ధనముఁ బడయుము, కార్య సా ◆ ధనము ధనము;
"ధనము సృష్టిమూలం" బంద్రు ◆ తత్త్వవిదులు;
ధనరహితునకు మృతున కం ◆ తరముగలదె?

గీ॥ ఎవఁడు ధనికుఁడో యాతఁడే ◆ సృష్టియందు
నార్యవర్యుండు ఘనుఁడు బ్ర ◆ హ్మఘ్నుఁడయ్యుఁ
జంద్రతుల్య సద్వంశ సం ◆ జాతుఁడేని
వ్యర్థజీవియై నశియించు ◆ నిర్ధనుండు.

గీ॥ కనక మాహాత్మ్య మెఱుఁగ నె ◆ వ్వనితరంబు?
నామ సామ్యంబు వలన ను ◆ న్మత్తకుజము
చెలఁగి మతి విభ్రమంబు సృ ◆ జించుచుండెఁ
గనకమా! నీకిదే నమ ◆ స్కారశతము.

గీ॥ కామినులయందు వాఁడియుఁ ◆ గనకమునను
విహితమనియెంచి సంభ్రమ ◆ విభ్రమముల
రెండువిధములఁ బెట్టి వి ◆ రించనుండు;
వానిగెలువఁ జాలినవాఁడు ◆ భర్గుఁడనుతు.

గీ॥ ధనకనకవస్తువాహన ◆ తతుల నతుల
వైభవోపేతుఁడయ్యుఁ, దా ◆ ప్రాజ్ఞుఁడేని
సూదిమొనయంత ధనమైనఁ ◆ జూపఁదగదు
వానియు భ్రమించు దర్శన ◆ మాత్రమునను.

గీ॥ కనుల వీక్షింపనీయక ◆ కనులఁజెఱచుఁ
జెవుల నాలింపనీయకఁ ◆ జెవుడుఁదెచ్చుఁ
బలుకనీయక యొకమూఁగ ◆ వానిఁజేయు
వింతగ శరీరమునలేని ◆ వికృతిఁబెట్టు
క్ష్మాప! యతుల సంపద్రోగ ◆ మహిమమద్ది.

గీ॥ 'హాయిఁగూర్చు గంజాయి సా ◆ రాయి' యంచుఁ
ద్రావుదురు మూఢజనములు ◆ ధనముఁబాసి

మైమఱపు సౌఖ్య మేమైన ♦ మానవునకు
ద్రవిణముంబోలు మదపదా ♦ ర్థంబుగలదె?

గీ॥ దుందుభి యుచేత నంబయ్యుఁ ♦ గుందుచుండు
ధన ధనారావములను ది ♦ క్తటములదరఁ;
జేతనుండైన మానవ ♦ శ్రేష్ఠుఁడెవఁడు
ధనముఁ గాంక్షింప కుండునీ ♦ ధరణియందు.

గీ॥ ధనము నార్జింపు మెంతైన; ♦ దాచవలదు;
అనుభవింపు; మొసంగుము ♦ త్యాగమనుచు
నేమి శాశ్వత మీజగ ♦ త్సృష్టియందు?
వాయు విలులితదీపమీ ♦ యాయువనఘ.

—:సుకవి ప్రశంస:—

గీ॥ సత్కవి రచించు కావ్యంబు ♦ సజ్జనుండు
గాంచి పఠియించి పెంపుల శ్లా ♦ ఘించుఁజూవె;
పృథివి నొందు వృక్షంబు పు ♦ ష్పించినంత
మారుతంబు భరించుఁ దత్సౌరభంబు.

గీ॥ పరుని హృదయంబునను నాటి ♦ సరసగతిని
శీఘ్రముగ శీర్షమల్లాడఁ ♦ జేయకున్నఁ
గవి రచించిన యట్టి యా ♦ కావ్యమేల?
వీరుఁడభ్యసించిన ధను ♦ ర్విద్యయేల?

గీ॥ అకట! యపశబ్దభయము సుం ♦ తైనలేక
వృత్తభంగంబుఁ దలఁపక ♦ విశ్రమంబుఁ
దొఱఁగి, యర్థక్షయంబు లో ♦ నరయకుండఁ
గుకవియు విటుండుఁ జరియింత్రు ♦ కుతలమునను.

గీ॥ సత్కవీంద్రుని సత్కావ్య ♦ సరణిఁజూచి
దోషములను నన్వేషించు ♦ దుర్జనుండు;
సొంపుగానున్న కాయంబుఁ ♦ జూడకుండ
వెలమి వ్రణములఁ గాంక్షించు ♦ నీఁగఁబోలి.

ఉ॥ బమ్మ! లిఖింపుమాపదల ♦ ఫాలతలంబున నెన్నియేని, నా
సమ్మతినిచ్చెదన్ నవర ♦ సప్రచురంబగు గద్య పద్య కా
వ్యమ్ము రచింపఁజాలుకవి ♦ వర్యుఁడు మూర్ఖుని పజ్జ సత్కవి
త్వమ్ము పఠించునట్టి దుర ♦ వస్థ ఘటింపకుమయ్య మ్రొక్కెదన్.

—: దాతృ ప్రశంస:—

చం॥ శివశివ యేమిచెప్పఁదగుఁ ♦ జెప్పకతప్పదు:—సిగ్గులేని మా
నవులు, సమస్త కాంక్షల ఘ ♦ నంబుగ దీర్చు భవత్పదంబులన్
దవులక రాజులఁగొల్చిపద ♦ దాసుల మంచుఁ జరింత్రు; కామ ధే
నువుఁ ద్యజియించి పాలకయి ♦ న్యూనఖరంబును జేరు కైవడిన్.

చం॥ కరకరిఁ దిట్టినన్ మఱియు ♦ గట్టిగఁ గొట్టినఁగారఁబెట్టినన్
సిరులనొసంగు వాఁడు నృప ♦ శేఖరుఁడంచు భజించు దుర్జనుం
డరమరలేక గాండ్రిమని ♦ యార్చుచు గెంటుచుఁదన్నుచుండినన్
బరమ పదద్వయంబునను ♦ జాకలి గాడిదఁ జేరునక్కటా!

—: తేజస్వి ప్రశంస:—

గీ॥ సత్వ సంపన్నుఁడైన తే ♦ జస్వియెపుడు
వయసుఁ జూడఁడు వాని స్వ ♦ భావమదియు;
కొదమ సింగంబు శిశువయ్యు ♦ మదగజంబు
కుంభముంజీల్పఁ జెలఁగు సం ♦ రంభమునను.

సీ॥ కుశఁబోలునంకుశ ♦ వశమయ్యె మదహస్తి,
హస్తియంతటిదానె ♦ యంకుశంబు?
పవిధారకుంగొండ ♦ వ్రీక్కలై భువిఁగూలు,
నద్రియంతటిదె వ ♦ జ్రాయుధంబు?
చిన్నదివ్వెకుఁజిమ్మ ♦ చీకటినశియించుఁ,
జిమ్మచీకటికి దీ ♦ పమ్ము సరియె?
ఒక్కవ్రేటున వృక్ష ♦ మొఱగి నేలంగూలు;
గొడ్డలి, వృక్షంబు ♦ కొలఁదిఁగలదె?

గీ॥ కడవ యంతటి గుమ్మడి ♦ కాయచాల
యలఁతియగుఁ జిన్న కత్తికి ♦ నైన ననుచు
నార్యులు వచించు లోకోక్తి ♦ యనృతమగునె?
లావుగానున్న సరియౌనె ♦ చేవ కెందు?

—:ఉదార ప్రశంస:—

గీ॥ ఒకని హస్తంబు మీఁదయి ♦ యుండుకతన
నొకని హస్తంబు క్రిందయి ♦ యుండుకతన
దాత యాచకులం గల ♦ తారతమ్య
మెల్లఱకు నెట్టిదో తేట ♦ తెల్లమయ్యె.

గీ॥ ఇతరులకు దానమిచ్చుచుఁ ♦ దృప్తి కీలి
ననుభవించిన ధనము నీ ♦ యదియ యగును
ధనము ఘనమంచు రక్షింపఁ ♦ దలఁచితేని
చేలపైఁ గట్టఁబడు బొమ్మఁ ♦ బోలెదీవు.

గీ॥ దాత ఖలుఁడయ్యు సేవింపఁ ♦ దగినవాఁడు
ఖలుని విత్తంబునాశించి ♦ కొలువఁదగదు;
జలముఁ గాంక్షించు పథికుండు ♦ జలధిఁబాసి
చెలువుదరి కేగుచున్నవాఁ ♦ డెఱుగవాఁకొ?

చం॥ జనులనుతింప నంగవిభు ♦ చర్మముచే, శిబిమాంసరాశిచే
దినమణి తుల్యతేజుఁడు ద ♦ ధీచిమునీంద్రుఁ డాసంగునస్థిచేఁ
దనరిన దానకన్యకకు ♦ ధారుణి జీవనమిచ్చె మేఘుఁడో
దనమిడియేలఁ జాలునొక ♦ దాత కలిం గనుపట్టఁ డక్కటా

—:ధీర ప్రశంస:—

శా॥ నీతిజ్ఞుల్ గని శ్లాఘనీయమనుచున్ ♦ మెలెంచినన్ లేకనిం
దాతాత్పర్యములాడినన్, గలిమియున్ ♦ రాకుండినన్ లేక సం
ప్రీతిన్ వచ్చిన, ఘోరమృత్యు వపుడో ♦ వేయేండ్లకో గల్గినన్
ఖ్యాతుల్ ధీరులు న్యాయమార్గమడుగై ♦ నన్ దప్ప రెప్పట్టునన్.

—గుణప్రశంస—

గీ॥ సుగుణి సర్వజ్ఞునింబోలి ♦ నెగడఁగాక
యాశ్రయము లేక రాణింపఁ ♦ డద్రిమకుముగ;
నవ్యమాణిక్య మెంత య ♦ నర్ఘమైన
నభిలషించును గాదె హే ♦ మాశ్రయంబు.
గీ॥ సుగుణమణిగణఖనియైన ♦ సుజనుఁ డెప్పుడు
సుగుణవంతుని మైత్రికి ♦ సాక్కిపోలుఁ;
బద్మసాంగత్యముం గోరు ♦ బంభరంబు;
పొంతఁగల భేక మామైత్రిఁ ♦ బొందఁగలదె?
చం॥ గుణసహితుండు కష్టములఁ ♦ గుందిన,నాతని కుంకుకీర్తి కా
రణమగు; నెప్పుడున్ సుఖప ♦ రంపర తామర తంపరయ్యె; స
ద్గుణరహితుండు నిక్కముగ ♦ దుర్యశమున్ వహియించు; స్వేచ్ఛకు
ల్బణముగఁ గూయు కాకమును ♦ పంజరబద్ధశుకంబుఁజూడుఁడీ.
గీ॥ నరుఁడు సుగుణంబు వలన నౌ ♦ న్నత్య మొందు
నున్న తాసనమున నున్న ♦ నెన్నఁ బడునె?
అహహా! ప్రాసాద శిఖరరో ♦ హణము వలన
గరుడుని ంబోలఁ జాలునే ♦ కాక మెందు?.
గీ॥ సుగుణ ముండిన నీవు పూ ♦ జ్యుండ వగుదు,
రమ్య వేష భాషా డంబ ♦ రంబు వలదు;
గణ గణారావకృత్ ఘంటఁ ♦ గట్టినంత
గొడ్డు వోయిన యావుఁగై ♦ కొందు రొక్కొ?"

—సంతోష ప్రశంస—

గీ॥ గర్భమున నీవు నివసించు ♦ కాలమునను
జీవనంబుఁ గల్పించిన ♦ సృష్టి కర్త
నేడు నిద్రించునో లేక ♦ నిహతుఁడగునొ?
శేషవృత్తి విధింపడే ♦ చింతయేల?"
గీ॥ అధిక భోగంబు బాశించి ♦ యాశ్రయింతు

వుదరపోషణచ్ఛలమున ♦ నుర్వీపతుల;
నక్కటా! చీమయేరాజు ♦ నాశ్రయించెఁ?
గూటికై, యింతకాతరం ♦ బేటి కనఘ?.
గీ॥ హరునకుం దప్ప దంద్రుకు క ♦ ర్మానుభవము
చక్రపరివర్తనముఁ బోలి ♦ సంభవించు
నతుల సుఖదుఃఖ నిచయము ♦ ప్రార్థితంబు;
తల్లడిల్లంగ నేటికి ♦ దైన్యమునను.
గీ॥ ధనమె యైశ్వర్యమని యాత్మఁ ♦ దలఁపవలదు?
సత్యసాంగత్య, మతుల పాం ♦ డిత్య, మతుల
వంశజన్మ, మారోగ్యము,ఁ ♦ బలయు మనఘ!
తగిన యైశ్వర్యవంతుఁడ ♦ వగదు వీవు.
గీ॥ ఒకనిఁ బ్రార్థింపకుండుట ♦ యుత్తమంబు
అదియ సౌఖ్యంబు; గౌరవం ♦ బదియ, యదియ
కీర్తిహేతు; వుత్సాహ వి ♦ స్ఫూర్తియదియ;
అదియ, యధికార; మధిక సం ♦ పదయు నదియ.

—♦ దారిద్ర్య వర్ణనము ♦—

గీ॥ లోకులను జూచుచున్నాఁడ; ♦ లోకులందు
నొక్కఁడున్ నన్ను వీక్షింప ♦ నోపఁ డహహా!
త్వత్ప్రసాదంబునన్ ధన్య ♦ తముఁడ నైతి
వినుము, దారిద్ర్యమా! నిన్ను ♦ వినుతిసేతు.
గీ॥ కలిమిఁ గలవాఁడు ఘనదాత ♦ గాకయున్న
కలిమిలేనివాఁడు తపస్వి ♦ కాకయున్నఁ
జెలఁగి యిరువురి మెడలకు ♦ శిలలు గట్టి
కూపమునఁ గూలఁద్రోసినఁ ♦ బాపమున్నె?
గీ॥ మరణ దారిద్ర్యములలోన ♦ మరణమొండు
చాల సౌఖ్యప్రదంబగు ♦ జనుల కెందు,

మరణ మల్పకాల క్లేశ మరసిచూడ,
ఘోరదారిద్ర్య మతి దుఃఖ కారణంబు.
గీ॥ ధనము ఘనముగ నార్జించు ధనికునకును
శత్రువైన నొకప్పుడు మిత్రుఁ డగును;
ధనము నార్జింపఁజాలని జనుని యెడలఁ
బరుని చందానఁ జరియించు స్వజనుఁడకట.
శా॥ "జానే! బాలకునైనఁ గైకొనుము, లేదా వేగమాచింపి గు
డ్డైనన్ దె" మ్మనుభర్తఁజూచి సతి "నాధా రిక్తభూమిస్థలిన్
నే నిద్రించితి; నేమిసేతు?" ననినన్ విత్తాపహారార్థియై
యానా డచ్చటికేగు దొంగ వినిహాహా యంచు దుఃఖించుచున్
దానం బిచ్చి తొలంగె నన్యగృహాల బ్ధంబైన సద్వస్త్రమున్.
మ॥ మునుమా తాతల వారి తండ్రిల మొంఁన్ బాల్యంబె నీవల్వఃమ
జ్జనకుం డంగమునన్ ధరించెనొక భూషందాల్చుచందానఃఁ గొ
న్నన మాడిక్కంధరియింతుదీని నెపుడున్; నాపుత్రిలున్ మన్మలున్
మునిమన్మల్ వరుసన్ ధరింపవలెఁబో మపౌత్రిద్దులన్ దైవమా.
మ॥ తలఁపంబోలు భవద్వివేక మహహా దారిద్ర్యమా! సర్వ వి
ద్యల రాజిల్లెడువాని సర్వసుగుణ స్థైర్యున్ విసర్జించి మూ
ర్ఖు నన్యాయ పథప్రవర్తకుల నూరుంబేరు లేనట్టి వా
రల యంచున్ వరియింపవెన్నఁడును నీ ప్రఖ్యాతిఁగీర్తించెదన్.

— యాచక నింద —

చం॥ అకట! తృణంబుకంటె లఘువైనది తూలము, దానికంటె యా
చకుఁడతి హీనుఁడయ్యె; సుమ సౌరభ ధూర్వహుఁడైన గంధవా
హకుఁడు గ్రహింపఁడేటికని యాత్మఁదలంచెద రేని వాని లే
మికి భయమొందకుండిన నిమేషములోన వహింప కేగునే?.
చం॥ కరమును జాచి నంతనె, ము ఖంబు కడుంగడు వాడినంతనే,
వరములతోడ దేహము వణంకిన యంతనె, ఖిన్నగద్గద

ద్వారమున దీనవాక్కులను ♦ బల్కినయంత నె, యర్థిఁజూచి, దు
ష్ప్రాణముఁబొందు రోగియని ♦ మందులొసంగకుమా భిషగ్వరా!

సీ॥ కలసివర్తింపఁగాకి కా ♦ కమును బిల్చు,
యాచకుఁడు యాచకునిఁ జూచి ♦ యాగ్రహించు;
యాచకుఁడు యాచకుని శత్రు ♦ వనఁగ వినమె;
యాచకునికంటెఁ గాక వ♦త్య లఘు వయ్యె.

గీ॥ ఒకని యాచింపకుండుటే ♦ యుత్తమంబు;
కరముఁ జాచినఁబోవుఁ బో ♦ గౌరవంబు;
శ్రీపతియు నాఁడు బలిని యా ♦ చించు తఱిని
వామనాకారముందాల్ప ♦ వలసెఁగాదె?.

సీ॥ సంతతి జనించు ననుచు యా ♦ చకుఁడు జంకి
భార్యఁ గూడఁడు ఫలకుఁడౌబలె సతంబు,
నాలుపోగునఁ గుట్రుకం ♦ దు్రించుపగిది
వెన్నెలం గాల్పవలెఁగాదె ♦ విధి గృహంబు.

మ॥ ధరిణా! ధాత! సమస్తయాచకులతో ♦ వైరంబు నీకేల? మా,
నులకున్ శాశ్వత జీవనంబొసఁగి, కర్ణున్ విక్రమార్కున్ శిబిన్।
బలిరాజేంద్రుని ముంజ భోజనృపులన్♦బ్రఖ్యాతులన్ గీర్తనీ।
యుల సుశ్రీయుత దానశౌండుల గతా♦యుష్మంతులన్ జేసితే?.

గీ॥ దేహియని యుచ్చరించిన ♦ దేహిఁ బాసి
ధృతియుఁ గీర్తియు బుద్ధియు ♦ హ్రీయు శ్రీయు
ననఁగ నొప్పారు దేవత ♦ లాక్షణంబ
యేడకో కానరాకుండ ♦ నేగుచుండ్రు.

సీ॥ మానవంతుఁ డొకండతి ♦ దీనదశను
యాచకుండయ్యె; "దేహి"యన్ ♦ నీచమైన
వాక్కునకుఁబ్రాణమునకు వి ♦ వాద మొదవె
వదనమును మున్ను విడువంగఁ ♦ ద్వరితగతిని.

గీ॥ యాచకుని ప్రాణములు "దేహి" ♦ యనెడు వాక్య
తోడ నేడకో వెడలు మా ♦ రాడకుండ;
నంతట "దదామి" యని దాత ♦ యనిన యంతఁ
బ్రాణములు సొచ్చుఁ గర్ణ రం ♦ ధ్రములనుండి.
గీ॥ లజ్జ వలదని వెనుకకు ♦ లాగుచుండ
నాశ యాచింపఁ బెర రేపు ♦ నక్కటకట;
యాచకుని చిత్త మెయ్యెల ♦ యట్టులయ్యె;
వాని దురవస్థ వారించు ♦ వాఁడు గలఁడె?
గీ॥ హస్తముంజాచి దేహీ యం ♦ చడుగుకంటె
నాలుకం దుంచినం జాల ♦ మేలుగాదె?
యాచకా యింత నంతేటి ♦ కడవి కేగి
యాపరాత్పరు ధ్యానింపు ♦ మాత్మయందు.

—♦ కృపణ నింద ♦—

ఉ॥ దానమొసంగు వాఁడనని ♦ దంభములన్ బచరించు దాత యొ
ప్డేని ధనంబు యాచకుల ♦ కిచ్చిన సేవఁగు డాఁచినట్లు; తా
నైననుమట్టకుండ ధన ♦ మంతయుఁ గూరిచి యంత్యవేళకున్
దేనె లోపంగు తేఁటి పగి ♦ దిన గృపణుండు సమస్తమిచ్చుఁదాఁ
గానియుఁ గొంచునేగఁడు జ♦గన్నుతుఁ డెవ్వఁడు? నిశ్చయింపుఁడీ.
గీ॥ ధనము ఘనముగ భావించి ♦ తనసుఖంబు
విడిచి రక్షించులోభి వి ♦ వేకియగునె?
పరులకై కష్టల భరించు ♦ వానిపగిదిఁ
గష్టభాజనుండగును ని ♦ క్కంబువినుఁడు.
చం॥ చిఱుతలు తిండిలేక తన♦చెంతను కుందు నవస్థకక్కటా
బిరబిర నేగుదెంచు సతి♦వెక్కసముం గని యోర్వఁజాలమిన్
గరమును జాచి "దేహి" యను ♦ కష్టములోభి యెఱింగెనేనితా
నటిముఱఁబొమ్ముపొమ్మనునె♦యాచకునిన్ నిరసించు వాక్యలన్.

చం॥ ధనికునిఁజూచి యర్థిఁ కవి ♦ తాపటువై ఖరిఁజూపనాతఁడున్
వినుమనుచున్ పఠించెను క ♦ విత్వము; శ్లోకములన్ బఠించినం
తనె పఠియించె శ్లోకములఁ ♦ దాతవటంచు నుతింప నాతఁడున్
గనిని నుతించెఁ నర్థిచనఁ ♦ గన్ దలవాంచె నమస్కరించుచున్.

గీ॥ ఖలుఁడు మాత్సర్య ముడుగని ♦ కరణి, లోభి
ధనము విడువఁడు; విడుచు జీ ♦ వనమునైన;
క్షౌద్రముండేటి చందానఁ ♦ గట్టకడకుఁ
జోరులకు భూమిపతులకుఁ ♦ జాలిచ్చు.

గీ॥ చర్మమిచ్చిన కర్ణుని ♦ సన్నుతింతు
మాంసమిచ్చిన శిబికి న ♦ మస్కరింతు
ఎమ్ము సంగిన జడదారి ♦ నెన్నుచుందు
విత్తము గోరకున్న లో ♦ భియు నొసంగుఁ
బ్రాణములనైనఁ జర్మాదు ♦ లడుగనేల?.

— ♦ కలి మహిమ ♦ —

చం॥ పరకులజుల్ హితుల్, స్వజన ♦ వర్యులు వైరు, లధర్మకర్మత
త్పరులు నితాంతవైభవులు, ♦ పాపులు భూపులు, సూరులైనస
త్పురుషులు దుఃఖభాజనులు, ♦ దుష్టులు రాజసభాధికారులు,
త్రరచరితుల్ దరిద్రు, లుచి ♦ తజ్ఞులు, మానులు, వృద్ధులెల్లఱున్
స్థిరులు, సుపుత్రికుల్ విగత ♦ జీవులు, దుష్కలి నేమి చెప్పుదున్.

గీ॥ వక్త్రము నశించెఁ బరవిత్త ♦ భక్షణమున
దానము గ్రహించి హస్తంబు ♦ దగ్ధమయ్యె
హృదయ మపవిత్రమై పర ♦ స్త్రీలఁ జేరె
విప్రులకు శాపశక్తి యె ♦ వ్విధి లభించు?.

సీ॥ పృథివి నిరోషధి ♦ వొండియు నిర్వీర్య,
నీతినిర్ణయపతుల్ ♦ నీచమతులు,
జనపతుల్ నిజకర్మ ♦ సద్ధర్మరహితులు,
భూసురు లతుల దు ♦ ర్మార్గరతులు,

భర్తృవిరోధిని ♦ పరరతకులకాంత,
  పితృజన విద్వేష ♦ యుతులు సుతులు,
వర్తకానృతమార్గ ♦ వర్తనుల్ వైశ్యులు,
  శూద్రులు వంచనా ♦ క్షుద్రమతులు,
గీ॥ పాపభూయిష్టమయ్యెఁ బ్ర ♦ పంచమెల్లఁ,
గలియుగంబున జీవింపఁ ♦ గష్టతరము
చనినవారలె ధన్యులు ♦ జగతియందు
ధర్మదేవత యేగెఁ గాం ♦ తారమునకు.
సీ॥ సౌహార్దమనునది ♦ శశశృంగ ముంబోలు
  సుజనత వంధ్యాప్ర ♦ సూతిఁబోలుఁ
బహుళతసద్గుణ గణ ♦ గ్రహణపారీణత
  యూహింప వ్యోమసూ ♦ నోపమంబు
సదసద్వివేకంబు ♦ నాడఁదలంపఁగ రాదు
  దృష్టిశీలంబుల ♦ మృతవిషములు
ఆశ్రిత గౌరవం ♦ బాత్మప్రయోజనా
  పేక్షాయుతంబు సౌ ♦ ఖ్యక్షయంబు॥
గీ॥ ఉల్లము మరందలిప్త ఖ ♦ డ్గోప మితము;
పుడమిఱేడుల చందంబు ♦ నుడువరాదు;
కలియుగము సొంపుఁగలనైనఁ ♦ దలఁపవలదు;
లోకమంతయు నక్కటా ♦ శోకమయము.
సీ॥ ఐశ్వర్యమనునది ♦ యతివ పిఱుఁదు లంద,
  స్థైర్యమన్నది దొంగ ♦ తనమునంద,
దాతృత్వమనునది ♦ తమగృహంబులయంద,
  శౌర్యంబుబలహీన ♦ జనులయంద,
ఔదార్యమనునది ♦ యమితవాక్కులయంద,
  జ్ఞాన మత్యంత భో ♦ జనమునంద;

మగతనంబన్నది • మగువఁగూడుటయందె,
సత్యమన్నదిద్యూత • సభలయందె,

గీ॥ కరుణయనునది యాత్మీయ • గాత్రమందె;
గానఁబడుఁగాని మతివేళ • గానరాదు;
హీనమై లోకమతుల శ్మ • శానమయ్యెఁ
గలియుగముసొంపుఁ గాన్నైనఁ • దలఁప వలదు.

—:తృష్ణానింద:—

గీ॥ ఆశయను కాంతకున్ దాసుఁ • డైనవాఁడు
ధరణిఁగల యెల్లఱకుఁ బాద • దాసుఁడగును
ఆశ యెవ్వానికిన్ దాసి • యైతనర్చు
జగతి యంతయువాని దా • స్యమునసుండు.

గీ॥ అమిత శాఖోపశాఖల • నలముకొనిన
యాశయను నట్టి భూమిరు • హంబునెక్కి
హృదయమను మర్కటము సంచ • రించుచుండె;
ఫలము భక్షింప నెందుఁ గ • న్పట్టదకట!

మ॥ కనులన్ విప్పి జగంబుఁజూడనకటా • కన్పట్టదెప్పట్టునన్
వినరాదించుకయున్, శిరోరుహములున్ • వెల్వెల్లఁ బారెన్,వడిన్
జనఁగాళ్లాడవు, డుల్లెఁబో దశనముల్, • చర్మంబు శుష్కించె,నె
నను నన్ బాయక యెప్పుడున్ గొలుచుతృ•ష్ణాసాధ్విఁగీర్తించెదన్.

చం॥ కనుఁగొనఁ గొండభూరుహము•కంటెనుగొప్పది, దానిమించెఁబో
వననిధి, దానికంటెను న•భంబు కడుంగడుమిన్న, దానిక
న్నను బరికింప బ్రహ్మము ఘ • నంబననొప్పను, దానికంటె,నో
యనఘ దురాశయన్నది మ • హత్తరమంచు మదిందలంచెదన్.

మ॥ జర,వ్యాఘ్రింబలె నాదుయౌవనదశన్ •సర్వంబు భక్షించె, దు
ర్భరరోగంబులు రక్తమాంసముల ని •ర్బంధించి భంజించె, నన్
హరియింపన్ దలపెట్టె మృత్యువు; మదీ•యాశామహాదేవి, హా!
నిరపాయంబుగఁ గ్రోలుచున్నదిగదా • నిర్ణిద్రయై, ప్రౌఢయై.

—♦ దైవము ♦—

గీ॥ విద్యయున్ బౌరుషంబు లా ♦ భింప దేర్పదు
దైవము ఫలించు నంతటఁ ♦ దథ్యమిదియ;
అబ్ధి మథనావసరమున ♦ హాలహలము
హరునకు లభించె శౌరికి♦ సిరిలభించె.

మ॥ దరివిణాత్మోద్భవుఁగాంచి దుర్భరమహా♦ దారిద్ర్యముం బాపగన్
గవితన్, యాచన, సేవ, నన్యవసతిన్,♦గాంధర్వ విద్యన్, వివా
హ విధిన్ గూడితి నేవ్రరన్సతుల; వం♦ధ్యాత్వంబునన్ గాన్పసం
భవమయ్యెన్; లభియించునేఫలము, దై ♦వంబన్యమూహించినన్.

మ॥ తడఁబాటేటికిరక్షితుండ ననుచున్ ♦ దైవంబుగాకన్యుఁడౌ
వ్వఁడునిన్బ్రోచును;బంధుమిత్రజనులున్♦వైద్యుల్ ప్రయత్నించినన్
గడకున్ దైవసహాయ హీనుఁడయి రో♦గ గ్రస్తుఁడై యుండు; న
య్యడవిన్గాపురముండువాఁడు సుఖియౌ♦నాత్మన్విచారింపుమా.

గీ॥ పురుషుఁడు స్వతంత్రుఁడై కర్త ♦ ముల నొనర్చు;
దైవవశమునఁ దాఁబ్రమా♦దమునుఁ బొందు;
స్వాతిశయమున భూమిరు ♦ హంబు నెక్కు
వాఁడు, దైవయోగంబునన్ ♦ బడకయున్నె?

గీ॥ శిరము జడమాటఁ గాబోలు ♦ శ్రీగళుండు
దుర్లిపి లిఖించు కరములఁ ♦ దునుమకుండ
నజుని శిరమును ఖండించె ♦వ్యర్థముగను;
అనుచితంబంచు నూహింతు ♦ నాత్మయందు.

—♦ ఉద్యోగ ప్రశంస ♦—

గీ॥ తనదుజన్మ ప్రభృతిఁ బాలుఁ ♦ దాగ్రుచుండు
పిల్లికెచటైన గోవు ల ♦ భించె నొకొ?
ఉద్యమంబునఁ గాదె జ ♦ నోత్తముండు
కార్యసాఫల్యముం బొంది ♦ ఘనతఁగాంచు.

గీ॥ కార్యసాఫల్య ముద్యోగ ♦ కలనఁగాక
తనకుఁగల మనోరథము మా ♦ త్రిమున నగునె?,
నిజగుహాంతర సీమను ♦ నిదురవ్రావు
హరిముఖంబునఁ బడునె యే ♦ హరిణమైన?.

వం॥ పురుషవరుండు దైవమును♦బుద్ధిఁదలంపక తా మహోద్యమం
బరసి యొనర్చెనేని తన ♦ యంతన సంపద వచ్చిచేరుఁ గా
పురుషుఁడు దైవముం దలఁచి ♦ మున్నొనరింపఁడు పౌరుషంబు; నే
త్త్రిటియయినన్ గృతోద్యమము♦తప్పినఁ దప్పును నష్టముండునే?.

గీ॥ పౌరుష మొనర్చి పిదప దై ♦ వమును నమ్ము
యుంట సస్యంబునకు వాన ♦ వంటిదగును,
అట్లుగాకున్నఁ జేరఁ బ ♦ ద్మాగ్రిజాత;
కమల యుద్యోగిఁ బ్రేమించి ♦ కరముఁ బట్టు.

గీ॥ కలిమిఁ గాక్షించి తా ధురా ♦ శలకుఁబోక
అలుపమును బెంపు గావింప♦ వలయుఁ జూవె
ఉన్నదానిని భోగించి ♦ మిన్నకుంట
విత్తనంబుల భక్షించు ♦ విధముగాదె?.

—♦ పరగృహ వాసము ♦—

గీ॥ యావనంబున దారిద్ర్య ♦ మధిక కష్ట
మమిత కష్టంబు మూర్ఖత్వ ♦ మంతకంటెఁ
బరుల యన్నంబుఁ బరగృహ ♦ వాస మకట
కష్టతరమని వచియింతు ♦ స్పష్టముగను.

—♦ ఋ ణ ము ♦—

గీ॥ పాపము, ఋణంబుఁ గావింపఁ ♦ బొలుపడుదు
రాదిసుఖముగఁ గన్పట్టు ♦ నల్పమతికిఁ;
బెంపు సొంపు సర్వంబు న ♦ శింపఁజేయు
రెంటి పరిణామ మూహింప ♦ మృత్యు సమము.

— ♦ కర్మము ♦ —

చం॥ కలిమి గృహంబునందుఁబశు♦ కాండము గోష్ఠమునందునుండుఁ; భ్రా
తలుఁగులజుల్ సుతుల్ పరిచి♦తప్రజయున్ బితృభూమినుండు; తా
వలచిన భార్యయున్ గృహము♦ద్వారమునన్ విలపించు; మేను ప్ర
జ్వలితచితిన్ నశించు, నెడ♦ఁబాయక కర్మమువచ్చు నాత్మతోన్.

గీ॥ వేనవేలుగ గుమిఁగూడు ♦ ధేనువులను
వత్స తనతల్లి వెన్నంటి ♦ వచ్చు పగిదిఁ
బూర్వకృత మైన కర్మంబు ♦ భూమియందు
ననుభవింపఁగఁగర్తను ♦ ననుగమించు.

చం॥ వనమున నున్న ఘోర రిపు♦వహ్నుల మధ్యమునందు నున్న, దు
ర్జనులకుఁ జిక్కియున్న, జల ♦ రాశి మునింగిన, నద్రిమస్తకం
బున నివసించినన్, నిదురఁ ♦ బోవుచునుండిన, సంకట స్థితిన్
వనరిన, దాఁబ్రమత్తుడయి♦నన్ గృతపుణ్యము ప్రోచు నెత్తఱిన్.

గీ॥ ఆపదలయందు దుఃఖించి ♦ యణఁగి మణఁగి
సంపదలవేళ గర్వించి ♦ సంతసింప
నేటికి? "భవితవ్యం భవ ♦ త్యేవ" యనుచుఁ
గర్మమును నమ్మికొనియుంట ♦ ధర్మమనఘ.

—: ఉదర పూరణము :—

ఉ॥ స్వాంతమునన్ హితాహిత వి ♦ చారము నుంతయు లేక వేదసి
ద్ధాంత కళాతిరస్కృత ప ♦ థంబునఁబోవుచు, భోజనార్థియై
సంతతమున్ నిజోదరముఁ ♦ జక్కఁగ నింపుచు, సంచరింపుచున్
సంతసమొందు నన్నరుని ♦ నైచ్యము నేమనవచ్చుఁ జెప్పఁడీ.

గీ॥ కడుపులను నింపుకొనుటకు దుం ♦ దుడుకుతోడఁ
బండితులు చేయఁజాలని ♦ పనులు గలవె?
ప్రతిగృహమునందు భారతిన్ ♦ వానరమును
జేసి యాడించుచుందురు ♦ సిగ్గులేక.

—: స్నాన గుణము: —

గీ॥ అజ్ఞతాచ్ఛాదనంబు, స్నా ♦ యత్త గుణము,
అబ్జసంభవదత్త మ ♦ హాభరణము,
స్నానమను నది పండిత ♦ మ్మన్యతతికి
మహిత విద్యావిశేష స ♦ మాజములను.

గీ॥ వర్షముల వేళఁ బాటలం ♦ బాడవహహా
కోకిలమ! గ్రహించితినీదు ♦ లౌకికంబు
దర్దురంబులు వక్త్రలౌ ♦ తరుణమునను
మౌన ముంబూనుటయ్యది ♦ మండనంబు.

గీ॥ దర్దురాహ్వాయ కుకవులు ♦ దుర్దినమున
సంతతఁ జెలంగి బెక బెక ♦ లాడువేళ
గోకిలాహ్వాయ సుకవీంద్ర ♦ కోటికకట
పలుకకుండుట యయ్యది ♦ భద్రమగును.

—: వ్యాకరణజ్ఞుల స్తుతినింద: —

కం॥ భీతిలి వైయాకరణకి
రాతున కపశబ్దవనచ ♦ రప్రతతి, భిష
గ్జ్యోతిర్జ్ఞటవిటగాయక
జాతానస గహ్వరముల ♦ శరణముఁగోరెన్.

—కువైద్యోపహాసము—

గీ॥ అక్కటా! వైద్యరాజ! య ♦ మాగ్రజాత
మనుజులెల్లను నీకు న ♦ మస్కరింతురె
ప్రాణముల మాత్రమును యముం ♦ డపహరించు
ధనముఁ బ్రాణంబుల హరించు ♦ ఘనుఁడవీవు.

మ॥ పరకాంతాకుచమండలద్వయపరి ♦ ష్వంగంబు ప్రాప్తింప, దు
ర్భరసంభోగరుజాపనోదము మిషన్ ♦ వారాంగనాగేహ సం
చరణ శ్రీ లభియింపఁగన్ గపట వే ♦ షంబూని, ధాత్రిన్ భిష
గ్వరసంజ్ఞన్ జరియించుచుందువు ధన ♦ ప్రాణాపహారార్థివై.

—:గ్ణకాది ప్రకరణ:—

ఉ॥ పండితహీన భూపతి స ♦ భన్, శ్రుతిహీనముఖంబు, జ్యోతిష
జ్ఞుండును లేని ప్రోలు,నృప ♦ శూన్య పురంబును, శౌరిసత్కథా
కాండము లేని కావ్యమును, ♦ జ్ఞానము లేని గురున్ సుబుద్ధిమం
తుండు త్యజించుటొప్పుఁ గుల ♦ దూషితభార్యను బాసినట్లుగన్.

—:లక్ష్మీ స్వభావము:—

ఉ॥ కావ్యవిధిజ్ఞుఁ బండితునిఁ ♦ గైకొన, వాణిసపత్నియౌను; వై
ధవ్యముఁ గూర్చు శూరుఁబడ ♦ దన్నిద; నన్నువరించి పేదకున్
దరిద్ర్యమొసంగు రూపమునఁ ♦ దార్చును దాతను గౌఁగిలింప; న
న్నవ్యయరాగసంపద న ♦ హర్నిశమున్ గనులోభి గూడెదన్.

వ॥ "విమలాంభోనిధి పుత్త్రివయ్యు నకటా ♦ విద్వాంసులం బాయనా
యమె? మూర్ఖు వరియింప నీకుఁ ♦ దగునే?" "యాలింపుమా
హేతువా
కుమతీ! పండితవర్యు నెవ్వఁడయినన్ ♦ గొండాడి పోషించుఁ బా
పము!! మూర్ఖుంగని యాదరించి భువి నె ♦ వ్వాడైనఁ బోషించునే."

గీ॥ మాంద్య, మంగనాసక్తమా ♦ మానసంబు,
జన్మభూమి వాత్సల్యంబు, ♦ సంతసంబు,
భయ, మనారోగ్య, మధికనం ♦ పదలఁబడయ
వాంఛఁగలవాని కీయారు ♦ బాధకములు.

ఉ॥ హాలహాలంబు ఘోరవిష ♦ మంచుఁదలంతురు మూఢులెల్లరున్
శ్రీలలనాలలామయె గ ♦ రిష్ఠవిషంబగు నిశ్చయంబుగన్;
హాలహాలంబుఁ ద్రావియు న ♦ హర్నిశమున్ శశిమౌళి మేల్కనున్
శ్రీలలనన్ భరించి హరి ♦ నిత్యము నిద్రించుచుండు వారిధిన్.

—:లక్ష్మీదేవి భర్తతోఁ జెప్పుచున్నది:—

చం॥ పుడిసిటఁ బట్టి తండ్రినొక ♦ భూసురవర్యుఁడు మ్రింగె, నాథ! నీ
వెడఁదయురంబుఁ దన్నెనొక ♦ విప్రవరేణ్యుఁడు, సంతఁబోక యె

ప్పొసఁ దమమోహములం దెలమిఁ ♦ బూనిచరింతురు నాదువైరిణీ,
గడువడి నాగృహంబు శితికంఠుని పూజకు ద్రుంచుచుండు, రె
వ్వడువున ఖేదమున్ విడిచి ♦ బ్రాహ్మణ గేహములన్ వసించెదన్.

చం॥ కటకట! యానముద్రుడను ♦ కంప రవంతయులేక పుత్రికన్
గుటిలపురాణ పూరుషున ♦ కున్ గయికొమ్మని పెండ్లిఁ జేసెఁ జీ
కటిపడినంత యాచపల ♦ కామిని యాత్మగృహంబుఁ బాసి యె
చ్చటనయినన్ రహస్యముగ ♦ సంచరియించిన దోసమున్న దే?

—:సత్సంగతి:—

గీ॥ సజ్జనునిమైత్రి వలన న ♦ సజ్జనునకు
సాధ్యమగునెట్టి కార్యమ ♦ సాధ్యమయ్యు;
సరసిజముఁ గూడి శంభుని ♦ శిరమునెక్కి
చంద్రబింబాబుఁ జుంబించె ♦ షట్పదంబు.

గీ॥ వికచమల్లికంగూడి పి ♦ పీలికంబు
స్త్రీశిరోమండనంబునఁ ♦ జెలువుమీఱె;
నహాహా! సుమనః ప్రతిష్ఠిత ♦ మైన శిలయు
ధ్గరణి జనపూజితంబైన ♦ దైవమయ్యె.

గీ॥ కల్పవల్లి సంకల్పిత ♦ కాంక్షఁదీర్చుఁ
గామధేను వొసంగును ♦ కామితంబుఁ
జింతితంబుఁ జింతామణి ♦ సంతరించు
సజ్జనులమైత్రి యఖిలంబు ♦ సంఘటించు.

గీ॥ సుజన సంసర్గముంబొంది ♦ కుజనుఁడైనఁ
బ్రఖ్యనౌన్నత్య ముంబొందు; ♦ వీధిఁబోవు
జలము, జాహ్నవిం గూడిన ♦ సాగరమున
సంగమించును గాదె నిస్సంశయముగ.

గీ॥ చిలుక గోమాంసభక్షకు ♦ నిలయమునను
దుష్టవాక్యంబులంబల్కు ♦ స్పష్టముగను;

ఉత్తముని మందిరంబున • నుండునేని
నెపుడు సద్వాక్యములఁ బల్కుఁ; • హేతువేమి?

—:స్థాన మాహాత్మ్యము:—

గీ॥ స్థానబలమున నత్యల్ప • మైనజీవి
బలయుతంబగు జీవిని • పరిభవించు;
నీట నక్రంబు మదపుటే • నికనుబట్టుఁ
గుక్కకుంజిక్కు నాతావుఁ • దక్కెనేని.

గీ॥ కుస్థలంబునుఁ జేరినఁ • గోవిదుండు
బడుగులకుఁ జిక్కి పీడింపఁ • బడునుజూవె;
ఇనుముఁగూడిన కారణం • బునను గాదె
సమ్మెటల వ్రేటులకుఁ జిక్కె • జ్వాలనుఁడకట!

గీ॥ ఆశ్రయవశంబునం గాదె • యఖిలజనులుఁ
గాంచుచుందురు లాఘవ • గౌరవముల,
వింధ్యమున వింధ్యముంబోలి • పెంపుఁగనిన
గజము దర్పణంబునను లా • ఘవముఁగనియె.

గీ॥ హరియు, శాస్త్రంబు, శస్త్రంబు, • నరుఁడు, వీణ,
అతివయును, వాణి, పాత్రయో • గ్యతనుబట్టి
గౌరవమునైన లేక లా • ఘవమునైనఁ
బడయఁ గలవంచు బుధవరుల్ • పలుకుచుంద్రు.

—:జిహ్వా:—

గీ॥ నాలుకా! నీకు మ్రొక్కెదన్ • సంతతంబుఁ
బరులనిందించి పాపంబుఁ • బడయకుంటె
"నోమ్ నమశ్శివాయ" యనంగ • నొప్పుమీఱు
ప్రణవ మంత్రంబుఁ బఠియింప • రాదె చెప్పుమ?

గీ॥ సర్వరుచుల గ్రహింపఁగఁ • జాలుదీవు
ఈవు చదువఁ జాలని గ్రంథ • మెందుగలదు?

రామనామంబునంగల ♦ రమ్యరుచుల
సంగ్రహింపుము శుభము మో ♦ క్షమ్ముఁగొమ్ము.

—మనస్సు—

గీ॥ అకట మనసు నపుంసక ♦ మనివచింపఁ
దథ్యమనుకొంటిఁ గాని కాం ♦ తలను వెంబ
డించి యశాంతమచటఁ గ్రీ ♦ డించుచుండెఁ
బాణిని మునీంద్ర! వంచింపఁ ♦ బడితి మేము.

గీ॥ హృదయకృతమైన పాపంబు ♦ నెన్నఁదగును
కేవల శరీరకృతము ల ♦ క్షింపఁ దగదు;
సతినిఁ గౌఁగిలించెను మేను ♦ సుతనుఁ గౌఁగి
లించుకొనుచున్న దీభావ ♦ మెంచవలదె?.

గీ॥ కూప నిపతితపశువు సం ♦ తాపమునను
పాదముల గింజుకొనుచుండు ♦ బయలు వెడల;
మనమ! సంసార సాగర ♦ మునను బడియు
యత్నముం జేయవు తరింప ♦ నక్కటకట.

—♦ పశ్చాత్తాపము ♦—

గీ॥ కలిమిఁ గలవాఁడనని మెంచి ♦ గర్వినైతి
లేమి ఘటియిల్లె విధి నిప్పు ♦ డేమనందు?
పతన ముత్సేక మూహింప ♦ వసుధయందుఁ
గరనిహత కందుకంబని ♦ యరయవలయు.

శా॥ మిథ్యామథ్యల విశ్వసించి మరునిన్ ♦ మెప్పించి మెప్పొంద, స
ద్రిథ్యంబోవక, సందులన్ మెలఁగి యా ♦ రాటంబులన్ గుందితిన్;
తథ్యంబై యమృతంబునైన హరిపా ♦ దద్వంద్వ కంజాతమున్
నధ్యాతవ్యముగాఁ దలంచెనుగదా ♦ నాచిత్త మున్మత్తమై.

సీ. అజ్ఞాన జనిత మాం ♦ ధ్యంబుచేఁ గాలంబు
బాల్యంబునన్ గొంత ♦ వ్యర్థమయ్యె

— ◆ బ్రహ్మ లిఖితము ◆ —

సీ॥ వసుధఁ గరీరంబు ◆ పత్రహీనంబైన
నది వసంతుని దోస ◆ మనఁగఁ దగునె ?
గూబ, దివాంధమై ◆ గొందిలో నణఁగిన
నది భాస్కరుని దోస ◆ మనఁగఁ దగునె ?
చాతక ముఖమున ◆ జలధార పడకున్న
నదియు మేఘుని దోస ◆ మనఁగఁ దగునె ?
మోదుగుం బూవున ◆ మోదంబు లేకున్న
నది గంధవహు దోస ◆ మనఁగఁ దగునె ?
గీ॥ సర్వ కుసుమంబులం గూడి ◆ సంభ్రమించి
గంధఫలిఁ జేరకున్నఁ బు ◆ ష్పంధయంబు,
ఎవని దోసంబుగా నది ◆ యెంచవలయు ?
బ్రహ్మ లిఖితంబుఁ దప్పింప ◆ వలనుపడునె ?.

గీ॥ రూపవంతుని యాలు, కు ◆ రూపురాలు;
రూపహీనుని భార్య సు ◆ రూపసదవ;
ఇరువురకుఁ జక్కఁదనమున్న ◆ సిరులునున్న;
చిత్రములు పద్మగర్భుని ◆ చేష్టితములు.

గీ॥ ఇతర కర్మఫలంబుల ◆ నెన్నియేని
నబ్జసంభవ! వి లిఖింపు ◆ మనుభవింతు;
విరసునకు మత్కవిత్వ ని ◆ వేదనంబు
వ్రాయకుము వ్రాయకుము నాదు ◆ ఫాలమునను.

— ◆ అఘటితఘటన ◆ —

గీ॥ తామ్రాధరంబున వల్లిక ◆ సంభవించుః
సంభవింపదు వల్లికన్ ◆ తామ్రాధరంబు;
అహాహా!! విపరీతముగ నిప్పు ◆ డంబుజాక్షి !
కనకలతయందుఁ గన్పట్టె ◆ తామ్రాద్రియుగము.
గీ॥ కమలములఁ గమలోత్పత్తి ◆ గలుగునొక్కొ ?

యుంచుఁ బ్రశ్నించు సతిఁ గాంచి ♦ యనియె నొకఁడు
"అతివ ! నీ ముఖాంభోజంబు ♦ నందు సతము
రాజిలుంగాదె యిందీవ ♦ రద్వయంబు".

—♦ అసంభవము ♦—

గీ॥ ఎలమి మృగతృష్ణ యను నదిన్ ♦ జలకమాడి,
గగన కుసుమంబుఁ దల మాని ♦ కముగఁ దాల్చి,
అహాహ !! శశశృంగ ధన్వియై ♦ యజుని గెల్వ
నదిగొ వచ్చుచున్నాఁడు వం ♦ ధ్యాసుతుండు.

—♦ ప్రవాసము ♦—

గీ॥ సంతతముఁ బ్రవాసంబు క ♦ ష్టంబయగును;
అందుఁ బర గేహవాస మ ♦ త్యన్తికకష్ట,
మల్పజన సేవయున్ గష్ట ♦ మంతకంటె;
నింక ధనహీనతా కష్ట ♦ మెట్టిదగునొ ?.

శా॥ ఆకించన్యము హెచ్చినన్, బరిచయం♦బత్యంతమైనన్ గడున్
శోకించున్ సతి గౌరవింపదెపుడున్;♦క్షోణీశు సేవింప నా
లోకింపన్ భయమొందెనే నలసుఁడౌ♦లోకంబునన్; గూప మం
డూకంబట్లు ప్రవాసహీనుఁ డయినన్♦మూర్ఖుండగున్ భూస్థలిన్.

గీ॥ ఎవఁడు పరదేశ సంచర ♦ ణేచ్ఛ లేక
నిజ వధూముఖా లోకన ♦ నిరతుఁ డగుచు
నెపుడు వ్యాపారహీనుఁడై ♦ యింటనుండు,
వాఁడు ధనహీనతా దుఃఖ ♦ భాజనుఁడగు.

—♦ సేవక నింద ♦—

శా॥ భక్షింపన్ బడబాగ్నిఁబోలు, శయనిం♦పన్ గుంభకర్ణుం డగున్,
వీక్షింపన్ విన గ్రుడ్డియున్, బధిరుఁడౌ,♦నేవేళఁ బర్వోత్త హా
ర్యక్షుంబౌ,నని నక్కఁ-యూఁ, బను లొన♦ర్పన్ ఖంజుఁడౌ, నేడ్వఁగా
దక్షుండౌ,ఁ బ్రభు విట్టి సేవకుని చే ♦ ధన్యుండు గాకుండునే ?.

గీ॥ నమ్రుఁడై యుండుఁ దొలుత నా ♦ న్నత్యమునకు,

—: క్షమ :—

గీ॥ కుటిలభావంబు హాలమున • కున్ ఖలునకు
సహజమగుఁ దన్ముఖాక్షేప • సహ్యానమునకు
క్షమయె తగియుండుఁజూవె, ని • స్సంశయముగ
రమ్యతర కీర్తి సాంద్ర! శ్రీ • రామచంద్ర!॥

గీ॥ అరయ నరునకు రూపంబె • యాభరణము
అట్టిరూపంబునకు గుణ • మాభరణము
అతుల సుగుణంబునకు జ్ఞాన • మాభరణము
అట్టిజ్ఞానంబునకు క్షమ • యాభరణము॥

—: క్షుధ (ఆఁకలి) :—

చం॥ నునువలిపంపు వల్వయు, వి • నూతనశయ్యయుఁ, గప్పురంపుఁ జం
దనము, మనోజ్ఞహాస్యము, మ • నంబును రంజిలఁజేయు కాంతయున్,
వినితలయూఁచు గైశయును • వీణయు, నాకటఁ దూలిపోవున,
వ్వనుఁ ఆఁకేఁటి కిన్నియును • మానెడు బిడ్యమునన్ రహించెడున్

గీ॥ ఉన్నవానికిఁ బెట్టువాఁ • డున్నవాఁడు
"అన్నమో రామచంద్రుఁడా" • యంచు నఱచి,
ఆఁకటం దూలిపోలెడు • యాచకునకుఁ
బట్టెడన్నముఁ బెట్టెడు • వాఁడులేఁడు॥

ఉ॥ గడ్డియుఁ జిక్కనన్ మెసఁగి • కమ్మని కూటిఁగుంపు పేడపై
బెడ్డలఁగొట్టి, లౌకికుల • విందని పేరిడి, యున్నవారికిన్
లడ్డుజిలేబి దూదిపెడ • లన్ ఫలపుష్ప రసాయనంబులన్
దొడ్డగఁబెట్టు నాజనుని • దూఁబఱఁజూచిన లచ్చియోర్చునే?॥

గీ॥ క్రోధముండినఁజాలు శ • త్రుత్వమేల?
బాధకు దురాశయే చాలు • వ్యాధియేల?
కడుపునిండినఁజాలు భో • గంబులేల?
ఆఁకలియె చాలు దుఃఖింప • నాధి యేల?

ఉ॥ నీకుఁగలట్టి సత్వమును • నీతియు నోరుపు భోగశాలియుం

దేకడఁ జూపరాదు, మది ♦ నెట్టి విచారము లేకయుండు, వా
హా! కడికూడు లేదనుచు ♦ నక్కట! యాచక! యుండనేల? పె
ల్లాఁకటఁ దూలి సోలునపు ♦ డాదట దైవ మొసంగకుండునే?

—: స్వభావము :—

ఉ॥ దిమ్మెడఁ బాసి మూర్ఖుఁడు శ్రుతిస్మృతి శాస్త్రములన్ బురాణకా
వ్యమ్ముల నాటకంబుల న ♦ హర్నిశమున్ బఠియించినంతనే
ఇమ్ముగ సత్స్వభావము వ ♦ హించునె? యారయ నుల్లిగడ్డ గం
ధమ్మును బచ్చకప్పురము ♦ నన్ విడనాడునె నైజవాసనన్.

గీ॥ మంచియున్ జెడ్డయు స్వభావ ♦ మాత్రముననె
సంఘటిల్లుఁబో చదువున ♦ సంఘటిలదు;
అత్తరువుఁ బూసినంతనె ♦ యక్కజముగ
మోదుగుంబూవు కెందమ్మిఁ ♦ బోలఁగలదె?

—: జీవిత సాఫల్యము :—

గీ॥ ఎవని వాక్యంబు రసవంత ♦ మెవని భార్య
సతియు సత్పుత్రవతియొ, నె ♦ జనుని లక్ష్మి
సంతతము దానవతియొ, నా ♦ జనుని జీవి
తంబు సార్థకమగు నందురి ♦ తత్వవిదులు.

—♦ పరోపకృతి ♦—

గీ॥ పరుల కుపకారముం జేయఁ ♦ బాలుపడని
వాని జీవితం బకట ని ♦ ష్ఫలము గాదె?
కసవు మెసఁగిన నేమయ్యెఁ ♦ బసర మహహ!
చర్మమాత్రాన నుపకృతి ♦ సలుపుచుండె.

గీ॥ కాయ ముపకారమునఁ గాదె ♦ ఘనత కెక్కు,
శ్రవణము రహించు హరికథా ♦ శ్రవణముననె,
కరము రాజిలుఁ గరము త్యా ♦ గంబువలన,
వట్టి గంధకుండలకంక ♦ ణంబు లేల?

హారి విధాన గదాన్వితుఁ ♦ డయి తనర్చు,
శివుని గతి విరూపాక్షుఁడై ♦ వెలుగుచుండు,
ముదిమిఁ గలవానిఁ బూజించి ♦ మ్రొక్కవలయు.

గీ॥ "జ్ఞానసంపదఁ గలిగిన ♦ జనుఁడవయ్యు
జీవితంబునఁ బుణ్యంబుఁ ♦ జేయవైతి"
వనుచుఁ గోపించి గద్దించి ♦ యముఁడు కాల
దండమునఁ దుల్లఁగొట్టెఁబో ♦ దంతములను.

గీ॥ శ్వాసకాస రోగాది సే ♦ నాసమూహ
ములఁ బురస్కరించి స్వతంత్ర ♦ ముగను వచ్చు
మరణ నృపునకు ధవళ చా ♦ మరముఁబోలు
ముదిమి యేటికిఁ? గాటికిం ♦ బోవుఁగాక.

—♦ సంసారము ♦—

గీ॥ సార మిసుమంత లేని సం ♦ సారమునను
సారవంతంబుగాఁ దోచు ♦ శ్వశుర గృహము;
హరుఁడు హిమపర్వతంబున, ♦ నంబుజాక్షుఁ
డంబునిధిఁ బండుకొను; హేతు ♦ వరయవలదె.

గీ॥ సారమిసుమంత లేని సం ♦ సారమునను
శిష్టజనుల స్నేహంబుఁ, గా ♦ శీనివాస,
మతుల గంగాజలస్నాన, ♦ మలిక నేత్రు
నర్చనయు, సారవంతంబు ♦ లందురు బుధులు.

మ॥ ఒకచోఁ బండిత బృందగోష్ఠి, మధుపా ♦ నోన్మత్త వాగ్వాద మిం
కొకచో, సానుల యాటపాట లొకచో, ♦ నో యోర నాక్రందనం
బొకచో వృద్ధవిరక్తి, కాముకుల మో ♦ హోద్రేక మింకొక్కచో
నకటా! సంసరణానురక్తి సుధయో ♦ హాలాహలజ్వాలయో.

—: కాలము :—

ఉ॥ ఉత్తమమైన స్థానమున ♦ నుండిన, దవ్వఁగనున్న, నెట్టి దు
ర్వృత్తియు లేకయున్నఁ, బృథి ♦ వింగల ప్రాణిచయంబు కాలమన్

మిత్తికిఁ జిక్కు; వారినిధి • మీనములున్ దివిఁ బక్షులున్ మహా
పత్తులఁ బొందుచున్న వొక • పట్టునఁ గీడొనరింప వేరికిన్.

ఉ॥ వేలకు మించినట్లు పృథి • విం బ్రజ సంచరియించు, నంతలో
నోలి గతించు, లెక్కకొక • దుండును, వెండి యనేకులుందురీ
లీలనహర్నిశాతు యుగ • శిన్ బ్రజఁబన్నిదమొడ్డుచున్ మహా
కాలుఁడు కాళితోడను జ • గత్ఫలకంబున జూదమాడెడున్.

చం॥ చిరముగ నున్నయట్లులరు • సృష్టికి నాథుఁడెవండెఱుంగ మ
స్థిరమగు నీజగద్విపుల • జీర్ణకుటీర విశీర్ణ సద్గుణా
కర నర రత్నరాశులను • కాలుఁడు దాచుచునున్నవాఁడు భీ
కరమగు నాన్యగహ్వరముఁ • గల్గిన మృత్యుసముద్గకంబునన్.

సీ॥ భానుకిరణంబులకుఁ బండఁ • బాఱు భూత
ఫలగణంబు, జగజ్జీర్ణ • వనమునుండి
ఎత్తుకొనిపోయి కాలంబు • తృప్తిఁదీఱ
భక్షణము సేయుచున్నది • వ్యాఘ్రిపటుల.

గీ॥ ఘుం ఘుమారావకృద్భ్రాంత • సంఘ మశక
ఘూర్వహోజాండఫల గణో • దుంబరంబుఁ
బతనశీలంబుఁ గాలంబు • మతినెఱుంగ
నలవియే యెట్టివారికి • నైన ననఘ.

గీ॥ అజుఁడుఁ గల్పాంతమున నాశ • మందుచుండు,
హరియు హరియింపఁబడుచుండు, • నభవుఁడైన
భవుఁడుఁ దుదకు నభావంబుఁ • బడయుచుండుఁ,
గాలమహిమంబు నెఱుఁగ శ • క్యంబె మనకు.

గీ॥ వార్ధిఁ బాషాణములుఁ దేలి • పడవలయ్యె,
నరుఁడు నరమాంస భుక్కులన్ • జంపె, యుద్ధ
కార్యభారంబు వహియించెఁ • గపిచయంబు,
కాల వక్రస్థితి గ్రహింపఁ • గలమె మనము.

యౌవనోద్రేక మ ♦ దాంధ్యంబునన్ నిండు
ప్రాయ మంతయుఁ ద్రుంగ ♦ ప్రాయమయ్యె
నాశ, మున్బరువిడ ♦ నాత్మ వెన్కకుఁబోవ
మధ్యకాలం బిట్లు ♦ వందగించె;
ధనబలంబులు క్షీణ ♦ దశ నొందె నను భీతి
వార్ధకంబున మేను ♦ వణఁకుచుండె;
గీ॥ మోహవశమున, మనసు సం ♦ దేహమునను
ఆర్యనిర్దిష్ట మార్గంబు ♦ నరయకుండె;
నదిగొ "ఆఁ" యని వదన గ ♦ హ్వరముఁదెఱచి
మ్రింగుటకు వేచియున్నది ♦ మృత్యువకట.
గీ॥ ఒకఁడు దుఃఖింపఁ జింతించి ♦ యూరకుంటి;
నొకఁడు సుఖియింప వీక్షించి ♦ యోర్వకుంటి;
సుఖమనఁగ నేమొ యెఱుఁగక, ♦ శోకనిహత
గాత్రమునఁ దల్లడిల్లితిఁ ♦ గట్టకడకు.
గీ॥ రోగములకును సంసార ♦ భోగములకు
జన్మమంతయు వెచ్చించి ♦ జనుఁడ నైతి;
భూరి చింతామణిం గాచ ♦ మూల్యమునకు
విక్రయించితి నవివేక ♦ మాక్రమింప.

—♦ గృహస్థాశ్రమము ♦—

సీ॥ ఆత్మీయసదనంబు ♦ సానందముగనున్న,
సుతులు విద్వన్నుత ♦ సుమతులైన,
సచ్ఛీల యైభార్య ♦ సాధుభాషిణియైన,
ఘనులయ్యు మిత్రులు ♦ ధనికులైనఁ,
బరకాంతయెడ మాత్ర ♦ భావంబుఁ గలిగినఁ,
దగురీతి నతిథి స ♦ త్కారమున్న,
శిష్టులు వినుతింప ♦ శివపూజనంబున్న,
మృష్టాన్నపాన సం ♦ తుష్టియున్న,

గీ॥ భటులు తనయాజ్ఞఁ బాలించు • వారలైన,
నీతిఁగలిగిన, సద్ధర్మ • నిష్ఠయున్న,
సత్యనిరతియు, సుజనసాం • గత్యమున్న,
నశ్రమంబగు నాగృహ • స్థాశ్రమంబు.

సీ॥ చీటికిమాటికి • శిశువు లేడ్చుచునున్నఁ,
గుఱియు వేళల గృహం • బుఱియుచున్న,
నంగణం బమిత పం • కావృతంబుగనున్న,
మత్కుణ భూయిష్ఠ • మంచమున్న,
సిగకుఁదోడుగ నింటఁ • బొగనిండుకొనియున్న,
భక్షింప నన్నంబు • రూక్షమైన,
దుశ్శీలయై భార్య • దుర్భాషిణియు నైనఁ,
బ్రభువు సంతతముఁ గో • పనుఁడునైన,

గీ॥ సతము శీతలజలమున • స్నానమున్న,
శత్రులకుఁదోడు ధనహీన • మిత్రులున్న,
దుష్టులంగూడి సుతుఁడతి • కష్టుఁడైన,
యముని మందిర మాగృహ • స్థాశ్రమంబు.

గీ॥ ధర్మసంపాదితార్థ మా • త్రమునఁ దృప్తి
నంది, తత్త్వ విజ్ఞానియై, • యతిథులందుఁ
బ్రియతముండయి, శాస్త్ర వి • వేకి యగుచు
సత్యము వచించు గేస్తు మో • క్షమునుబొందు.

ఉ॥ పాకనిమిత్త మాత్మ కుల • భామిని వస్తుచయంబు లేమికిన్,
వ్యాకులమొంది పుత్త్రికులఁ • బజ్జకుఁ బంపక యున్నఁ, దత్త్వ వి
ద్యాకలనన్ రహించు, గుణి • యై వినుతింగొను, స్వస్థలంబునన్
బ్రాకటకీర్తిఁబొందుఁ, బెర • వారల లోపము లెన్నుచుండు, లో
కైకవశీనుఁ డుత్తమ గృ • హస్థుఁడనంగఁ దనర్చు భూస్థలిన్.

—• ముదిమి •—

గీ॥ యమునిఁబలె దండధరుఁడయి • యలరుచుండు,

బ్రిదుకఁ గాక్షించి విడుచుఁ బో ♦ ప్రాణములను,
అధిక దుఃఖంబులొందుచు సౌ ♦ ఖ్యములఁ బడయు
సేవకుని మించు మూఢుండు ♦ సృష్టిఁ గలడె ?
గీ॥ వ్యాధితుఁడు, దరిద్రుఁడు, ప్ర ♦ వాసి, ఖలుడు,
రాజసేవకుఁ డీయేవు ♦ రీ జగాన
వ్యర్థజీవులు జీవచ్ఛ ♦ వంబులనుచు
వ్యాసుఁడు వచించెఁ బండితుల్ ♦ ప్రస్తుతింప.
గీ॥ పృథ్వి, సేవాశ్వవృత్తులన్ ♦ రెంటిలోన
శునకవృత్తియె స్వేచ్ఛకు ♦ ఘనత కెక్కె;
శీర్షమును వికరియించిన ♦ సేవకుండు
స్వేచ్ఛగఁ జరించు కుక్కకు ♦ నెందు సరియె ?

— ♦ వాగ్వర్ణనము ♦ —

గీ॥ ఎవఁడు సతతంబు వాక్చమ ♦ త్కృతినిఁ బరుల
హితుల, నహితుల, ఖలులఁ, బం ♦ డితులఁ, గవుల,
స్వాంతముల సమాకర్షింప ♦ శక్తిఁ బడయు
నతఁడె సభలందు భాషింప ♦ నర్హుఁ డగును.

— ♦ వాగ్మి ప్రశంస ♦ —

గీ॥ అల్ప శబ్ద మాత్రంబున ♦ నధిక మైన
యర్థము స్ఫురింప భాషించు ♦ నతఁడె వాగ్మి;
అధిక వచనంబు సారము ♦ త్యల్పముగను
వెడలఁబుచ్చెడు వాఁడె పో ♦ విప్రలాపి.

—: అసత్యవాది నింద :—

గీ॥ పురుషవరునకు నొకటి, పా ♦ మునకు రెండు,
అజునకున్ నాలు, గాఱు ష ♦ డాననునకు,
ననలునకు నేడు, పది రావ ♦ ణాసురునకు,

శేషునకు రెండువేలండ్రు ♦ జిహ్వ లహహ !!
ఖలున కెన్నియో లెక్కింప ♦ వలను పడునె ?

—: కృతఘ్న నింద :—

గీ॥ భోజనముఁ జేసి వచ్చిన ♦ భూసురునకు
భోజనముఁ బెట్టినట్టులఁ ♦ బుడమిఁగాక
సాగరంబున వర్షించు ♦ చందమునను
ఖలునకుఁ బ్రియంబొనర్చినఁ ♦ గలదె ఫలము?

గీ॥ అఖిలమృగములలో నేన ♦ యధముఁడనని
కుక్కురమ! యేటికూఱక ♦ కుందెదీవు?
ధరణి నధమాధముండు కృ ♦ తఘ్నుఁడుండ
నీకృతజ్ఞతకున్ గీర్తి ♦ నెగడకున్నె?

—: వైదిక ద్విజులు :—

శా॥ ప్రాతఃక్షాళిత లోచనుల్, కరతల ♦ ప్రాంచత్పవిత్రాంకురుల్,
భూతివ్రాత నివేశితోరు తిలకుల్, ♦ భూమీసురుల్, వైదికుల్
జాతంబున్ మరణంబు నాబ్దికము నే ♦ చాయన్ బ్రవర్తిల్లునో
జ్ఞాతవ్యంబనుచున్ జరించుదురు నా ♦ నాశ్రాద్ధ బద్ధాత్ములై.

—: స్త్రీ స్వభావ నింద :—

గీ॥ సరససాహిత్య మనునది ♦ సహజముగను
స్త్రీలకు లభించు నందురు ♦ శిష్టజనులు
పురుషవరు లెట్టివారయ్యు ♦ బుద్ధిఁగలిగి
శాస్త్రముఁ బఠించినంగాని ♦ సంఘటిలదు.

శా॥ స్వాతంత్ర్యంబు, సదావిదేశగమనో ♦ త్సాహంబు, యాత్రోత్సవా
సీతాసక్తియు, పుంశ్చలీసముదయ ♦ స్నేహంబు, వంధ్యాత్వమున్
యాతాయాతవినూత్నపూరుషదిదృ ♦ క్షాపాంగనృత్తంబు, ని
ర్హేతూద్భాసితమందహాసము, కుల ♦ స్త్రీ నాశనోత్పాతముల్

గీ॥ బాల భర్తృవియోగంబుఁ ♦ బడసెనేని
నెపుడు నిజగృహవ్యాపార ♦ హీనయేని

వార్థకా కంపితాంగుండు ♦ భర్తయేని
శీఘ్రకాలంబులోన న ♦ శింపకున్నె ?.

చం॥ సిరులకునేని, భోగములఁ ♦ జెందిసుఖించుట కేని, లేమికిన్
గొంకొంకలాడి కష్టములఁ గుందుట కేపియునారకంబునన్
బొరలుట కేని,ఁ బ్రత్యహముఁ♦బోరి గతించుట కేనియున్, భువిన్
బురుషునకున్ గులాంగనయె♦మూలముగా వచియింతుర్ పండితుల్.

గీ॥ చూచినంజాలుఁ జిత్తంబుఁ ♦ జూఱలాడుఁ
దాకినంజాలు విత్తంబు ♦ స్వీకరించు
సంగమించిన సత్వంబు ♦ సంగ్రహించు
నారి ప్రత్యక్షరాక్షసి ♦ నరులకౌర !.

గీ॥ మీసములు లేకయుండిన ♦ మిసిమి నేతు
పాలుగానెంచు, మీసముల్ ♦ బలిసెనేని
లవణజలయుక్తతక్రంబు ♦ లాగుఁదలఁచు
మీసములు తెల్లగానున్న ♦ సీసడించుఁ
గాంత యీరీతి భర్తను ♦ గారవించు.

—: కులవధూ వృత్తము :—

సీ॥ పడఁతి స్వగృహ బహి ♦ ర్భాగపాదన్యాస
మహిపఁణారోపణ ♦ మనుచునెంచి,
ఆత్మగేహముకంటె ♦ నన్యుల గేహమున్
ద్వీపాంతరంబని ♦ నిశ్చయించి,
తనపల్క బంగార ♦ మని లోకులెన్నంగఁ
గృపణు విత్తంబున ♦ కేనయఁజేసి,
ఆత్మనాధునికంటె ♦ నన్యుని నెమ్మోము
చవితిచందురునకు ♦ సమమొనర్చి,

గీ॥ చిత్తమున భర్తపదపద్మ ♦ సేవకంటెఁ
దీర్ఘయాత్రలు వ్రతములు♦ వ్యర్థములని

తలఁచి, ధర్మకథంబున ♦ మెలఁగునేని
నధిక యశమొందు దొడ్డ యి ♦ ల్లాలనంగ.

ఉ॥ ఎవ్వఁడు దోడునీడయయి ♦ యెవ్వఁడు విశ్వసనీయుఁ డాతఁడే
యెవ్వఁడె, వందుసంసరణ ♦ నిర్వృతిఁ గూర్చునతండె సత్సుతుం
డెవ్వఁడి జీవనంబు ఘటి♦యించునొ యయ్యదివిద్య, నెయ్యముం
దివ్యముఁదోపఁ బల్కెడు స♦తీమణియే కులకాంతనాఁదగున్.

సీ॥ ప్రేమముంగల్గి, కడునాగ ♦ రికతఁగలిగి,
చక్కఁదనమువ రతిఁగాంచి ♦ ధిక్కరించి,
వలచి వలపించి యనుకూల ♦ వతిగనుండు
భార్య, యభిజాత, లభియింప ♦ దార్యులార!.

—: అసతీ చరితము. :—

చం॥ పతిసరసుండు, మన్మథుని♦ప్రక్రియకున్ నిపుణుండు, చూడఁగన్
రతిపతిఁబోలువాఁడు, పర♦రామలఁ గూడనివాఁడు, వాక్చమ
త్కృతిఁగలవాఁడు, కల్మిఁ బరి♦కింపఁ గుబేరునిసాటివాఁడు, సం
తతిఁగలవాఁడు, భార్య సత♦తంబును గుందుట కేమి హేతువో?

—: భర్తకు భార్యకు సంవాదము :—

మ॥ "నెలతా! వంటకువేళయయ్యెనుగదే?" ♦ "నీతల్లియేవండుఁబో;"
"నెలకున్ వండఁగలేవె లంజ?" "వినుమా♦నీచెల్లెలే లంజయా;"
"ఇలువర్జించితొలంగు మావలకు" "నీ♦యిల్లేమి?" "హాబ్రహ్మ!న
న్నెలమింజంపుము," "మన్మనోహరు మనో♦భీష్టంబు సిద్ధించెడున్."

♦ అసతీ తత్త్వము ♦

చం॥ కలనయినన్ నిజంబుగ జ ♦ గంబఖిలంబును బ్రహ్మమంచు నేఁ
దలఁచెద; నన్యునింబతి వి ♦ ధంబునఁ జూతు, సఖీ! విభేదమున్
గలిగి చరింప, జార నిజ ♦ కాంతుల దేహము భిన్నమయ్యు వా
రలఁగలదొక్కయాత్మ యన♦ రాదే? జనుల్ నను దూఱనేటికిన్?

—: అసతీ విట సంవాదము :—

చం॥ "తెలుప! నపుంసకుండో భవ♦దీయ విభుండు?" రమింపఁజాలునే

శ్వరి" "రసహీనుఁడే?" "రసిక♦వర్యుఁడు" "రూపరిగాఁడా?"
"మన్మథున్
గా నతఁడెచ్చెఁజూవె" "యను♦కూలుఁడుగాఁడనియా"? మదేకత
త్పరుఁడు"; "విచారమేల?" "విట♦వర్యుఁడవయ్యెనెఱుంగఁజాలవే"

—: పుత్త్ర ప్రశంస :—

గీ॥ బలముచేఁగాని యెంతయుఁ ♦ బ్రజ్ఞఁగాని
ధనముచేఁగాని యెవ్వాఁడు ♦ తనకుటుంబ
భారము వహింపఁజాలునో ♦ వానివలన
జనని స్వతత్త్రివంతు రా ♦ లనఁగఁదనరు.

గీ॥ మృతుఁడు, మూర్ఖుఁ, డజాతుఁడన్ ♦ సుతులుగలరు
ముగ్గు రవ్వారిలోన సు ♦ పుత్త్రకుండు
రెండవ మహానుభావుఁడు ♦ పృథివియందు
జనని కాజన్మమున్ దుఃఖ ♦ మును ఘటించు.

గీ॥ ధార్మికుఁడు గాక మఱియు వి ♦ ద్వజ్జనుండుఁ
గాక యుండిన పుత్త్రుఁ డ ♦ క్కఱకురాడు;
గర్భిణియుఁగాక మఱియు దు ♦ గ్ధములనీక
యున్నగోవుతో నేమి ప్ర ♦ యోజనంబు?

—: మదన వర్ణనము :—

గీ॥ ఒండు రెండుగఁగావింప ♦ నోపు ధన్వి
లెందఱోగల రుర్విలో ♦ నిది నిజంబు,
రెండిటిని నేకముగఁజేయు ♦ క్రియకు నొక్క
మన్మథుండను వాఁడె స ♦ మర్థుఁడగును.

చం॥ హృదయతృణాలయంబున ర♦హించుచునుండగ మన్మథాగ్ని, కో
విదుఁడుఁ జరించుఁజూవె యవి♦వేకమునన్ దఱిఁదప్పివచ్చెనే;
నిది యనృతంబుగా దల సు♦రేంద్రుఁ డహల్యనుగూడి, సద్యశో
భ్యుదయముఁ గోల్పడెన్ రతుల♦కొప్పులతప్పులు లేరెయచ్చరల్?

—: విరహిజనోక్తి :—

చం॥ విదితముగాక యున్నె? సుమ ♦ వేణికఁ జూచి జటాటవీ వియ
న్నదియని యెంచితో? గళము ♦ నంగలకస్తురి కాలకూట మం
చుఁ దలఁచితో? శిరస్సుపయి ♦ శోభిలు పుష్పము చంద్రరేఖయం
చెద భ్రమియించితో? మెయివ♦హించిన యీఘనసారభూతి బూ
దిదయనుకొంటివో? మదన! ♦ డీకొన మేకొనె దీవియోగినిన్.

ఉ॥ నాదు వియోగరోగము మ ♦ నంబున నెంచక మారవైద్యుఁ డా
హ్లాదదమీ వసంత కుసు ♦ మాకరమంచు, ఘనంబు పూర్ణ చం
ద్రోదయమంచు నిచ్చె; విన ♦ వో సఖి! నీ మధురాధరామృతా
స్వాదనమే యమోఘము భ ♦ వద్విరహజ్వర తాప మారఁగన్.

మ॥ "తనుసాంగత్యసుఖంబుఁ గేవల మనో ♦ దాంపత్య మత్యుత్తమం
బన నొప్పున్ హృదయేశ! నేఁ జట నీ ♦ వచ్చోట వాసించినన్
మనచిత్తంబులు నైక్యమున్ గలయుచుం ♦ టంగాదె యీభర్తకున్
జననంబందిన మత్సుతుం గనిన నీ ♦ సారూప్య మొప్పారెడున్".

(అని యొక కాంత, దూరమందున్న తన ప్రియుని నుద్దేశించి పలుకుచున్నది.)

—♦ మేఘోక్తి ♦—

గీ॥ సంతతము నిన్నుఁ దలఁచుచు ♦ జలముకొఱకు
నాతురతఁ జూచెఁ జాతక ♦ పోతకంబు;
జలద! యొసఁగు మిప్పుడ; గాలి ♦ చెలఁగ నేనిఁ
జాతకం బేడ? నీ వేడ? ♦ సలిల మేడ?

గీ॥ చాతకముభంగి వాయెత్తి ♦ సంతతంబు
జీవనముఁ గోరి నిన్ను యా ♦ చింప జలద!
నెమలియును దానఁ జూవె; నీ ♦ స్నేహమునకు
శబ్దమాత్రంబునకు నేను ♦ సంతసింతు.

— ♦ సింహాన్యోక్తి ♦ —

కం॥ పందులు లేళ్లును మందలు
మందలుగాఁ బఱచు, మాటి ♦ మాటికి వెఱచున్
గొందక కుందక భీతిం
జెందక తోడ్పాటులేక ♦ సింహము మెలఁగున్.

గీ॥ సింహ మొక పుత్త్రునింగాంచి ♦ చింత లేక
నిద్రఁబోవుచు నున్నది ♦ భద్రముగను;
అమిత పుత్త్రులఁ గాంచియు ♦ నకట ఖరము
పాటువడుచున్న దతి భార ♦ వహనమునను.

గీ॥ పాపవశమున దుస్తర ♦ కూపమునను
సింహ మొక వేళఁ బడఁగాక ♦ చింతఁదక్క,
తతనఖరధారలన్, దాన ♦ ధారలొలుకు
మదగజ కపోలములఁ జీల్చ ♦ బెదరునొక్కొ?.

— ♦ గజాన్యోక్తి ♦ —

ఉ॥ దానముఁగోరి తుమ్మెదలు ♦ తారసిలంగ, మదాంధ బుద్ధిచే
నేనుఁగు కర్ణతాళముల ♦ నొంతయు దవ్వగఁ దోలుఁబో. యస
స్నానముగా, స్వగండయుగ ♦ మండనహాని ఘటిల్లుఁ;దమ్మి పూఁ
దేనెలఁ గ్రోలి తుమ్మెదలు ♦ దిమ్మరలేవె సరోవరంబులన్?.

ఉ॥ శైలసమీప నిర్ఝరుల ♦ స్నానముఁజేయుచు నీదులాడుచున్
గేళినిఁ దేలు మబ్జములఁ ♦ గేలనుద్రుంచి భుజించి నిక్కుచున్
నీలుగు మంతెకాని కరి ♦ ణీ కరలాలిత గండమత్తకం
డాలమ! మానుమీ మనము ♦ నన్ మృగరాజ రణాభిలాషమున్.

ఉ॥ కంధర తీవ్రపాశమునఁ ♦ గట్టువడెన్, జరణంబు శృంఖలా
బంధమునన్ గృశించె, సృణి ♦ పాతమునోర్చె శిరంబు, నీ దృఢ
స్కంధము వస్తుభారమున ♦ సన్నగిలెన్, వర దాన తృప్త వు
ష్పంధయ గంధ సింధురమ! ♦ పల్కవుగా మదమెట్లుహెచ్చెనో?.

గీ॥ తాపవశమున, నతినిమ్న • కూపమునను
తుండమును జాచి, లభియింప • కుండె సలిల
మనుచు లఘుభావమునఁ గుందఁ • జనదు గజమ!
తతసరోవరంబున నీదు • తనివి దీఱు.

చం॥ మదగజమా! వచింతు విను • మా! మదియించితివేని, నేరికిన్
బెదరనిదాన వేన్, నరళ • వృక్షములన్ విదళింపనేటి క
ల్లదె పరికింపుమా గిరిగు • హన్ నివసించుచు నుండు సింగపుం
గొదమను దాకినన్, వెడఁద • గోళ్లను బాపుఁ గపోల ఖర్జువున్.

— • మృగాన్యోక్తులు • —

గీ॥ వైభవోన్మత్త చిత్తుల • వదనములను
గోరి వీక్షింపకుండఁ గాం • తార సీమ
నల్ప దూర్వాంకురంబుల • కలరె దహాహా!
ఏణ రాజమా! ధన్యుండ • వీవ భువిని.

గీ॥ తృణఘటితపూరుషుండు ధ • రించినట్టి
తృణ శర శరాసనంబుల • రీతిఁ జూచి
సాధ్వసంబునఁ గలమ మం • జరులఁ బాసి
మృగకిశోరమ! యుఱక ప • ర్వెత్తనేల?.

చం॥ నరులకుఁ జాలదవ్వుని వ • నంబులఁ బాయక సంతతంబు, ని
ర్ఘరిణుల నీరుఁ ద్రావుచు, గు • జంబుల నీడల విశ్రమించుచున్
గరిక మెసంగి, యేరి కప • కార మొనర్పక సంచరించు నీ
హారిణములన్ వధింతు రహ • హా! జనులన్ దనియింప శక్యమే?.

చం॥ ఇరు దెసలందుఁ జూడ వల • యేర్పడె, వెన్కదవాగ్ని రేగెఁ, గు
ర్కురములు సన్నిధిం జెలఁగెఁ, • గ్రూరుఁడు వ్యాధుఁడు చాపమూని ముం
దఱ గుఱిఁ జూచుచుండెను, ప • దంబుల బాలకు లాశ్రయించిరా
హారిణి, స్వగర్భభార జని • తాలసయై పతిఁ జూచె నక్కటా!.

ఉ॥ నారి పుటుక్కునం దెగెఁ, ఘ • నంబగు చాపము ముక్కలయ్యె, నా
క్రూరుఁడు వ్యాఘ్రుఁడుం బఱచెఁ • గుక్కలతోడ, దవానలంబు చ

ల్లారఁగ వానయున్ గురిసె; ♦ నా కరుణాభరణుండు రాఘవుం
డారసి ప్రోచెనేనిఁ దర ♦ మా? యొకఁ డొక్కని సంహరింపఁగన్.

—♦ రాసభాన్యోక్తి ♦—

మ॥ ప్రతిభాశాలురు చూచె యాశ్రితులు భూ ♦ పాలుండు; వాలా
న్విత
ప్రతిజీవిన్ హరియించు; రాజతురగా ♦ వాసంబునందుండ కీ
గతి నొండించెదవోసి రాసభమ! ఘు ♦ గ్రాసంబు భక్షింపఁ జా
కిత కోర్వేటికి? వస్త్రభారవహన ♦ క్లేశంబు నీకేటికిన్?.

—♦ హంసాన్యోక్తులు ♦—

గీ॥ గళము సారించి దిక్కులఁ ♦ గలయఁ జూచి
గట్టిగాఁ గూయుచున్నది ♦ టిట్టిభంబు
మానముం గలదానవేన్ ♦ మౌనమొండె
అవసరణమొండె, శరణంబు ♦ హంస! వినుము.

మ॥ కలహంసంబు దినాంత వేళ, బకముల్ ♦ కారండముల్, కాకముల్
గల కాసారము, నధ్వగశ్రమ మణం♦గన్ జేరఁ, గాకాది ప
క్షులు వీక్షించి, హసించి, ఘూఁగదియ యం ♦ చున్ దుల్చెఁ
బక్షంబులన్
ఖలులన్ జేరిన నెట్టివారి కయినన్ ♦ గష్టంబు రాకుండునే?

—♦ భ్రమరాన్యోక్తులు ♦—

మ॥ అకటా! పద్మవనాంతరస్థ మధుపం ♦ బాభోరుహాస్యంద స
న్మకరందాసవ మాస్వదించి, యధికో ♦ న్మాదంబునన్ ఫుల్ల చం
పక గంధంబును ధిక్కరించి, విధిచేఁ ♦ బైదేశమందద్రిమ
ల్లిక శ్రేష్ఠంబనుచున్ దదాసవముఁ గ్రో ♦ లెన్ లోనశ్లాఘించుచున్.

చం॥ వలపులకున్ ధ్రువంబుగ న♦వంబు ప్రియంబుగ నుండునంచులోఁ
దలఁచి, కదంబ కాననము ♦ నన్ విహరించి, యశోక వాటికన్
మలసి; రసాలపుష్ప నవ ♦ మల్లికలందు రమించి, నేటికీ
వెలమిని తమ్మిఁ గూడెదవొ? ♦ యెంతటిదానవె గండుఁదుమ్మెదా?

—♦ కోకిలాన్యోక్తులు ♦—

గీ॥ కాకపిహితమీ చూతంబు ♦ కోకిలంబ!
మౌనముం బూనఁదగదు నా ♦ మాటవినుము,
పంచమ రవంబునం గూయు ♦ మించుకంత;
నిన్నెవండు గ్రహించునే? ♦ మిన్నకున్న.

గీ॥ పోలతులను విస్వసింపని ♦ పురుషవరుఁడు
ధూర్తుఁ డయ్యును వారి కం ♦ ధుండ యగును;
కాకి శిక్షింపఁగా నేర్పు ♦ గలదియయ్యుఁ
బరభృతస్త్రీల వంచింపఁ ♦ బడకయున్నె?॥

♦— చాతకాన్యోక్తులు ♦—

ఉ॥ చాతకపోతకంబ! హిత ♦ సంగతిఁ బల్కెద నాలకింపవో?
ద్యోతలమందు నంబుదము ♦ లోలి, గమించు ననేక భంగులన్;
స్రోతలమెల్ల సాగరము ♦ గాన్ జలధారలనీనుఁగొన్ని, ని
ర్ఘాతములన్ ద్యజించుగతి ♦ గర్జిలుచున్ వడిఁబోవుఁ గొన్ని, నీ
వేతరినేన్ ఘనాఘనము ♦ నే తిలకింపు మభీష్టిసిద్ధికిన్.

గీ॥ చాలకాలంబు బ్రిదుకుమో ♦ చాతకంబ!
మహిఁగల విహంగములనీవ ♦ మానివాదు;
ప్రాణములనైనఁ బాసెద ♦ వంతెగాని
ఘనునిఁ దక్క యాచింపవే ♦ జనునినైన.

—♦ శుకాన్యోక్తి ♦—

గీ॥ సకలఖగములు స్వేచ్ఛగ ♦ సంచరింపఁ
బాజరంబున బంధింపఁ ♦ బడితివీవు
కారణంబేమొ యూహింపఁ ♦ గలవె చిలుక?
తెలియకున్నె? నీమధురవా ♦ క్కుల ఫలంబు॥

♦— కాకాన్యోక్తి ♦—

గీ॥ ప్రాతరారంభవేళనా ♦ భాస్కరుండు
తమ్ముఁ దామిస్రపటలిగఁ ♦ దలఁచుననుచుఁ

గాకులము, కాకులమయంచు ♦ వ్యాకులమునఁ
గాకములు కూయుచున్నవి ♦ కరుణవోవ.

శా॥ కేకీన్, లోకులు, గాయకుల్ మిగుల శ్లా ♦ ఘింపంగ వీక్షించి, దిఙ్
గ్వ్యాకీర్ణంబగు తద్గళస్వనము స ♦ భ్యాసంబుగావింపఁగన్,
కాకారావముఁ జేసెదీవకట! కా ♦ కారావమేనాఁటి కేన్
గేకారావమనంగ నొప్పగునె? కా ♦ కీ! కేకి వెళ్లాదువే?.

— ♦ సముద్రాన్యోక్తులు ♦ —

గీ॥ భూరిరత్నంబులకుజన్మ ♦ భూమియయ్యు
నంబుధికి మదంబిసుమంత ♦ యైనలేదు,
కొన్నిముత్యంబులంగల్గి ♦ యున్నకతన
మదముచేఁ గన్నుగానదు ♦ మదజగంబు.

గీ॥ తగవుమాలి రత్నంబున ♦ ధఃకరించి
తృణముఘునమంచుఁ దలను ధ ♦ రించెదీవు;
తృణము రత్నంబునకుఁ దుల ♦ యేతలంప?
నోయిసాగరా! జడుఁడవే ♦ మో యెఱుంగ.

గీ॥ మారుతోల్లాసి తోల్లోల ♦ మండితాబ్ధి!
జలధరుని పోల్కిగర్జించి ♦ చెలఁగెదీవు
దప్పిచేఁ బాంథుఁ డొకఁడునీ ♦ తటమునందు
నడుగుచున్నాఁడు నడబావి ♦ యడరుచోటు.

శా॥ ఓయీ! సాగర! రాళ్లతోఁగలసి యొ ♦ న్నోరత్నముల్ పొల్చెడున్,
నీయందే నిదిరించుఁగా జలచరా ♦ నీకంబు త్రోశౌరి, నే
నీ, యజ్ఞానముఁ జూచి ఛీయని కడున్ ♦ నిందింపనాలేక, నే
నీ, యౌన్నత్యముఁజూచి నిన్ బొగడనా ♦ నిక్కంబుగన్ జెప్పుమా.

♦ అగస్త్యాన్యోక్తి ♦

సీ॥ ఆనాకవిభుభీతి ♦ మైనాకమాదిగాఁ
గల శైలముల్ గడ ♦ గడవడంకెఁ

గంధరబృందంబు ♦ గర్జనచ్ఛలమున
నాక్రందనముఁ జేసె ♦ నఖిలదిశలఁ
దనతండ్రికి ఘటిల్లు ♦ దశను విలోకించి
జడభావముం బొందెఁ ♦ జంద్రమసుఁడు
సురసార్వభౌముని ♦ భరియింపకుండఁ బ్రి
ధావించుచున్నదై ♦ రావతంబు

గీ॥ వార్ధికన్యాపరిష్వంగ ♦ వైభవమున
నిద్రితుండైన శౌరి యు ♦ న్నిద్రుఁడయ్యెఁ
గుంభసంభవ! కీడ్పాటు ♦ సంభవించు
వార్ధి విడువుము శుభములఁ ♦ బడసెదీవు.

—♦ నద్యన్యోక్తి ♦—

గీ॥ కతిపయదివసస్థాయి, నీ ♦ యతులజీవ
నప్రవాహంబు చిరమించు ♦ నమ్మితో? భ్ర
వత్తుటదుర్మపాతన ♦ పాతకంబు
శాశ్వతంబు స్రోతస్వినీ! ♦ విశ్వమునను.

—♦ తటాకాన్యోక్తి ♦—

గీ॥ ఓ తటాకంబ! యిపుడు నీ ♦ యుదకములను
యాచకులకిమ్ము, నీయీవి ♦ సార్థకమగుఁ
బృథివిపై ఘనాఘనము వ ♦ ర్షించెనేని
నెవఁడు యాచించు నీమనం ♦ బువులఁ జెపుమ,

చం॥ వినవో? తటాకమా! యినుని ♦ వేఁడిమికోడిన దానవేని, జీ
వనము నశించునేని, నన ♦ పాయముగన్ జలపక్షులాకసం
బున కెగయున్, శిలీముఖ స ♦ మూహము మావులఁ జేరు, నిన్నుఁ బా
సిన మసురుల్ త్యజింతుమను ♦ చేపలకున్ గతియేమి చెప్పుమా.

ఉ॥ సారసు ధోపమాన జల ♦ సంపదకున్ గడు నుల్లసిల్లు కా
సారమ! యిత్తఱిన్ బథిక ♦ సంచయదాహముఁ దీర్పఁ జాలవ్రా

దారుణ తాపకారణ ని ♦ దాఘము నిప్పుల నుప్పవేన్, భవ
న్నీరము లింకవో? చెపుమ ♦ నీవను డెట్టులు దప్పిఁ దీర్తువో?.

ఉ॥ వారిజ కైరవ ప్రకర ♦ వాసిత నిర్మల నీరమందు సం
చారముఁ జేయు హంస, బక ♦ సంచయముంగని సంతసించి కా
సారమ! నిన్నుఁ జేరితి, మొ ♦ సళ్లను లోఁగల దానవంచు లో
నారయకుంటి; నక్కటక ♦ టా!! కపటాత్ములఁ జేరవచ్చునే?.

—: కమలాన్యోక్తులు :—

గీ॥ కెరలి కూశ్మాండ కోశాత ♦ కీసుమాళి
పద్మ కైరవంబులఁ బోలి ♦ పవలు, రాత్రి,
వికసితము లైన యంతనే ♦ భృంగకులము
చేరి తత్కీర్తి గానంబుఁ ♦ జేయు నొక్కొ?

గీ॥ చంద్రుఁ డుదయించి నంతనే ♦ సర్వజనుల
కమిత సంతోష ముదయించు ♦ నంబురుహమ!
ఈవు సంకోచముం బొంద ♦ హేతు వేమొ?
చండకరుఁడు గాఁడని యూ ని ♦ జంబుఁ జెపుమ.

—: కూపాన్యోక్తి :—

గీ॥ సరస హృదయంబు గలదాన ♦ వరసి చూడ
గుణగణగ్రాహి వీరీతిఁ ♦ గూలఁ బడుదె?
అమిత నైచ్యంబుఁ బొందితి ♦ వనుచు నహహ!
కూపరాజమ! యింత సం ♦ తాపమేల?.

—: రత్నాన్యోక్తులు :—

గీ॥ నృపతి కోటీరముం బాసి ♦ పృథివి జారి
భూరజంబున బ్రింగి సొం ♦ పుందొలంగి
రతన మొక్కండు దుర్విధి ♦ కతన నకట!
జనులపాద విడంబనం ♦ బును సహించె.

మ॥ కరయుగ్మంబునఁబట్టి నిన్నదిమి, యా♦ఘ్రాణించి, చుంబించి,దు
ష్కరవాటస్ దిగమ్రింగ, వా తెఱచి నీ♦త్కారంబుఁగావించువా

వరముంగాంచి, హసించెదేల? భవ ద♦ంతస్సార మేపాటిదో
పరికింపన్ విభజింపకుండ విడిచెన్ ♦ భావింపుమా రత్నమా!

—: శంఖాన్యోక్తి :—

ఉ॥ అక్కటా! లక్ష్మికిన్ జనకుఁ ♦ డైనను గాంచిన యట్టి సాగరం
బెక్కడ? మల్లెబోలు తను ♦ వెక్కడ? విష్ణుకరంబు నాస్థలం
బెక్కడ? నీచవక్త్రముల ♦ నివ్విధిఁ జిక్కితి దిక్కులేక నే
నెక్కడ?యంచు శంఖ మతి♦హీనముగన్ విలపించె మ్రోగుచున్.

—: సామాన్య వృక్షాన్యోక్తులు :—

గీ॥ మండు వేసవి చనుదేర ♦ మార్గమునను
ఒండు వృక్షంబు మాత్రము ♦ యున్నదకట!
అధిక పథికులు తన నీడ ♦ నాశ్రయించి
రనుచు నామ్రాకు పరితాప ♦ మపనయించె.

సీ॥ ద్విజకోటి సేవింపఁ ♦ దేజరిల్లితి వంచుఁ
బాంధుల కాధార ♦ వసతి వనుచు
వృక్షంబులను నిన్ను ♦ వినుతింతు రంచు, స్ని
గ్ధచ్ఛాయలంగల ♦ దాన వనుచుఁ
జూచి యానందింప ♦ సొంపుఁగాంచితి వంచుఁ
వరగుణంబుల కునికి ♦ పట్టువనుచు
మోదమూరగ వీచి ♦ సేదఁదేర్చెద వంచు
ఫలములచే క్షుత్తుఁ ♦ బాపు దనుచు

గీ॥ నో మహావృక్షరాజమా! ♦ యుష్మదీయ
పాదముల నాశ్రయింపంగ ♦ వచ్చి, భయద
కోటర ద్విజిహ్వానేక ♦ ఘాటి కకట!
పఱచితిమి చాల దవ్వుగ ♦ వెఱచి మేము.

గీ॥ అశని, యనలంబు, హిమము, ఝం ♦ ఝానిలంబు
నెంతకాలంబు దనుక ని ♦ న్నెనయ కుండు

సంతవఱక నీ యుపకార ♦ మవని రుహామ!
ఆపయిం జూడ మాకు నీ ♦ యాస గలదె?.

—: కల్పవృక్షా నోక్తులు :—

గీ॥ కాలనియతినిఁ గల్ప వృ ♦ క్షంబు, నన్య
వృక్షములఁ బోలి ఫలముల ♦ నిచ్చునేని
వనమునం గల భూరుహం ♦ బునకుఁ దనకు
నెవ్విధిన్ భేదముండు? నూ ♦ హింప వలదె?.

చం॥ జననము క్షీరసాగరము, ♦ చక్కనియాలికిఁ గమ్మతావికిన్
ఖనివని వేల్పులందురు జ ♦ గద్విదితంబుగ; వాసభూమి, నం
దనవన, మోసికల్పకమ! ♦ తథ్యముఁబల్కెద లోపముం న్నె నీ
ఘనతకు? నర్థియోగ్యతన ♦ గాంచు వివేకము మాత్రి ముండు నేన్.

—♦ చందనానోక్తులు ♦—

మ॥ పులులన్ గాంచిన కానఁబుట్టి, వికట♦స్ఫూర్జత్ఫణా భీషణం
బుల సర్పంబులఁ బెట్టుకొంటి వతు లా♦మోదంబుఁ గాపాడఁగన్;
ఫలపుష్పంబు లదృష్టహేతువున సం♦ప్రాప్తించుఁ బో, యవ్వ డ
న్యులు రాకుండగ నెట్టికాపుగడ, లో♦నూహింతువో? చందనా!.

చం॥ ఫలములు పుష్పముల్ గలిగి♦వర్ధిల కుండ సృజించెఁగాదె నిన్
జలజభవుండు? వానిమతి♦జాడ్యము లోకు లెఱుంగరొక్కొ? య
న్యులు భవదీయ సౌరభము♦బొంది సుఖింపరె? దాననీకు స
త్ఫలము లభింపకున్నె? యిల♦ధన్యతఁ గాంచదె నీదు జన్మమున్?.

—♦ అశోకానోక్తి ♦—

గీ॥ ఇరుపురముఁ జూడ రాగుల ♦ మురుశిలీము
ఖాప్త వైభవం బిరుపురి ♦ యందుఁ గలదు
అతివ పదహతి యిరుపుర ♦ నలరఁజేయు;
నాకు నీకంటె శోకమ ♦ శోక! హెచ్చు.

(ఇట్లోక వియోగి)

—♦ మాలత్యన్యోక్తి ♦—

గీ॥ మాలతీ! షట్పదంబు తుం ♦ బీ లతాంతే
చుంబనంబునఁ గడుఁ జొక్కి ♦ సోలెననుచు
వగచెదో? చతుష్పాదంబు ♦ పశువె యైన
నేమి కావలె షట్పదం ♦ బెఱుఁగ వాఁకొ ?.

—♦ సహకారాన్యోక్తి ♦—

ఉ॥ సార రసాలవృక్షమ! ని♦జంబుగ నీ ఫలపుష్పజాత స
త్సౌరభ మాధురియున్ మలయ♦జంబును మించును, కప్పురంబుఁ గ
స్తూరిని మీఱు, నైన నొక♦దోసము వాటిలె నీకు, గౌర వా
గౌరవదృష్టి లేను పిక♦కాక కదంబ సమాగమంబునన్.

—♦ న్యగ్రోధాన్యోక్తి ♦— (న్యగ్రోధము=మఱ్ఱిచెట్టు)

మ॥ అకటా! సద్ద్విజసేవలం బడసి, య♦త్యౌన్నత్యముం బొందితే
లికవై మ్రాకులకైనఁ బొంతఁగల ప♦ల్లీజాత కూశ్మాండ వ
ల్లిక నీపండ్లకు నవ్వుచున్నయది, యీ♦లీలం బ్రశంసించు కై
తక లోపంబని లోఁ దలంపకుము, క్రో♦ధంబేల? న్యగ్రోధమా.

—♦ శాల్మల్యన్యోక్తి ♦— (శాల్మలి=బూరుగు)

సీ॥ పరికింప సొంపారు ♦ పద్మవనంబును
నాశచే నేతెంచు ♦ హంసములను,
కమ్మతావుల నీనఁ ♦ గల పూవులను భ్రాంతి
ఝుమ్మఝుమ్మని వచ్చు ♦ తుమ్మెదలను
మధురఫలస్యంద ♦ మధుపూరముం గ్రోలఁ
బిరువుపర్వునవచ్చు ♦ పాంథజనుల,
మాంసరాశిగ నెంచి ♦ మానసంబునఁ బొంగి,
మెలమిఁ జేరెడు కాక ♦ గృధ్రములను,
గీ॥ ధరణి, నిస్సార మిథ్యోన్న ♦ తమునఁ గ్రాలు
శాల్మలి కుజంబ! సుమరాగ ♦ సంచయమునఁ

బ్రతిదినంబును వంచింపఁ ♦ బాడియగునె ?
ఇట్టులెన్నాళ్ళు! వంచింప ♦ నెంచితో కో ?

—♦ నింబాన్యోక్తి ♦— (నింబ=వేఁప)

గీ॥ పరశువుం బూని నఱకిన ♦ వానికైనఁ
దేనియ, ఘృతంబుఁ బూసిన ♦ వానికైన
గంధమాల్యాదుల భజించు ♦ ఘనునకైనఁ
గటువుగనె యుండు నింబ వృ ♦ క్షంబు లకట !

—♦ బబ్బూలాన్యోక్తి ♦— (బబ్బూలము=తుమ్మ)

సీ॥ ఏరైన నీయండఁ ♦ జేరకుండఁగ ఘోర
కంటకంబులఁ బెట్టు ♦ కొంటి వీవు
పథిక శ్రమంబును ♦ బాపఁజాలుదువన్న
నిలువ నీడయులేక ♦ పోలిచె దీవు
వరపుష్పములనైనఁ ♦ బడయువచ్చునో యన్న
దావిలేని సుమాళిఁ ♦ దాల్చితీవు
కడుపునిండఁగఁబండ్లఁ ♦ గైకొనం దగునన్నఁ
గడువ్యర్థ ఫలములఁ ♦ గంటివీవు

గీ॥ అహహా ! బబ్బూల ! నీజన్మ ♦ మట్టులుండె
నితర వృక్షంబులకు ఫలంబు ♦ లేరికైనఁ
జిక్కకుండఁగఁ గాపాడఁ ♦ జెలఁగెదీవు
నిను సృజించిన బ్రహ్మనే ♦ మనఁగవచ్చు ?

—♦ ఇక్ష్వన్యోక్తి ♦— (చెఱకు)

చం॥ కఱకఱఁదుంచి దంచిన, వి♦కారముఁబొందిన, వంకఁబోయినన్
విఱిగిన, గానుగం జొనిపి♦పిండిన, వండిన, నైజ మాధుకీ
గరిమఁ ద్యజింపకుండ నుప ♦ కార మొనర్పఁగఁ బుట్టినట్టి యా
చెఱకు మరుస్థలంబున న ♦ శించిన నయ్యది దేనిదోసమో ?

—♦ కంటకారికాన్యోక్తి ♦— (కంటకారిక=వాకుడుచెట్టు)

కం॥ విమల ఫల పుష్ప భూషిత ♦ వృక్షములకుఁ
గంటకంబులు దగియుండుఁ ♦ గాపుగడకుఁ
దలఁప రసగంధములు లేని ♦ దానవీవు
కంటకారిక! నీకేల ♦ కంటకములు.

—♦ ధుత్తూరాన్యోక్తి ♦— (ఉమ్మెత్త)

శా॥ రాజస్థానము శూలినీకొసఁగె బో, ♦ రంజించెదో వారిధిన్?
రాజీవంబుల నేచెదో? కుముదముల్ ♦ రాజోపలానీకముల్
రాజిల్లంగలవ్రా? తమంబణఁచెదో? ♦ రామాస్య సామ్యంబుచే
నోజస్సున్ బ్రకటింతువే మొ? చెపుమా♦యున్మత్త పుష్పాధమా!

—♦ ఈశ్వరాన్యోక్తి ♦—

సీ॥ వర గజాశ్వములకు ♦ వైభవం బణఁగునో?
వృషవాహనంబున ♦ వెడలెదీవు
బంగారమున కెట్టి ♦ భంగంబు గలుగునో?
చిలువులన్ దొడవులఁ ♦ జేసితీవు
లోకబాంధవునకు ♦ లోటు వాటిల్లునో?
తలను దోషాకరుం ♦ దాల్చితీవు
వలిపంపు వలువల ♦ విలువ క్షీణించునో?
దిసమొలవాఁడవై ♦ తిరిగెదీవు
గీ॥ ప్రమదవనముల కెట్టి లో ♦ పంబువచ్చుఁ?
బ్రేత వనసీమలన్ సంచ ♦ రించెదీవు
భవదవ గుణంబుల గణింప ♦ వచ్చునొక్కొ?
ఏమనందగు? నీవు వి ♦ శ్వేశ్వరుఁడవు.

సీ॥ పంచాననుఁడనంచు ♦ భావించి గర్వించి
బ్రహ్మశీర్షముఁద్రుంచు ♦ పాపివైన,
మత్త చిత్తుండవై ♦ మాతల వలపించి
సంగమించినయట్టి ♦ జడుఁడవైనఁ,

బ్రీతిమై సతతంబు ♦ భూతసంతతిఁగూడి
కాటిలో నివసించు ♦ మేటివైన
ప్రజలను సృజియించి ♦ భరియింపఁజాలక
వడిసంహరించిన ♦ వాఁడవైన
గీ॥ నవగుణంబు లెన్నని నీ ♦ యందునున్న?
నెవని నతిభక్తి సేవింతు? ♦ నెవఁడుదిక్కు?
ఏమిచేయుదు? నాదుఃఖ ♦ మెవఁడు వినును?
లోకముల కేలికవునీవు ♦ లోకనాథ!.

సంకీర్ణా న్యోక్తులు

గీ॥ అఖిలభువనంబుల భరించు ♦ నంబుజాక్షు
లీలఁగ వహించు గరుడుండు ♦ క్లేశమొంది
విశ్రమముఁ గోరెనేని నే ♦ వ్యక్తమైన
నోపఁజాలునె భరియింప ♦ నుర్వి నుంగు.
గీ॥ ఓయి ఫణిరాజ! యాలింపు ♦ మొక్కమాట
వసుధ భరియింపఁ జాలిన ♦ వాఁడవీవ
వక్త్రమును వక్రముగఁద్రిప్ప ♦ వలను పడదు
ఈవు దుఃఖింప సుఖియింతు ♦ రెల్లజనులు.
చం॥ సలిలమ! సర్వదేహులకు ♦ శైత్యము నీవలనన్ లభించు, ని
ర్మలముగనుండు వక్కతన ♦ మైలనశించు స్పృశించినంత, జీ
వులకిల జీవనంబవనఁ ♦ బోలుఁనిజంబుగ; నైన; నున్నతిన్
నిలువక పాఱుచుందువతి ♦ నీచపథంబున కేమిచెప్పుదున్.
సీ॥ క్ష్మామేఖలంబోలు ♦ గంభీర కలశాబ్ధి
కడుపార నేకన్నెఁ ♦ గన్నతండ్రి,
ఫాలనేత్రుని శిరో ♦ భాగస్థ వ్రజంబు
తుషినాంశువే చాన ♦ తోడఁబుట్టు,

పదునాల్గు జగములఁ • బాలించు విన్నాణి
వైకుంఠుఁ డేసతీ • ప్రాణవిభుఁడు;
తేఁటిబోటుల యాట • పాటల నేపారు
వనజ మే వనజాక్షి • కునికిపట్టు,

గీ॥ లలిత కలవాణి, వాణి, య • న్నలువరాణి
పలతాంగికిఁ గోడలై • యొసఁగుచుండు,
నమ్మహాలక్ష్మి, ప్రకృతిచే • నబల యగుటఁ
జపలయై దుష్టులం జేరు • సంతతంబు.

కం॥ కుంభస్తనశ్రీమద జృంభిత
రంభాసంభోగ సుఖము • గ్రహియింపఁ దగున్
జంభారికిః ఘటచేటీ
సంభోగ విటుం డెఱుంగఁ • జాలునె పుడమిన్.

చం॥ మణులు శిఖాకలాపముల • మాడ్కి వెలుంగ, శరీరమున్ బ్రతీ
క్షణముఁ దృజింతు, జీవనము • గాడుపు, వాసము భూబిలంబు, వీ
క్షణమః శుభ్రంబు, వక్త్రముః • పంబు ద్విజిహ్వలఁ గ్రుక్కుచుండు, నో
ఫణివర! నీదుచర్య యతి • వక్రముగన్ గనుపట్టు నక్కటా!

గీ॥ అరయన్ విషభార స • హస్రమునను
అహివిభుండు గర్వింపఁ డా • వంత యైనః
బిందు మాత్ర విషంబున • వృశ్చికంబు
కంటకం బూర్ధ్వ గతిఁబూను • గర్వమునను.

గీ॥ దివ్యమగుచూతరసమును • తృప్తిదీఱఁ
దాగు పరభృతంబునకు గ • ర్వంబు లేదుః
కప్ప, కర్దమజలపాన • కారణమున
రటరటధ్వనిఁ, జేయు ది • క్తటములదర.

ఉ॥ మేనసువర్ణమున్ మొలకు • మేఖలయున్ జెలువారమక్కునన్
మానికమున్ ఘటించి మణి • మాలలఁ గంఠమునందమర్చి న

న్నానముఁజేసి కాకిఁ బలు ♦ మారులఁజూచిన రాజహంసమా
నే? నవచూతపల్లవము ♦ లిచ్చినఁగోకిలమై రహించునే?

ఉ॥ డాలెనఁగంగఁ గృత్రిమస ♦ టాపటలంబునమర్చి, సింగపుం
బోలికఁగూర్చి, సింహపద ♦ మున్ శునకంబునకిచ్చినంత, గ
గ్గోలొనరించి మత్తగజ ♦ కుంభవిపాటనపాటవంబునన్
గ్రాలునొకో? యెంగిలాకులను ♦ గాంచిపయింబడి నాకకుండునో?

ఉ॥ తేలుచునీఁదుచున్ హ్రదము ♦ తీరముఃసంగలనీటఁదుళ్లుచున్
జాలరి హస్తమందుఁగల ♦ జాలమునంబడియుండి, యెట్టులో
వేలకుజాలు మీనమును ♦ నెవ్వడి నొక్కబకంబు మ్రింగెః నే
లీలలనైన యత్నము ఫ ♦ లించునె? దైవము కంటగించినన్

గీ॥ అపకృతికిఁబూనుకొనువాని ♦ కుపకరించు
ఘనునిజన్మంబు సార్థకం ♦ బనుచునెంచి
తాల ఉవ్విన యామూఢ ♦ బాలకులకు
మధురఫలముల నొసఁగితో ♦ తమ్మ్రరుహాంబ!

ఆ॥ వె ఉల్లిచేయుమేలు ♦ తల్లిచేయుదనంగఁ
దనరు నుల్లితనదు ♦ తావి వలన
నింద్యమైనయట్లు ♦ నిఖిలపదార్థంబు
లొక్కదోషమునకుఁ ♦ దక్కువగను.

చం॥ మృతునిప్రయోజనంబు ఘటి♦యిల్లునె? లోభికిఁద్యాగముండునే?
పతినెడఁబాసి జార వల ♦ వంతకుఁ జిక్కునె? యెన్నఁడైన దు
ర్మతి కపటంబుఁబాసి వర ♦ మైత్రికిఁ జొక్కునె? సర్పమొప్పునన్
క్షితిని మెలంగునే? యజుని ♦ సృష్టిఁగనుంగొనుఁడింతయేటికిన్.

గీ॥ వసుధఁగలయట్టి యుత్తమ ♦ వనితనైన
విశ్వసించిన పురుషుండు ♦ వెంగలీఁడు!
రాజు వలచినయట్టికై ♦ రవణియొకట!
మధుపబృందసంభోగము ♦ బాయకుంటె.

గీ॥ అజ్ఞతనో, లేక యధిక రా ♦ గాతిశయము
వలననో? రాజు గాజునౌ ♦ దల ధరించి
నంత నయ్యదిమాణిక్య ♦ మనఁగఁదగునె?
విదితమగు రత్న శాస్త్ర వి ♦ వేకమునను.

గీ॥ షంకమనుశంక, సింహాంక ♦ మింకునట్లు
పామరులు త్రోసిపుచ్చిన ♦ వగవఁదగునె?
నీదునుపయోగము గ్రహించు ♦ నృపులులేరె?
ఓసి మృగమదమా! దుఃఖ ♦ మోర్చుకొనుము.

—❀ మిశ్రప్రకరణము ❀—

గీ॥ పరుని ముఖమ్మున వెడలిన ♦ పరుషవాక్య
మాప్తుఁడు వచించెనేన్ బరి ♦ హాస మగును;
అన్యకాష్ఠంబునం బుట్టి ♦ నట్టి ధూమ
మగరున జనించెనేన్ ధూప ♦ మనఁగఁ బరఁగు.

గీ॥ సిరుల నిమ్మని నిన్ను యా ♦ చింపలేదు
గృహమునుండి యావంతయు ♦ నీయవలదు
పలుకుతోడ్పాటువలన లే ♦ వడియుఁ గలదె?
ఓయి యుద్యోగి! యుపకృతి ♦ కోపలేవా?.

గీ॥ స్వస్థలంబును బాయని ♦ వఱకు నీకు
వరుణ భాస్కరు లిరువురుం ♦ బ్రాణసఖులు
స్వస్థలముఁ బాసినంతనె ♦ జలరుహాంబ!
వార లిరువురు నీకెట్లు ♦ వైరులైరి?.

గీ॥ వనమును దహించు వేళను ♦ వహ్నికతుల
గతులఁ దోడైనయట్టి యా ♦ గాలిదయ్య
మింటి దివ్వె నేటికి నశి ♦ యింపఁజేసె?
సౌహృదము దుర్బలుని యందు ♦ సంఘటిలునె?

ఉ॥ పోలుపరాని సంపదలఁ ♦ బొంది భుజించెడు శక్తి, యుత్తమ
స్త్రీలనుఁ గూడి వారల ర ♦ తిన్ దనియింపఁగఁ జేయుశక్తి, యే
వేళ ధనంబుఁదెచ్చి నిరు ♦ పేద కొసంగెడు దానశక్తి, యు
ద్వేల తపఃఫలంబున ల ♦ భించెడు, నల్పముగన్ లభించునే?

కం॥ అనుచితకర్మ మొనర్చిన,
ధనికులతో బలులతోడఁ ♦ దగని విరోధం
బున కొగ్గిన, గాంతల న
మ్మిన నిక్కంబుగ నకాల ♦ మృత్యువు వచ్చున్.

గీ॥ జాఁగయగు భార్యతోఁ గాపు ♦ రంబు తగదు
హీనుఁ డగువాని స్నేహంబు ♦ నెన్నఁదగదు
చెలఁగి మాఱాడు భృత్యుని ♦ నిలుపఁ దగదు
సర్పము మెలఁగు నింట వా ♦ సంబు దగదు.

గీ॥ న్యాయమార్గంబు విడువని ♦ యార్యవరుని
సన్నిధిం జేరి తోడ్పడు ♦ జంతువులును,
న్యాయమార్గంబుఁ బాసిన ♦ యల్పమతిని
నాదరింపక విడచుఁబో ♦ సోదరుండు.

కం॥ సమధికమగు నెయ్యము, వి
య్యముఁ, గయ్యము, మంతనంబు ♦ నాటయు, సంభో
గము, సద్విద్యాభ్యాసము
సములకు శోభిల్లునండ్రు ♦ సరసకవీంద్రుల్.

గీ॥ బాంధవులుఁ, బ్రేమ దైవారఁ ♦ బ్రాణసఖులు,
విద్యయును, గౌరవము, లేని ♦ విషయమునను,
ఒక్క క్షణమైన నిలువకు ♦ మోయి సఖుఁడ
నిలిచినన్ హాని యందురు ♦ నిపుణమతులు.

గీ॥ మూర్ఖుఁడగు శిష్యునకుఁ జేయు ♦ బోధనమున
దుష్టయగు భార్యను భరించు ♦ కష్టమునను

ఉద్ధతుల శత్రువుల సంపద ♦ యోగమునను
దుఃఖభాజనుండగుఁ బండి ♦ తుండునైన,

గీ॥ గణకులం దిట్టుఁ బోనున్న ♦ కలిమివాఁడు
ఉఱక వైద్యులఁ దిట్టుఁ జా ♦ నున్న రోగి
సంపదయు నాయువుంబోవు ♦ సమయమునను
బ్రాహ్మణ ద్వేషముంబూనుఁ ♦ బార్థివుండు.

గీ॥ ఆత్మఁ బుట్టినబుద్ధి సౌ ♦ ఖ్యఫలసిద్ధి
మఱియు సద్గురు బుద్ధి సం ♦ పత్సమృద్ధి
పరులు బోధించు బుద్ధి యా ♦ పత్ప్రసిద్ధి
ప్రమదలకుఁ బుట్టు దుర్బుద్ధి ♦ ప్రళయవృద్ధి.

గీ॥ తనకు ననుకూలుఁ డగు సుహృ ♦ ద్వరునితోడఁ
దనకు ననుకూలవతియైన ♦ తరుణితోడ
వినయ విశ్వాసములఁ గొల్చు ♦ భృత్యుతోడ
నతుల గుణభూషితుండగు ♦ నధిపు తోడ
జనుఁడు తనకష్టములఁ దెల్పి ♦ సౌఖ్యమొందు.

గీ॥ అన్వయాగత భూరి వి ♦ ద్యాధనంబు
నన్వయాగతైశ్వర్యంబు ♦ నలరఁగాఁ గ్రాలు
పండితాఖండలునకును ♦ ప్రభువునకును
స్వాంతమున నైన లేదు గ ♦ ర్వాతిశయము.

గీ॥ శకునమును, ధర్మమును, జ్యోతి ♦ షమును, వైద్య
మర్మములను, ప్రాయశ్చిత్త ♦ కర్మ విధుల
శాస్త్ర విజ్ఞానహీనుఁడై ♦ జనుఁడు పలికె
నేని, బ్రహ్మఘాతుకుఁ డండ్రు ♦ వాని బుధులు.

గీ॥ మక్షికా మూషికంబులు, ♦ మశకములును,
గణికయున్, యాచకుండును, ♦ గ్రామణియును,
గణకుఁడున్, వీర లేడ్వురుం ♦ గరుణఁ బాసి,
పరుల భక్షించు వారలై ♦ బ్రదుకుచుండ్రు.

గీ॥ శాంతగుణ భూషితుండగు ♦ జననియందు
గౌరవం బుండ నేరదు ♦ ఖలునిఁబోలి;
పాముఁ బూజించువార లీ ♦ వసుధఁ గలరు
కరిని, గరుడునిఁ బూజించు ♦ ఘనులు గలరె ?

గీ॥ అఖిల విద్యలఁ గఱచిన ♦ యవని సురులు,
సమర జయలక్ష్మిఁ బెండ్లాడు ♦ క్షత్రియులును,
జనులు వినుతించు నీవి చే ♦ సంపదలును,
ధరణి రాజిల్లు నందురు ♦ తత్త్వవిదులు.

గీ॥ ప్రతిదినంబును బోవలె ♦ రాజసభకు;
వ్యర్థమయ్యును తఱితప్పి ♦ వచ్చెనేని
రాజ పరివార పరిచయ ♦ ప్రాప్తిఫలనఁ
దన యనర్థంబుఁ దొలఁగింప ♦ ననువుపడును.

గీ॥ జవ్వనంబున నెవ్వాఁడు ♦ శాంతమూను
వాని శాంతచిత్తుం డన ♦ వచ్చుఁ గాక
ధాతువులు క్షీణదశ నొందు ♦ తఱుణమందుఁ
గడకు నెవ్వఁడు శాంతుండు ♦ గాకయుండు.

గీ॥ తండ్రి ఋణకర్త యైన శా ♦ త్రవునిఁ బోలు
జనని వ్యభిచారిణియు నైన ♦ శత్రువగును
రూపవతియైన భార్య శ ♦ త్రువుని మించుఁ
బుత్త్రకుఁడు శాత్రవుండగు ♦ మూర్ఖుఁడైన.

గీ॥ వాక్కు పరుషంబుగా నున్న ♦ ధిక్కరింత్రు
మధురవాక్కులఁ బలికిన ♦ మనుజులెల్లఁ
దనకు ననుకూల మిత్రులై ♦ తనరుచుంద్రు
కాకిఁ గోకిలం గనుఁడు తా ♦ ర్కాణమునకు.

గీ॥ గృహిణి లేకున్న గేస్తున ♦ కేల గృహము ?
పుత్త్రసంతతి లేని క ♦ ళత్ర మేల ?

వినయ విశ్వాసములు లేని ♦ తనుజుఁడేల?
జాతకములేని జ్యోతిష ♦ చర్చయేల?.

గీ॥ దోర్బలునిపొంత కేగఁడు ♦ దుర్జనుండు
దుర్బలుని పెంపణఁపంగఁ ♦ దొడరుచుండు
నశ్వము, గజంబు, వ్యాఘ్రంబు, ♦ హరియు, నుండ
బలికి మేకనే కోరు, దే ♦ వతయు నకట.

గీ॥ రాజ్యము నశించునందు దు ♦ ర్మంత్రివలన!
గ్రామము నశించు మదకుంజ ♦ రంబువలనఁ
గలిమి వినశించునందుఁ మా ♦ తులునివలన,
సకలము నశించునందు స్యా ♦ లకుని వలన.

గీ॥ ఖలునియందు రహస్యంబు, ♦ జలమునందు
తైలమున్, బ్రాజ్ఞునందు శా ♦ స్త్రంబు, వనము
నందు దావాగ్నియున్, దమ ♦ యంతఁ దామె
స్థానబలమును బట్టి వి ♦ స్తారమగును.

గీ॥ మద్య ముద్యోగ మాహార ♦ మైథునములు,
ద్యూతమున్, బోరితంబుఁ, గం ♦ డూతి, నిద్ర,
పరసతీ భోగ వాంఛయు; ♦ నరుల కిలను
వృద్ధిఁబొందుచునుండు సే ♦ వించుకొలఁది.

గీ॥ చక్కఁదనముచేఁ గాంత నా ♦ శనముఁజెందు
రాజసేవచే వినశించు ♦ బ్రాహ్మణుండు
ఆవులు నశించుఁ జాల ద ♦ వ్వరిగెనేని
నాస్తియు నశించు నమితలా ♦ భాశవలన.

గీ॥ అలుపులయ్యును గులజులఁ ♦ గలసిమెలసి
అలరుచుండుట తనకు శ్రే ♦ యస్కరంబు;
ఉముకఁబాసిన తండులం ♦ బుర్వియందు
మొలకలెత్తునె? తార్కాణ ♦ మునకుఁ గనుఁడు,

గీ॥ అలుపములైయయ్యు వస్తువుల్ ♦ గలసియున్న
నెట్టికార్యంబు సాధింప ♦ నేపుఁజూపుఁ
దృణములు గుణత్వముంబొందె ♦ నేని, నెట్టి
సమదజగమును బంధింపఁ ♦ జాలుఁగాదె?

గీ॥ తోడ్పడిన పూరుషున్, గృతా ♦ ర్థుండు దెగడుఁ
వాలివలపునఁ దల్లి, నో ♦ నాడుసుతుడు
విభునియందు జాతాపత్య, ♦ ద్వేషమూను
రోగముగతించినంత నా ♦ రోగ్యశాలి
ధీరుఁడై వైద్యవర్యుని ♦ ధిక్కరించు.

గీ॥ బాలురకు, రాజులకు, ధన ♦ వంతులకును
వనితులకు, వృద్ధులకు, దపో ♦ వంతులకును
గురువులకు, మూర్ఖులకు, నీతి ♦ కోవిదులకు
నెన్నఁడు నెదిర్చియుత్తరం ♦ బీయఁదగదు.

గీ॥ కాంతయున్, గీర్తియున్, బుత్రి ♦ సంతతియును
పాడియున్, బంటయున్ ♦ దోటవలనిఫలము
భూరినిక్షేప మీయేదుఁ ♦ బూర్వపుణ్య
వశమున లభించుఁ దననేర్పు ♦ వలనుపడదు.

కం॥ రాజెవ్విధి మెలఁగిన భూ
మీజను లది లెస్స యనుచు ♦ మెలఁగుదురు "యథా
రాజాతథాప్రజా" యని
ధీజనులు వచించు పద్ధ ♦ తిన్ మునువినమో?

గీ॥ ఓర్పునకుసాటియగు తపం ♦ బొప్పదెందుఁ
దృప్తిమించిన సౌఖ్యంబు ♦ పృథ్విలేదు
అధికమగు నాశకంటెను ♦ వ్యాధిలేదు
దయనుమీఱినధర్మంబు ♦ తనరఁబోదు.

వ॥ వినయమ్ముండిన విత్తముండదచటన్ ♦ విత్తంబు దీపించినన్
వినయం బుండదు, లక్ష్మియున్ వినయమున్ ♦ బెంపొందుఁ జో
యందు వా
గ్యనిశన్ జూడము; సర్వసద్గుణ గణ ♦ భ్రాజిష్ణు సృష్టింప న
వ్యసజాత్రోద్భవుఁ డేటికో మఱచె వి ♦ ద్వాంసుల్ విచారింపఁగన్.

సీ॥ కఫ పిత్త వాత వి ♦ కార జాతంబంచు
నెలమి వైద్యులు మందు ♦ లిచ్చుచుండ్రు;
గ్రహచారవశమునఁ ♦ గలిగిన దంచు జ్యో
తిర్విదుల్ గ్రహగతిం ♦ దెలుపుచుండ్రు;
భూతాభిషంగ సం ♦ భూత రోగంబంచు
మంత్ర తంత్రజ్ఞులు ♦ మలయుచుండ్రు;
గతజన్మ సంచిత ♦ కర్మ దోషంబంచుఁ
జెలఁగి తత్వజ్ఞులు ♦ పలుకుచుండ్రు;

గీ॥ ఇంక సందేహమేటికి ♦ దృష్టి దోష
వశమున జనించె నని వృద్ధ ♦ వనిత లంద్రు;
అక్కటా! రోగ మెవ్విధి ♦ నణఁగుననుచు
నాత్మఁ జింతించుచుండును ♦ వ్యాధితుండు.

గీ॥ జాఠరీయ క్షుధా వ్యధా ♦ శాంతికొఱకు
శీఘ్రముగ రాజగృహమును ♦ జేరుకొంటి;
నెలమి మందస్మితాస్యుని ♦ నృపునిఁగంటి;
వలరుఁ దేనియ లూరు మా ♦ టలనువింటి;
సకట! యాకొంటి యత్నంబు ♦ వ్యర్థమంటి.

గీ॥ బ్రాహ్మణుం డగ్ని, వారాశి, ♦ రాజు, యముఁడు
జఠరము, గృహంబు, నను నట్టి ♦ సప్తనిధుల
నల్లవిధముల యత్నించి ♦ యెవ్వఁడేని
నింపఁజాలునె తన నేర్పు ♦ నివ్వటిల్ల.

గీ॥ ధనమునన్ భోజనంబున ♦ దారయందుఁ
బురుషుఁ డీమూఁట సంతృప్తిఁ ♦ బొందవలయు
దానమునను, సద్విద్యను ♦ తపమునందుఁ
బురుషుఁ డెన్నఁడు సంతృప్తిఁ ♦ బొందరాదు.

గీ॥ వరకులంబున జన్మించి ♦ సిరులఁబడసి
ఇంద్రియంబుల సౌష్ఠవం ♦ బెనసియుండి
ఎవ్వఁ డాత్మ హితంబు గ్రి ♦ హింపకుండు
నాత్మఘాతుకుఁ డమ్మూఢుఁ ♦ డవనియందు.

గీ॥ మంచిమాటలఁజెప్పి బో ♦ ధించినంత
సుజనునిం బోలఁజాలునె ♦ కుజనుఁడెందు;
గాంగ శీకర స్నాపిత ♦ గార్దభంబు
ఉక్ష మాశ్వంబు కిరణేఁ బ ♦ ర్వెత్త గలదె?

గీ॥ సంపదయు, సత్స్వభావంబు ♦ సంతతియును
సత్యమును, సరస్వతియు స ♦ జ్జనుల మైత్రి
సద్గతియు, నాఁబడు సకార ♦ సప్తకంబు
వసుధ లభియించునే యెట్టి ♦ వానికైన?

చం॥ ధనము జనాళికిన్, గరికి ♦ దంతములున్, ఫలముల్ కుజాళికిం
వనితల కందమున్ మృగ గ ♦ ణంబునకున్ జలలంబు, ఘోర ద
ర్శనమునకున్ గజారికినిఁ ♦ జర్మము, చిల్కకు ముద్దుపల్కులున్
అనయము నిన్నియున్ గుణము ♦ లయ్యు విరోధకరంబు లక్కటా!

గీ॥ ఇంద్రుఁడవు చంద్రుఁడవు నీవు ♦ పేంద్రుఁడవని
ధనికుని నుతించు మనుజుండు ♦ ధనముఁగోరి;
ఈశ్వరుని నట్లు వినుతించు ♦ నేని, ఘోర
సంసరణవార్ధిఁ దరియింపఁ ♦ జాలుఁ గాదె?

గీ॥ సుతునిమించిన లాభ మె ♦ చ్చోట్ల గనము,
అలికఁ బెను హెచ్చు సౌ ♦ ఖ్యంబు లేదు

ధర్మమును మీఱు సాయంబు ♦ తనరఁ బోదు
అనృతమును బోలు పాతకం ♦ బవని లేదు.

ఉ॥ స్త్రీలు, ధనంబు, యౌవనము, ♦ చేవయు, దుష్టులతోడి మైత్రియున్
చే ల లభించు పంటయును, ♦ చెన్నుగఁ బ్రిబ్బిన మబ్బు నీడ, పై
పోలిన నున్కి, తజ్జ్ఞుల ♦ పొందిక యున్ బరికించి రేని మీ
పాలకు నంటు తేనియల ♦ చందమునన్ మదికింపు నింపెడున్.

చ॥ ఇతరుని పోల్కి బంధుజనుఁ ♦ డేనియుఁ దోచు హితంబు లేక, స్నే
హితుఁడగు పూరుషుం డితరుఁ ♦ డేనియు మిక్కిలి ప్రీతిఁ గూర్చుఁ; రు
గ్గత యహితంబు గాదె నిజ ♦ గాత్రజమయ్యు, మహౌషధం బొగిన్
హితముగ నుండుఁ గాన జని ♦ యించినదయ్యుఁ; నదేమి చిత్ర మో! ॥

గీ॥ పరునఁ దప్పని జలబిందు ♦ పాతమునను
ఘటము నిండు చందాన జ ♦ గానఁ దనకు
ధనము, ధర్మంబు, విద్యయు ♦ ననుభవంబుఁ
గ్రమముగ లభించు నాసక్తిఁ ♦ గలిగియున్న.

ఉ॥ పరులకు నంకుశంబయిన ♦ బల్మిని, ధర్మముఁ దప్పనట్టి భూ
వరుఁడు, విరాగి యైన వర ♦ పండితుఁడున్, పతిభక్తిఁ గ్రాలు స
త్తరుణియుఁ, గల్మితో నలరు ♦ దాతయు, శత్రుని పాతవేళలన్
వెటవక నిల్చు వారువము ♦ పృథ్వికి నాభరణంబు లారయన్.

గీ॥ పీనజఘనస్తనంబుల ♦ పెంపుఁ గాంచు
సత్కులాంగన వస్త్రవి ♦ స్తారమునకుఁ
దనివిఁ గాంచని చందాన ♦ దాత, తనకు
నెంత ధనమున్నఁ జాలదం ♦ చేవగించు.

గీ॥ కమలగర్భుని నిరసించి ♦ ఘనత కెక్కు
శిల్పి శిల్పచాతుర్య వి ♦ శేషమునను
స్వర్ణకమలంబుల సృజింప ♦ వచ్చుఁ గాక
పరిమళంబును బుట్టింప ♦ వలఁతి యగునె?

గీ॥ జనుఁడు, నిజదేశకవియెట్టి ♦ ఘనతఁగనిన
నన్యదేశీయునిన్ మెచ్చి ♦ యాదరించుఁ
దనకులాంగన చక్కని ♦ తరుణియయ్యు,
నన్యకాంతను వీక్షించి ♦ యలరు విటుఁడు.

గీ. బోనమిడినంత నెంతటి ♦ పూరుషుఁడును
మధురవాక్కులఁ బ్రణుతించు ♦ మనుజుఁజూచి;
మోఘునం బోన మిడునంత ♦ పూసినంత
వరమృదంగంబు మధురార ♦ వంబుఁజేయు.

గీ. జారునకుఁ జోరునకువైరి ♦ చందురుండు,
మూర్ఖుఁడగు శిష్యునకు వైరి ♦ బోధకుండు,
జారయగు భార్యకున్ భర్త ♦ శాత్రవుండు,
యమునిఁబోలును లోభికి ♦ యాచకుండు.

గీ॥ తాపఘర్షణచ్ఛేదన ♦ తాడనముల
స్వర్ణమును బరీక్షించెదు ♦ చందమునను
తొలుత శ్రుత శీలకులకర్మ ♦ ములనుబట్టి
పురుషుఁ బరికింపవలెనండ్రు ♦ సరసజనులు.

గీ॥ అరయ మంత్రంబుగాని య ♦ క్షరములేదు
ఔషధముకాని మూలిక ♦ యవనిలేదు
అక్కఱకురాదు పూరుషుం ♦ డనఁగరాదు
మోజకుండెవ్వఁడిలఁ దప్ప ♦ యోగమునకు?.

గీ॥ అకట! భూపాలుఁడవివేకి ♦ యయ్యెనేని
నాశ్రితులయందు సుగుణంబు ♦ లణఁగుఁగాదె?
పతి, నపుంసకుఁ డయ్యెనేన్ ♦ సతికినెందు
హావ భావ విలాసంబు లలరఁగలవె?.

గీ॥ బ్రాహ్మణుల కల్పవృక్షమా! ♦ భావ్రిసత్క్రి
మా! మముంబాసి యేచాయ ♦ కరిగితకట!

వార్ధి డిండీరపాండుర ♦ వర్ణతుల్య
పాయసఘృతాన్న భోజన ♦ ప్రాప్తిఁ దొలఁగె.

ఉ॥ "పాలనుబోలునీయశముఁ ♦ బంసితులున్ గవులున్ నుతింపఁగన్
హాళిని విన్నవార లెవ ♦ రౌ దల లూపక యుందురంచు లోఁ
జాలభయంబుఁ జెంది యల ♦ సారసగర్భుఁడు భూమిఁబ్రోవ భూ
పాలక! యాలకింపు మహి ♦ వర్యసృజించెను కర్ణహీనుఁగా".
(అని యొక కవి రాజు బొగడెను.)

సీ॥ సద్విద్యలకునెల్ల ♦ సత్యవిత్వము రత్న
మాకాశతలరత్న ♦ మబ్జహితుఁడు,
పండితవర్యంబు ♦ వరసభారత్నంబు,
శ్రవణరత్నంబు భా ♦ గవతగాథ,
యామినీరత్నంబు ♦ యామినీకరుఁడు, శ
య్యారత్న మంభోరు ♦ హాయతాక్షి,
జాజిపూవఖిల పు ♦ ష్పములకురత్నంబు
తరుణులకెల్ల ర ♦ త్నంబురంభ,
గీ॥ కాళిదాసుండు రత్నంబు ♦ కవులకెల్ల,
సకలఋతురత్నమరయ వ ♦ సంతఋతువు,
దైవములకెల్ల రత్నంబు ♦ దైత్యవైరి,
రాజవరులకు రత్నంబు ♦ రాఘవుండు.

మ॥ "వినుమో యాయధికారి! యాచకుల నీ ♦ విందన్నుఁ మాత్మీయులన్
గనిప్రేమింపుము, సాధుబంధుజన స ♦ త్కారంబుఁ గావింపుమేన్,
నినువర్జించితి నేని, నిన్ జనులు మ ♦ న్నింపంగ రారంచు" తే
ఖని నీవీనులఁ జెప్పుచున్నది, మదిన్ ♦ గీడెంచి మేలెంచుమా.
(అని యొకఁడు వీనులఁగలముఁబెట్టుకొనియున్న యుద్యోగిఁజూచి
పలుకుచున్నాఁడు)

గీ॥ ధర్మముఁ బొనర్ప నెన్నండుఁ ♦ దలఁపఁబోరు
మాట మాత్రంబునకునైన ♦ మనుజులకట,

పాపమున కుద్యమింతురు; ♦ స్వాంత మెపుడు
దండుగకునొప్పు, నొప్పదు ♦ ధర్మమునకు.

గీ॥ వినియు నూహింపఁజాలని ♦ మనుజునెడల
నార్యులు వచించు వాక్యంబు ♦ వ్యర్థమగును;
అక్కటా! భర్త జాత్యంధుఁ ♦ డయ్యెనేని
సతివ యందంబు చందంబు ♦ వ్యర్థమగును.

గీ॥ విజయలక్ష్మిని వరియించు ♦ వీరవరుఁడు,
వాణికరుణను భాషించు ♦ పండితుండు,
జూచినంతనె వలపించు ♦ సుందరాంగి,
గౌరవించెదరన్యులె ♦ క్కడకుఁజనిన.

గీ॥ వసుధఁ జీమయు, దయ్యంబు, ♦ వైష్ణవుండు,
మత్కుణము, భస్మదర్శన ♦ మాత్రమునకు
భయముపెంపున దవ్వుగఁ ♦ బఱచుచుండ్రు;
కారణంబేమి? యూహించు ♦ వారుగలరె?

ఉ॥ మేలనవచ్చు బాల్యమున ♦ మృత్యువు, యౌవనవేళ లేమిచేఁ
జాలఁ గృశింపరాదు; వెల ♦ చాన, యణంకువఁ దప్పినట్టి యి
ల్లాలికి హెచ్చుగాదె? ఖలుఁ ♦ డా జననాథుని గొల్వకుంటె, నా
ప్రోలుఁ ద్యజించి కానలకుఁ ♦ బోయి తపించిన మోక్షమబ్బదే.

ఉ॥ పూల సృజించె నేమలయ ♦ భూజమునందు? మనోజ్ఞకాంతులన్
గ్రాలు పసిండికిన్ దగిన ♦ గంధ మొసంగెనె? పండితాళికిన్
శ్రీలు లభింపఁజేసెనె? సృ♦జించెనె పండ్లను పుండ్రమందుఁ దో
ర్వేలుపు తప్పులన్ దెలుపు♦ పెద్దలు వేలుపులందు లేరొకో?"

గీ॥ ఇంద్రలోకంబు హెచ్చేమి ♦ యేకమాత్ర
గురునితోఁ గవితోఁ గలా ♦ ధరునితోడఁ
గ్రాలు; మర్త్యలోక మనేక ♦ కవులతోడ
గురులతోఁ గలాధరులతోఁ ♦ గొమరు మిగులు.

గీ॥ ఎవని గుణములఁ బెరవార ♦ లెన్ను చుండ్రొ
వాఁడు ఖలుఁడయ్యు సద్గుణ ♦ వంతుఁ డగును;
ఎవఁడు తన గుణంబులఁ దానె ♦ యెన్ను కొనునొ?
హీనుఁడన నొప్పు వాఁడు దే ♦ వేంద్రుఁ డయ్యు.

గీ॥ నల్లులకు జంకె, యిందిర ♦ నలినమునను
పండుకొనియుండె; హరి క్షీర ♦ వార్ధిఁ జేరె,
మంచు కొండకుఁ బోయెను ♦ మాధవుండు,
అహహా! చలికాల మితరుల ♦ కభయ మొసఁగె.

గీ॥ శ్రితజనావనంబును, దుష్ట ♦ శిక్షణంబు,
శిష్టరక్షణంబును రాజ ♦ చిహ్నములగు,
గంధిలాభిషేకము, వస్త్ర ♦ బంధనంబు,
వ్యజనమును లేవె? యూహింప ♦ వ్రణమునకును.

గీ॥ సతత గమనంబు వలనను ♦ సంభవించు
పరిచయంబునఁ దనగౌర ♦ వంబణంగు;
మలయగిరి భిల్ల కామిని ♦ మలయజంబు
నింధనోప యోగంబున ♦ కెలమిఁ ద్రుంచు.

చం॥ పరసతిఁ గోరరాదనుచుఁ ♦ బాతకమంచెఱుఁగండె రావణుం
డరయని వాఁడె ధర్మజుఁడ ♦ హంకృతిఁ గేళికిఁ జొచ్చె? జానకీ
వరుడవివేకి యే యకట! ♦ బంగరు లేడికి నాసఁజెందె? సు
స్థిరమతికైన, జ్ఞానము న ♦ శించును నేగి ఘటిల్లు వేళలన్.

గీ॥ హీనుఁడయ్యును, విద్యావి ♦ హీనుఁడయ్యు,
నీచకుల సంభవుండయ్యు, ♦ నియతిలేని
వాఁడ యయ్యుఁ జేరువ నున్న ♦ వానిఁ జేరుఁ
గామినీ వల్లికలఁబోలి ♦ ధాత్రివరుండు.

మ॥ పరులన్ బట్టుకొనంగ, భీతిలి వడిన్ ♦ బర్వెత్తు గుఱ్ఱంబు వే
మరలింపంగ, ధనుస్సు, డాలును, ధరిం♦పన్ జాలు డాకేలు; దు

పక్షారకృత్యంబులఁ జేయుదక్షిణము; త్యా ♦ గంబొందు లేకుండుటన్
పరసీ జోద్భవుఁడుంచె వామకరమున్ ♦ శౌచాధికారంబునన్.

గీ॥ వసువు లంగల మండల ♦ పతిభువులయ్యు
బహుళ దారిద్ర్యముంబొందు ♦ వారు లేరొ?
దినము విభజించి వరుసగ ♦ నినుఁడు, రాజు
నలరు చున్నార తార! యే ♦ కాంబరమున.

గీ॥ శీలభారంబునన్ గాంత ♦ చెలువు మీఱుఁ
బుష్ప భారంబునన్ వల్లి ♦ పొలువుఁ దెలుపు,
నర్థ భారంబునన్ వాణి ♦ యలరు చుండు
నెవ్వఁడీ మూఁడు సంపద ♦ లెనయఁ గల్గఁడొ?

గీ॥ కవులఁ బూర్వుల, లెక్కింపఁ ♦ గాళిదాస
కవి, కనిష్ఠికాధిష్ఠిత ♦ ఘనతఁ గొనియె,
వాని సరియైన కవి ధాత్రి ♦ లేని కతన
సార్థవతియై యనామిక, ♦ యవని నుండె.

గీ॥ ఎలమి నెవ్వానిచేఁ గాంత ♦ యలరఁ గలదొ?
వాఁడె పూరుషుఁ డనఁజెల్లు ♦ వసుధ యందు;
రసికుఁడే శ్లోకమునకు నిం ♦ పెసఁగ నలరు
నదియ, సుశ్లోకమని యందు ♦ రార్య వరులు.

గీ॥ గురు కృపాలబ్ధ సాహితీ ♦ గరిమఁ గ్రాలు
కవివరేణ్యుండె యయ్యు, ని ♦ క్కముగ నితర
పండితులు బాగు బాగను ♦ వఱకు నెట్టి
కవికిఁ దృప్తి యుండదు తన ♦ కవిత యందు.

మ॥ ధన హీనుండును, నేత్రహీనుఁడును, కాం ♦ తాహీనుఁడౌ దీనునిన్
గని విశ్వేశ్వరుఁ "డోయియొండువరమున్ ♦ గాంక్షింపు" మన్నంతనే
విని యాతండనె నిట్లు "భక్త వరదా! ♦ వీక్షింపఁ గాంక్షించెదన్
జనులో పౌత్రి యన ఛత్ర చామరములన్ ♦ రాజిల్లు నత్పుత్రినిన్.

గీ॥ చిత్త మిగురొత్తఁ దనకెంత • విత్తమున్నఁ
గృపణుఁ డనుభవింపఁడు గాదె • దృప్తిఁ దీఱ;
నహహా; యాకంఠ జలమగ్న • మయ్యు శునక
మానఁ జాలక జలము జి • హ్వను స్పృశించు.

ఆ॥ వె॥ అబల ప్రబలమైన, • నధిపుండు ఖలుఁడైనఁ
జదువులేని మంత్రి • సంఘటిలిన,
వైద్య వృత్తి యకట • వర్తకంబైనచోఁ
బ్రాణ విత్తములకు • హాని యొదవు.

చం॥ కలిమికి బల్మికిన్ గనులఁ • గానక సంచరియింతురు, దైవమున్
దలఁపరు, లోభ చిత్తులయి • దానము నెన్నరు, లేని వేళలన్
దలఁతురు; కాంత యౌవన మదంబున భర్తను ధిక్కరించి, మా
యలఁ బచరించి, వృద్ధ యయి • నంతఁ బతివ్రతఁబోలు కైవడిన్.

మ॥ "వర ఘొప్పారఁగ సీధు గంధ లలనా • వక్త్రాసవప్రాప్త్యదినై
బలిమిన్ నిర్భర మన్మథోత్సవ సుఖ • ప్రారంభ సంరంభినై
అలరం జొచ్చితి, వెచ్చఁ బెట్టితి శరీ • రారోగ్యమున్ భాగ్యమున్;
భళిరా! యిప్పుడు మోక్షకాముఁడనయి దై • వంబున్ బ్రశంసించెదన్"

(ఇట్లొక వృద్ధుని పశ్చాత్తాపము)

చం॥ జనులకుఁ జూడ సర్వగుణ • సంపద రాజిల దొక్క ప్రజ్ఞచే
ఘనమగు కీర్తి చేకురు జ • గంబున; గేతకి పండ్ల నీను నే?
పనసకు సౌరభ ప్రసవ • వైభవ మున్నదె? నాగవల్లికన్
గనఁ గానఁ బండ్లుఁ బూవులును • గాయలు నె? గౌరవ మొందకున్న వే.

గీ॥ సంతతానుయాతానేక • జనులతోడ
నన్యజనభృత దేహుఁడై • యరుగుచుండుఁ;
బోల్చి చూడంగ నధికార • పురుషునకును
శవమునకు భేద మున్నదే • జగమునందు?.

గీ॥ ఇరువురం బెండ్లి కూడి కా • పురము సేయు
వాని దురవస్థ వర్ణింప • వశమె మనకు;

బిలముబహిరంతముల నుండు • పిల్లి కహికి
నడుమఁ జిక్కిన యెలుక చం • దాననుండు.

గీ॥ సతముఁ గూర్చియుండు, వక్రించు, • షష్ఠ రాశి
యందు వర్తించు, వశిఁ ద్రుతి • యంబుఁగోరుఁ,
బదునొకండవ రాశికి • బయలుపడును;
పదియవ గ్రహంబు జామాత • వసుధయందు.

గీ॥ స్వర్గము తృణంబు, బ్రహ్మ జ • జ్ఞానువునకుఁ,
బ్రాణము తృణంబు సమర వి • హారమతికి,
నూర్ధ్వరేతస్సు గలవాని • కువిద తృణము,
సంసరణ నిస్పృహునకు ము • జ్జగము తృణము.

కం॥ ధరణి జనాళి కెయ్యది మ • దంబు జనింపఁగనీయ దయ్యదే
సిరి యననొప్పు, నాశను త్యజించిన యాతఁడె భాగ్యశాలి, యె
వ్వరుసున విశ్వసింపఁదగు • వాఁడె సఖుండగు, గామ లీలలన్
బారయక స్థైర్యచిత్తుఁడగు • పూరుషుఁడె విజితేంద్రియుండగున్.

గీ॥ సత్కులజునకుఁ గన్య నొ • సంగవలయుఁ,
గళల శిక్షితుఁ గావింప • వలయు సుతుని,
దుష్టులకుఁ గూర్పవలయును • కష్టములను,
చిత్తమును ధర్మపథమును • జేర్పవలయు.

గీ॥ కరుణ దైనార నొకవేళ • గారవించుఁ,
గోపమున నొక్కతఱిఁ ద్రోయుఁ • గూపమునను,
అవ్యవస్థిత చిత్తుల • యత్యనుగ్ర
హాగ్రహంబులను గ్రహింప • నజుని వశమె?

గీ॥ దెబ్బగలచోట మఱియొందు • దెబ్బ తగులు,
లచ్చితొలఁగిన జఠరాగ్ని • హెచ్చు పెరుఁగు,
నాపదలయందు వైరమ • త్యధికమౌను,
సంకటమునందనిష్టంబు • సంభవించు.

గీ॥ అలితలంబు సుగంధంబు ♦ ననుసరించు,
వినయగుణ భూషితుని లక్ష్మి ♦ యనుసరించు,
నంబువులు నిమ్నమగు భూమి ♦ ననుసరించు,
నజుని లిఖితంబుఁ దన బుద్ధి ♦ యనుసరించు.

గీ॥ వసుధఁ జౌర్యంబు, జూదంబు, ♦ వర్తకంబు,
సతుల మంత్రశాస్త్రంబు, రా ♦ జాశ్రయంబుఁ,
దొలుత నీయైదు నత్యంత ♦ ఫలమొసంగు;
నంతకంతకు ఘటియించు ♦ నధిక హాని.

గీ॥ భారతీదేవి కింగల ♦ వలుఁద చనులు
హృద్య సంగీత సాహిత్య ♦ విద్యలందు;
గీత మనునది జనుల కా ♦ పాత మధుర
మరయ సాహిత్య మాలోచ ♦ నామృతంబు.

గీ॥ పరముఖంబుల వీక్షించు ♦ పడఁతి యొక్తు,
జ్ఞాన మావంతయును లేని ♦ కవియొకండు,
పథ్యపానంబు లరయని ♦ వ్యాధితుండు,
నక్కఱకు రానివారని ♦ యార్యు లందు్రు.

గీ॥ ధృతి వహించినవాఁడును ♦ దీర్ఘరోగి
వైద్యునకు లాభముంగూర్చు ♦ వారు గారు;
ధృతి విహీనుండు మఱియు న ♦ దీర్ఘరోగి
వైద్యునకు లాభముం గూర్చు ♦ వార లరయ.

గీ॥ వైద్య దంభంబుఁ గలవాఁడు ♦ వ్యాధితునకు
ధైర్యము, నధైర్యము, నొసంగఁ ♦ దగదు తగదు;
ధైర్యముండిన, లేక, య ♦ ధైర్యమున్న
ధనమొసంగఁడు రోగి వై ♦ ద్యునకు నకట!

గీ॥ "కఠిన పథ్యంబ"ని వచించి ♦ కపటవైద్యుఁ
డెట్టి దుష్టౌషధమ్మైన ♦ నిచ్చుచుండు;

వ్యాధితోఁడు చచ్చెనేని న ♦ పథ్య దోష
మనుచు వచియించుఁ, బ్రదికిన ♦ ఘనతఁగాంచు.

శా॥ దైవజ్ఞత్వము,మాంత్రికత్వమును,తం♦త్రప్రజ్ఞయున్ వైద్య వి
ద్యా వైశద్యము, చాటుకౌశలము,స♦ద్వ్యాపార, మొక్కొక్క టే
వేవిత్తంబును గూర్చు, నంతకుఁబయిన్♦విద్యాబలం బొందినన్
శ్రీవైవశ్యముఁబొందు మానవుఁడు ని♦క్షేపంబు ప్రాప్తించినన్.

గీ॥ కవివరప్రోక్త కవనంబు ♦ గ్రామమునకొ,
వరగజాశ్వములకొ, లేక ♦ వస్త్రమునకొ,
భోజనప్రాప్తికొఱకొ, తాం ♦ బూలమునకొ,
అక్కఱకు వచ్చుచున్నది ♦ యవనియందు.

గీ॥ పుత్త్రవతులగు నిరువురు ♦ పౌఁతులున్న,
భర్తృహీనయై దుఃఖించు ♦ భగినియున్న,
సంతతము నింటఁ గలహంబు ♦ జరుగుచుండు
దాని సైరింప శక్యంబె ? ♦ ధాత కైన.

గీ॥ మించి మరణకాలము సమీ♦పించుదనుకఁ
బ్రాఁతల యముండు బాధింపఁ ♦ బాలుపడఁడు;
కాల నియమంబుఁ దప్పి యె ♦ క్కడకుఁ జనిన
ధనము ధన మంచు-ఋణదాత ♦ తగవులాడు.

గీ॥ బహుముఖంబుల జఠరాగ్ని ♦ ప్రజ్వలించె,
నెలమి శీతోష్ణములను స ♦ హింపఁజేసె,
నడుమ శక్తియుఁ బుట్టించె, ♦ జడత మాన్పె,
నహహ ! దారిద్ర్యమతుల సి ♦ ద్ధౌషధంబు.

గీ॥ క్షణము మాత్రంబ యుండును ♦ గ్రహమదంబు,
యామమాత్రంబ యుండు సు ♦ రామదంబు,
నసుమఁ గలిగిన సంపదు ♦ న్మాద మదము
చచ్చుపర్యంతముండు దు♦ర్జనుల కకట.

గీ॥ జనుల వంచించి యార్జించు ♦ ధనమదాంధుఁ
డైదుగవ్వల యీవికి ♦ నతిశయించి
సర్వశాస్త్రంబులం దాని ♦ చదివినట్లు
పండితుల ధిక్కరించు వా ♦ గ్వాదమునను.

గీ॥ హస్తమున జపమాలిక ♦ నవధరించి,
నడుమ నడుమను తనదు క ♦ న్గవను మోడ్చి,
బ్రహ్మమయమంచుఁ దత్వ ము ♦ పన్యసించు
వాఁడు వేదాంతి యను ఖ్యాతిఁ ♦ బడయఁజాలు.

సీ॥ అతుల శిష్టాచార ♦ మని పల్కి తులసి మృత్
తూళనప్రక్రియల్ ♦ జరుపుటయును,
ధ్యానంబు నటియించి ♦ స్నానంబుఁ గావించి
దట్టంబుగా భూతిఁ ♦ దాల్చుటయును,
చాల దవ్వుగనున్న ♦ మాలను వీక్షించి
గట్టిగాఁ బొమ్మంచుఁ ♦ దిట్టుటయును,
అన్యులు వీక్షించు ♦ నంత పర్యంతము
నిత్యకర్మంబును ♦ నెఱపుటయును,

గీ॥ దేవతార్చన మనుచును ♦ దినము దినముఁ
గాలమంతయు వమ్ముగఁ ♦ గడపుటయును,
పామరులు మెచ్చ గౌరవా ♦ స్పదము లయ్యె
విద్యలేనట్టి వైదిక ♦ వేషమునకు.

“ప్రాయము మించె, వార్ధకము ♦ వచ్చె, నొనర్చిన పాతకంబు ల
న్యాయకృతంబు” లంచు మది ♦ నారసి కాలునిభీతిఁ జెంది “నా
రాయణ! వాసుదేవ! రఘు ♦ రామ! దయానిధి” యంచు వృద్ధుఁడా!
వేయి వచింతు వీవనుభ ♦ వింపవొ? యాత్మకృతాపరాధమున్.

గీ॥ ధర్మమిదఁ బూని యార్జించి ♦ ధనచయంబు,
భార్య వచియించునది వేద ♦ వాక్యమనుచుఁ,

దివసుఁ దోఁచినజే ధర్మ ♦ మనుచు మ్రొఁలగు
సపర్యలిక నమస్కార ♦ మాచరింతు.

నవరసములు — శృంగారము

సీ॥ లలితలావణ్య లీ ♦ లా జల సంభూత
కమలంబుగాని, ము ♦ ఖంబుగాదు,
కందోయి విందుగఁ ♦ గ్రాలు నవ్వ మృణాల
యుగళంబుగాని, బా ♦ హువులు గావు;
విరహులంజిక్కులఁ ♦ బెట్టెడు శైవాల
చయమగుఁగాని, కే ♦ శంబుగాదు,
శృంగారజలమున ♦ నెలమి నటించు మ
త్స్యంబులు గాని. నే ♦ త్రములు గావు
గీ॥ మదనబాణాగ్ని సంతప్త ♦ మానవులకుఁ
జెలువుమీఱు శ్రోణీతీర్థ ♦ శిలలతోడ
బ్రహ్మనిర్మించు నొకసరో ♦ వరముగాని;
నెలఁత గాదీమె యియ్యది ♦ నిశ్చయంబు,
ఉ॥ చంపకగంధి! చంద్రముఖి! ♦ చంద్రుని రాహువు మ్రింగఁబోవు, నీ
సొంపలరారుమోముఁ బరి ♦ శుద్ధ నవేందునిఁ గాఁదలంచి, భ
క్షింపగ రాహు వింతగమ ♦ కించు, శశాంకునిఁ జూచునే? ప్రవే
శింపుము గేహమందు సతి ♦ శీఘ్రముగన్, వెలి నుండవచ్చునే?
మ॥ జడుఁడై వేదములన్ బఠించు నల య ♦ బ్జాతాసనుం డేడ? న
న్నఁడు నేకాంతలఁజూడ మిట్టివరసౌ ♦ న్దర్యంబు నిర్మించు నె
క్కడ? గౌరీహృదయేశుఁ డీశ్వరుఁడు తన్ ♦ గాఱించు నంచున్ భయం
పడి పుష్పాయుధుఁ డీగతిన్ యువతి రూ ♦ పంబూనె నిక్కంబుగన్.

—: సఖీ కర్తృక మానాపనోదనము :—

సీ॥ ప్రియుఁడు నీపైఁగూర్మి ♦ వెలయించి యలరింపఁ
బరుషవాక్కులనీవు ♦ పలుకఁదగునె?

ప్రాణనాథుఁడు నమ్రుఁ ♦ డై నిన్ను వినుతింప
నిశ్చేష్టవై నీవు ♦ నిలువఁదగునె?
ననుపుకాఁడనురాగ ♦ మనుకూలుఁడై చూప
ద్వేషభావము నీవు ♦ తెలుపఁదగునె?
ప్రమదంబునను భర్త ♦ సుముఖుఁడై దరిఁజేర
విముఖత్వమున నీవు ♦ వెడలఁదగునె?.

గీ॥ అందుచేఁగాదె విషమయ్యెఁ ♦ జందనంబు,
అక్కటక్కట! పన్నీర ♦ మగ్నియయ్యె,
నమృతకిరణుండు చండ మా ♦ ర్తాండుఁడయ్యె,
దుఃఖకరమయ్యెఁ బ్రమదంబు ♦ తోయజాక్షి!.

(అనియొక చెలికత్తె ప్రియునిఁ గోపించిన కాంతనుగూర్చి పల్కుచున్నది)

గీ॥ వాలుఁజూపుల నిగిడించి ♦ పట్టపగలు
ప్రియుల చిత్తవిత్తముల హ ♦ రించెదీవు;
చంచలాక్షి! యపూర్వమీ ♦ చౌర్యచర్య
ఎట్లు నీకబ్బెనో వచి ♦ యింపరాదె?.

చం॥ రమణి! మనోహరాధర సు ♦ ధారసధారలఁ గ్రోలువేళ ప్ర
స్థిరమయి నామనంబభిల ♦ షించుచు నున్నది శేషభావమున్;
గరములఁబట్టఁ గోరఁదగుఁ ♦ గాదె? విరోచన పౌత్రభావమున్;
గిరమనురక్తి నీచెలువుఁ ♦ గాంచగఁ గోరెద నింద్రభావమున్.

(ప్రియనర్మోక్తులు)

—♦ వయస్సంధి వర్ణనము ♦—

సీ॥ కనుగొనల్ మెలమెల్ల ♦ గానేగుచున్నవి
శ్రవణపుటంబుల ♦ ప్రాంతములకు,
నించుక నెమ్మనం ♦ బెడఁబాయుచున్నది
శైశవక్రీడల ♦ సంగతంబు,
వెనుదీయుసిగ్గుతో ♦ మొనలెత్తుచున్నవి
కుచకుట్మలంబులు ♦ కౌమారుమిగుల,

గాత్రిమందంతటఁ ♦ గ్రాలుచున్నది మున్ను
వీక్షించియుండని ♦ వింతసొబఁగు,
గీ॥ బొమ్మలకు శోభనముఁ జేయు ♦ పొలుపెటింగె
వన్నెలంజూపుచున్నది ♦ కన్నెమిన్న;
ఇంతయేటికి మారున ♦ కిపుడొ రేపొ
సరసపట్టాభిషేకంబు ♦ జరుగఁగలదు.

—♦ యౌవనము ♦—

ఉ॥ చాలు విరించి, యేమిటికి ♦ శౌరి, మనోభవవైరి యీశ్వరుం
డేల? ప్రతిక్షణాధిక వి ♦ జృంభణ సంపదకున్ మదించి, దో
ర్మూలయుగంబునందొరసి ♦ పొంగుచునుంగవ తీవికిన్ వడిన్
వీలిన కంచుకంబుఁగల ♦ స్త్రీ నవ యౌవనమున్ స్మరింపుఁడీ.

—♦ ప్రణయకలహాంతరితనాయికానునయము ♦—

మ॥ పడఁతీ! రాత్రిరియేగుచున్నది గత ♦ ప్రాయంబునన్ జూడు చం
ద్రుఁడు నెల్లందనమొందె దీపమువలెన్; ♦ దోషంబు దండంబుతోఁ
గడచున్, జన్నుల పొంతనున్నకతనన్ ♦ గాఠిన్యముంబూను నీ
యెడఁదన్ గోపము సంహరింపుము నను ♦ న్వీక్షింపుమక్షిద్వయిన్.

సీ॥ ఉదయ దిక్తటమున ♦ నుదయించె రాగంబు
లేదుగా నీకు రా ♦ గోదయంబు,
అదె కృశోదరిచూడు ♦ మంధకారమణంగె
నకటా! నీ కోప ♦ మణఁగకుండె,
నింగింగనుంగొన ♦ నిర్మలమయ్యె, ని
ర్మలము గాకుండెనీ ♦ మానసంబు,
కోమలీ వింటివే? ♦ కూయుచున్నదికోడి
మానమింకేటికిఁ ♦ బూనెదీవు,
గీ॥ కోపశీల! నీకోపాంధ ♦ కూపమునను
నన్నుఁ గూలఁ ద్రోయఁగనీకు ♦ న్యాయమగునె

బాల! యాలీల కీవేళఁ ♦ దాళఁజాల
మేలుకొను మేను నీవాడ ♦ నేలుకొనుము.

— ♦ వీరరసము ♦ —

సీ॥ శాపంబుచేసైనఁ ♦ జాపంబుచేసైన
జయలక్ష్మిఁ బెండ్లాడు ♦ శక్తిఁబడసి,
గండిదొంగ యనంగఁ ♦ గామధేనువుఁగొన్న
కార్తవీర్యార్జును ♦ గండడంచి,
ధర్మసంస్థాపనా ♦ ర్థంబు విజృంభించి
క్షాత్రవంశంబును ♦ సంహరించి,
ప్రతిలేనిదాతయై ♦ బ్రాహ్మణకోటికి
ధారుణీ తలమును ♦ ధారవోసి,
గీ॥ జ్వాలలను జిహ్వలం గ్రోలు ♦ కాలవహ్ని
యనుచు నమరులు భీతిల్లు ♦ నట్లు మెలఁగి,
వచ్చుచున్నాఁడు కోపాగ్ని ♦ ప్రజ్వలింపఁ
బార్వతీ ధర్మపుత్త్రుండు ♦ భార్గవుండు.

—: కరుణారసము :—

మ॥ తనుజం గాంచిన యంతనే యమితచిం♦తంగుందుచున్ దండ్రియా
వ్వని కీనాననియెంచి,యొక్కనికి ను♦ద్వాహంబుఁ గావించు, నా
తనితో సౌఖ్యముఁబొందునో యమితచిం♦తంగుందునోయంచు వే
గనులం జూచుచునుండుఁ; గష్టముగదా ♦ కన్యా పితృత్వం బిలన్.
చం॥ లలన! వివాహ వేళను శి ♦ లా శకలంబును మెట్టుచున్ బద
స్ఖలన విభీతి నాదు కర ♦ కంజము నూతగఁ గొంటినీవు, నే
డెలమిని స్వర్గలోకమున ♦ కేగతి నేగితొ నన్నుఁబాసి? నిన్
దలఁచిన యంత నాదుమది ♦ తాపము జ్వాలవలెన్ జ్వలించెడున్.

—: అద్భుతరసము :—

సీ॥ కలలోకమ్ములనెల్ల ♦ గర్భంబున ధరించె
శ్రీపతిపాదిమఁ ♦ జెప్పెదర మొకి

అమ్మహావిష్ణువు ♦ నవధరించినయట్టి
యహినాథు నేగతి ♦ నరయవలయు?
ఫణిసార్వభౌమునిఁ ♦ దృణము లీలఁబట్టి
వారాశినేమని ♦ పలుకవలయు?
నహహా! పాథోనిధిన్ ♦ హస్తంబునంబట్టి
పుడిసెడు నీరంబు ♦ పోల్కిఁ జేయు

సీ. శేషాండజం భోజముంబోలి ♦ చెలువు మీఱె,
నందు శ్రీవిష్ణు వొక్క మి ♦ ళిందమట్ల్యో
యయ్యగస్త్యుని వినుతింప ♦ నలవియగునె?
అద్భుతంబన నొప్పదే ♦ యార్యులార?

—:హాస్యరసము:—

సీ. తనకాభరణమైన ♦ పెనుబాము, గణపతి
వాహనంబును మ్రింగ ♦ బఱుగులిడెఁ,
దనయుమారునకు వా ♦ హనమైన నెమ్మి యా
యుగ్రసర్పముఁ జంప ♦ నుద్యమించె,
పార్వతీదేవికి ♦ వరవాహనంబగు
సింగంబు గజముఖుఁ ♦ జీల్పఁ జెలఁగె,
నిటలపటోద్భూత ♦ చటులాగ్ని పటలంబు
బాలచంద్రు దహింపఁ ♦ బ్రజ్వలించె,

గీ. ద్వేషమిగురొత్తఁగ, నసూయ ♦ పెచ్చు పెరుగ
గంగకున్ బార్వతికిఁ బోరు ♦ గడలుకొనియె,
నుగ్రుఁడీయింటి కలఁతలఁ ♦ గోపలేక,
యాత్మహత్యకు మ్రింగెఁబో ♦ హాలహలము.

సీ. పరశురాముఁడు నీకు ♦ వరశిష్యుఁడౌఁగదా,
చేరి భూతలము యా ♦ చింపరాదె?
వాయెత్తి బలరాము ♦ బ్రతిమాలి పొగడి యా
తని లాంగలంబుఁగై ♦ కొనఁగరాదె?

ఎద్దున్న దేగదా ♦ యెలమి దానికి జోడు,
కాలుని మహిమంబుఁ ♦ గట్టరాదె?
అల కుబేరుఁడు నీదు ♦ ప్రాణమిత్త్రుఁడుగదా,
వెడలి విత్తనముల ♦ నడుగరాదె?
గీ॥ పశువులం బ్రోవఁ గొమరుండు ♦ పఱులుఁగాదె?
అకట! దినమొలవాఁడవై ♦ యరిగి తిరిగి
భిక్షయాచింపఁ దగునె? యో ♦ విశ్వనాథ!
గట్టురాబిడ్డ నయ్యునిన్ ♦ గట్టుకొంటి.
గీ॥ పాము మొలనూలుగాఁజుట్టి ♦ భద్రముగను
చర్మ కౌపీనధారివై ♦ సంభ్రమమున
గరుడవాహను శ్రీవిష్ణుఁ ♦ గాంచినంత
నక్కటా! దిగంబరుండయ్యె ♦ నాహరుండు.

ఉ॥ "ఏల వినాయకా! యిటుక ♦ యేడ్చెద" "వమ్మ షడాననుండు నన్
హేళనఁజేసి నాచెవుల ♦ నేవఱలాగెఁ", "గుమార! మానుమీ
లీల" "లితండె నాకనుల ♦ లెక్కిడెనమ్మ," "గజాస్య! యేమి" "కినన్
గేలికిఁ జీరిముక్కుఁబరి ♦ కించు నెపంబున గిల్లెనమ్మ"; యి
ట్లాలి వచించు పుత్త్రకుల ♦ నొప్పెడు నొప్పులకుప్పఁ గొల్చెదన్.
శా॥ "అమ్మా! కృష్ణుఁడు వెన్నదొంగ" "వినుమా ♦ రా! కృష్ణనికృంబె"
"శే
దమ్మా త్రాగెడువాఁడఁగాను" "బలరా ♦ మా త్రాగుచున్నాఁడవా?"
"అమ్మా! యన్యసతీ పరాఙ్ముఖుఁడ" "గృ ♦ ష్ణానికృముం జెప్పు" "త
ప్పమ్మా" యంచుహసించువానినెదలో ♦ నశ్రాంతముంగొల్చెదన్.
గీ॥ రసికురాలవు నాయధ ♦ రంబు గొఱుకఁ
దగునె? సామగాన పవిత్ర ♦ తంబుచూవె;
కూర్మిగలదేని వీనులఁ ♦ గొఱుకవచ్చు
నీదు నవకీర్తి వినకుండ ♦ నీరజాక్షి.

ఆనిమొక ఛాందసుండగు ప్రియుండు ప్రియురాలితోఁ బల్కుచున్నాఁడు

గీ॥ విటుల వంచించి వేశ్యయై ♦ పెంపుఁగాంచి,
పిదప దాసియై కాలంబు ♦ వెచ్చఁబెట్టి,
కుట్టని యనంగ విట విటీ ♦ కులముఁదార్చి,
పడఁతి వృద్ధయై వరపతి ♦ వ్రతనుబోలె.

—:భయానకము:—

చం॥ అరుణరుచి ప్రకీర్ణ నయ ♦ నాంత కనీనికలన్ రహించి, భీ
కరశిత దంతకుంతచయ ♦ ఖండిత మానవకంఠరక్త సి
క్త రసనయై, మృగాంత్రిమయ ♦ కంధరయై, ధృతమండలాగ్రయై,
ధర పద ఘట్టనంగదలఁ ♦ దాటకవచ్చె నకాలమృత్యువై.

—:భీభత్సరసము:—

సీ॥ నక్తంచరులతోడ ♦ రక్తంబుఁ ద్రావుచుఁ
గ్రక్కుచుఁ గాకులు ♦ గ్రద్దలలరఁ,
జిత్తంబులిగురొత్తఁ ♦ గ్రొత్తనంజుడు మెక్కి
దయ్యముల్ మత్తిల్లి ♦ తాండవింప,
వేతాళబాలుండు ♦ వెచ్చనినెత్తురుఁ
ద్రావి గత్తునఁ దేర్చి ♦ తనివిఁబొందఁ,
బ్రక్కపక్కలనక్కి ♦ పలలంబులను మెక్కి
నక్కలు దిక్కులఁ ♦ బిక్కటిల్ల,
గీ॥ శాలశైవాలమై కేశ ♦ జాలమమరఁ,
బద్మములఁబోలి వదన బిం ♦ బంబులొప్ప,
నెలమి రక్తనదిన్ పీరు ♦ లీఁదులాడ,
ఘోరసంగ్రామ రంగంబు ♦ కొమరుమిగిలె.

—♦రౌద్రరసము♦—

చం॥ నరపశువెవ్వఁడా ద్రుపద ♦ నందన కుందగఁ గొప్పుఁబట్టె? నా
కురుసభలో నెవండుసతి ♦ కోకలఁగైకొనె? నెట్టి క్రూరు హృ
త్సరసిజ శోణితాసవముఁ ♦ ద్రావఁగ నేను ప్రతిజ్ఞఁగొంటి? నా
నెరసరి మధ్యజద్వయ వ ♦ నిన్ బడె; ఁబోవఁగ లేరె కౌరవుల్?

— శాంతరసము —

మ॥ తలపోయన్ దనుపంజరంబున నవ ద్వారంబు లుద్ఘాటితం
బులు, ప్రాణంబు వసించుచున్నది ఖగం బుంబోలి, యేరీతి ని
శ్చలమై యందువసించుచున్నదని యాశ్చర్యంబుగాఁదోచుఁ
జ్ఞులకున్, మూఢులు తద్వియోగమునకున్ శోకింతురశ్రాంతమున్.

ఉ॥ శ్రేష్ఠముగాని సంసృతి వ రిష్ఠముగా మదినెంచి మర్త్యుఁడ
త్యిష్ట సుఖాభిలాషియయి వేమరు సంతసమొందుచుండు; సం
ఘృష్టము నోటఁబెట్టి మదిఁ గోరికలీరికలెత్తఁ దృష్టిభూ
యిష్ఠముగాఁగ స్తన్యమని యెంచి రహించెడు బాలుకైవడిన్,

చం॥ సురలకు బోనమంచు, సిరి సోదరుఁడంచు, ధ్రువంబుగన్ సుధా
కరుఁడనుచున్ నుతింప దివిఁ గ్రాలెడు చందురుఁడౌ కళాపూర్ణిమన్
కరమురహించు, దక్కఁగల కాలమునన్ క్షయమొందుచుండు, సం
సరణమునందు నే నరుఁడు, శాశ్వత సౌఖ్యములొందఁజాలునో!

మ॥ కలిమిన్ మైబలిమిన్ ద్యజించి, బుధ సాం గత్యంబు వర్జించి, పె
ద్దలవాక్యాల్ నిరసించి, మోహజనిత ధ్వాంతంబునన్ గ్రుడ్డివై
నలినాక్షీ విషయావటాంబువుల లోనన్ గ్రుంకుచున్ దేలుచున్
నలినాక్షున్ హరి సంస్మరింపవెపుడున్ స్వాంతంబ! శాంతింపుమా.

మ॥ ధర నూహింపఁగ శాశ్వతంబగు పదా ర్థంబెద్ది? వ్యామోహసం
సరణాంభోధిఁ దరించినం దొలఁగు న జ్ఞానాంధకారంబు; ని
ర్ఘరులన్ బావనమౌ తపోవనమునన్ స్వాంతంబ! శాంతించి, శ్రీ
హరి పాదాబ్జ మరందపానమున బ్రహ్మానందముంబొందుమా.

గద్య॥ ఇది శ్రీమద్భాగవతోప నామక నరసింహ శర్మ ప్రణీ
తాభినవభర్తృహరినామ సుభాషిత గ్రంథమునం
బ్రథమభాగము సంపూర్ణము.

శ్రీ రామార్పణమస్తు.

ce No.

ase No

ot N